Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ | సంపుటి:14 | సంచిక:235 | సోమవారం | జనవరి 19, 2026 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vijayawada | Vol.No.14 | Issue No.235 | Monday | 19, January 2026 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages:12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

## ఎన్టీఆర్‌ను మరువం... ఆయన మార్గం విడవం

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వ పాలన

ప్రాణం కంటే పార్టీనే మిన్న అనే కార్యకర్తలు టీడీపీకే సొంతం

కార్యకర్తల వల్లే సీఎం సీటులో కూర్చున్నా

టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సభలో సీఎం

2 లో

తెలుగుజాతిని ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తున నిలిపిన నందమూరి తారక రామారావును ఎన్నటికీ మరువలేమని... ఆయన చూపిన మార్గాన్ని విడవబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.



## క్రెడిట్ ఎవరిదో... క్రెడిబులిటీ ఎవరికుందో ప్రజలకు తెలుసు



అభివృద్ధి ఆలోచనే చేయలేనివాళ్లు క్రెడిట్ కోసం పాకులాడుతున్నారు

మూడు ముక్కలాట ఆడారు... మూడు ప్రాంతాల్లోనూ దెబ్బతిన్నారు

పొలిటికల్ రౌడీలు తయారయ్యారు... రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు పిన్నమ్మ తాళి తెంచినా కాపాడేవారిని ఏమనాలి...?

నాడు నా ఇంటిగేటుకు కట్టిన తాళ్లే... వాళ్ల పాలిట రాజకీయ ఉరితాళ్లు అయ్యాయి

పల్నాడులో ఫ్యాక్షనిజం చేయనివ్వం... కంట్రోల్ చేస్తాం

-ఎన్టీఆర్ వర్ధంతి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి... ఇప్పుడు ఆ క్రెడిట్‌ను దక్కించుకునేందుకు కొందరు తయారయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత కొంత కాలంగా క్రెడిట్ చోరీ అంటూ చేస్తున్న విమర్శలకు గట్టిగా సమాధానం చెప్పారు.

☞2వ పేజీలో

## ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు

## చీఫ్ కమిషనర్ గా వజ్జా శ్రీనివాసరావు

ఆర్టీఐ కమిషన్‌కు నూతన నియామకాలు.. ఐదుగురు కమిషనర్ల ఎంపిక



ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

ముఖ్యమంత్రి నేతృత్వంలోని కమిటీ సిఫార్సులకు గవర్నర్ ఆమోదం

నూతన కమిషనర్లు మూడేళ్లు లేదా 65 ఏళ్ల వయసు వరకు పదవిలో కొనసాగింపు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్‌టీఐ) కమిషన్‌కు ప్రభుత్వం కొత్త సారథులను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా (సీఐసీ) ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి. శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న (అనంతపురం), ఒంటేరు రవిబాబు (కడప), పరవాడ సింహాచలం నాయుడు (విశాఖపట్నం) ఉన్నారు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు (ఏది ముందైతే అది) పదవిలో కొనసాగుతారు.ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్‌లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## 15ఏళ్ల టీఎంసీ 'మహా జంగిల్‌రాజ్'ను మార్చాలని ప్రజలు అనుకుంటున్నారు

-బంగాల్‌లోని సింగూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ

-బంగాల్‌తో పాటు దేశ అభివృద్ధికి వందేమాతరంను మంత్రంగా తీసుకోవాలని సూచన

బంగాల్:బంగాల్‌లోని 15ఏళ్ల మహా జంగిల్‌రాజ్ పాలనకు ముగింపు పలకాలని రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరు అనుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. టీఎంసీ పాలనతో ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. బంగాల్‌లోని సింగూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ, అధికార టీఎంసీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బంగాల్‌తో పాటు దేశ అభివృద్ధికి వందేమాతరంను మంత్రంగా తీసుకోవాలని ఆయన చెప్పారు.వికసిత భారత్ లక్ష్య సాధనకు వికసిత ఈశాన్య భారతం కూడా ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. "అభివృద్ధి చెందిన భారత దేశ నిర్మాణం కోసం అభివృద్ధి చెందిన ఈశాన్య భారతం అనే లక్ష్యాన్ని అందుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే బంగాల్ అంతటా వందల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు పునాది వేసే అవకాశం నాకు లభించింది. శనివారం దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును బంగాల్ నుంచి ప్రారంభించాం. బంగాల్‌కు దాదాపు అర డజను కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా లభించాయి. ఆదివారం మరో మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించాం. ఈ రైళ్లలో ఒకటి నా పార్లమెంటరీ నియోజకవర్గమైన కాశీ, బంగాల్ మధ్య అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తుంది." అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.



అసోం తర్వాత బంగాల్‌లోని హుగ్లీలో ప్రధాని పర్యటించారు. బాలాగఢ్ వద్ద ఇన్‌ల్యాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్, రోడ్ ఓవర్ బ్రిడ్జి, ఎక్స్‌టెండెడ్ పోర్ట్ గేట్ సిస్టమ్ వంటి 830 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కింద బాలాగఢ్‌ను ఏడాదికి 2.7 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన ఆధునిక కార్గో హ్యాండ్లింగ్ టెర్మినల్‌గా అభివృద్ధి చేస్తున్నారు. రద్దీగా ఉండే పట్టణ కారిడార్ల నుంచి నౌకలను మళ్లించడం ద్వారా కార్గో తరలింపు సామర్థ్యాన్ని భారీగా పెంచనున్నారు. వీటితో పాటు కోల్‌కతాను ఢిల్లీ, వారణాసి, చెన్నైలకు అనుసంధానించే మూడు అమృత్ భారత్ రైళ్లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. జయరాంబటి-బరోగోపీనాథ్‌పూర్-మయ్నాపూర్ రైలు లైనుతో పాటు ఆ మార్గంలో ఓ రైలును ప్రారంభించారు.



## బలులు, రక్తాభిషేకాలు, రప్పా రప్పాలు వైసీపీ తత్వం

- సైకో తత్వాన్ని సహించేదిలేదు

-రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

జాభూమి ప్రతినిధి,మంగళగిరి:

బలులు, రక్తాభిషేకాలు, రప్పా రప్పాలు వైసీపీ తత్వమని, ఇలాంటి సైకో తత్వాన్ని సహించేదిలేదని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ...సంక్రాంతి పండుగను అందరూ ప్రశాంతంగా జరుపుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం ఆ ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేయడానికి పూనుకున్నారు. ఎన్నికలకు ముందు సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని పెద్దగా నినాదాలివ్వడం జరిగింది. ☞3వ పేజీలో

## ఎన్టీఆర్ అభిమానులు చంద్రబాబు మోసాలను గ్రహించాలి

- ఎన్టీఆర్ విగ్రహం పేరుతో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్



- నిజంగా చిత్తశుద్ధి ఉంటే గతంలోనే నీరుకొండపై విగ్రహం పెట్టేవాడు

- చంద్రబాబుకి చేతనైతే మెడికల్ కాలేజీలు నిర్మించాలి

- మోడీతో మాట్లాడి ఎన్టీఆర్‌కి భారతరత్న ఇప్పించాలి

- చంద్రబాబు, లోకేష్ దుర్మార్గాలపై బీజేపీ నాయకులు స్పందించాలి:నందమూరి లక్ష్మీపార్వతి

ప్రజాభూమి ప్రతినిధి,హైదరాబాద్:

తనప్రతిష్ట దిగజారుతున్నప్పుడల్లా ఎన్టీఆర్ పేరుతో రాజకీయం చేయడం మొదట్నుంచీ చంద్రబాబుకి అలవాటేనని, ఎన్టీఆర్ విగ్రహం పేరుతో ఆయన చేస్తున్న హడావుడి కూడా అలాంటిదేనని వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ 2014 లో ముఖ్యమంత్రి అయినప్పుడే నీరుకొండపై ఎన్టీఆర్ విగ్రహం పెడతానని చెప్పి పక్కన భూములు కాజేశాడని, చంద్రబాబుకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లలో విగ్రహం నిర్మాణం పూర్తి చేయలేడా అని ప్రశ్నించారు.

ఎన్టీఆర్ అభిమానులు ఇప్పటికైనా చంద్రబాబు మోసాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబుకి చేతనైతే మోడీతో మాట్లాడి ఎన్టీఆర్‌కి భారతరత్న ఇప్పించాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తండ్రీకొడుకులు నారా చంద్రబాబు, లోకేష్ రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలపై బీజేపీ నాయకులు స్పందించాలని కోరారు. వారి దోపిడీలు, అరాచకాలపై తాను కూడా ప్రధాని మోడీకి లేఖ రాస్తానని చెప్పారు.

☞2వ పేజీలో

## ఆరోగ్యశాఖలోనూ 'అవేర్' సేవలు

హిస్టారికల్ డేటా ఆధారంగా వ్యాధుల తీవ్రత ప్రాంతాల గుర్తింపు

ఆర్టీజిఎస్ తో అనుసంధానం

త్వరగా, ముందస్తు చర్యలు తీసుకునేందుకు అవకాశం

సీఎం ఆదేశాలతో ప్రత్యేక చర్యలు

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్రంలో సీజినల్ డిసీజెస్‌ను రియల్ టైమ్‌లో పర్యవేక్షించి వ్యాధులు వాప్తి చెందకుండా చర్యలు తీసుకోవడానికి రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) లోని అవేర్ విభాగం సేవలను వినియోగించుకోనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల ప్రకారం రాష్ట్రంలో వ్యాధులు ప్రబలకుండా సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకునే దిశగా వైద్య, ఆరోగ్యశాఖ అడుగులు వేస్తోందని చెప్పారు. ఇందుకోసం ఆర్టీజీఎస్ లోని అవేర్ (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైజరీ ఫర్ రిసిలియెంట్ ఎకోసిస్టమ్) ద్వారా రాష్ట్రంలో వ్యాధుల తీవ్రత, వ్యాప్తికి ఉన్నఅవకాశాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వాటిని సత్వరం నివారించే దిశగా త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదారు సంవత్సరా ల్లో (హిస్టారికల్ డేటా) గ్రామాలు, సచివాయాలయాల వారీగా అంటువ్యాధులు (డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఇతర) కేసెస్ డేటా ఆధారంగా విశ్లేషిస్తారు. అలాగే వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యాప్తి చెందే సీజనల్ డిసీజెస్ కు సంబంధించి ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలకు ఆర్టీజీఎస్‌లోని సాంకేతిక సదుపాయాలను వినియోగించుకోనున్నారు. ఆర్టీజీఎస్ సేవలను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్, డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులకు అవగాహన కలిపించారు.ఆర్టీజీఎస్ లోని అవేర్ విభాగం ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను పసిగట్టి ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేస్తుంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఇప్పుడు మారుతున్న వాతావరణాన్ని బట్టి ఆయా ప్రాంతాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలగలవో డేటా విశ్లేషణతో అవేర్ విభాగం ద్వారా ముందస్తుగానే పసిగట్టి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఇతర కేసులను సచివాలయాలు వారిగా గుర్తిస్తామని చెప్పారు. ఇందుకు ఆయా ప్రాంతాల



భౌగోళిక పరిస్థితులు (జియో ఇన్ఫర్మేషన్ సిస్టమ్) కూడా పరిగణలోనికి తీసుకుంటామని తెలిపారు. గత ఐదారు సంవత్సరాల్లో నమోదైన కేసులు వివరాలను కూడా అనుసంధానం చేస్తామని తెలిపారు తద్వారా ప్రాంతాల్లోని పరిస్థితులపై పూర్తి అవగాహన వస్తుందని పేర్కొన్నారు.

☞3వ పేజీలో

# సంపాదకీయం

## కారణ జన్ముడు ఎన్టీఆర్



నందమూరి తారక రామారావు సినీ రాజకీయ రంగాలు రెండింట్లో విశేషంగా రాణించారు. ఆయన మూడున్నర దశాబ్దాల పాటు సినీ సీమలో రారాజుగా వెలుగొందారు. అనంతరం తనను ఎంతగానో ఆదరించిన ప్రజల కోసం రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ప్రజా సేవ ద్వారా వారి రుణం తీర్చుకోవాలని ఎన్ టీఆర్ భావించారు. ఆయనకు ఆ ఆలోచన కూడా ఒక సినిమా షూటింగ్ జరుగుతున్న సమయంలో వచ్చింది అంటే ఆశ్చర్యం కాదు ఆసక్తికరంగా ఉంటుంది.ఇక 1980 ప్రాంతంలో ఎన్టీఆర్ హీరోగా సర్దార్ పాపారాయుడు సినిమా తీస్తున్నారు. దాసరి నారాయణరావు దానికి దర్శకుడు. ఆ మూవీ జరుగుతున్నపుడు అందులో వచ్చే ఒక పాట కోసం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గెటప్ లో ఎన్టీఆర్ కనిపిస్తారు. ఆ గెటప్ వేసుకున్న ఆయనలో ఎన్నో భావాలు కలిగాయి. అప్పుడు ఆయన షూటింగ్ స్పాట్ లోనే మీడియా వారితో మాట్లాడుతూ ప్రజలకు ఎంతో చేయాల్సి ఉందని అన్నారు. ఆ విధంగా తన రాజకీయ రంగ ప్రవేశం గురించి ఆయన చూచాయగా చెప్పుకొచ్చారు. ఆ తరువాత ఆయన దాని మీదనే దృష్టి పెడుతూ సినిమాలు తగ్గించుకున్నారు. అప్పట్లో తెలుగు సినీ సీమలో నంబర్ వన్ హీరోగా ఎన్టీఆర్ ఉండేవారు. అయితే ఆయన రాజకీయాల్లోకి వెళ్లాలని నిర్ణయించుకుని చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేస్తూ 1982 నాటికి తెలుగు దేశం పార్టీని స్థాపించారు. ఆ మీదట రాష్ట్రవ్యాప్తంగా ఆయన చైతన్య రథం మీద పర్యటిం చారు. అలా ఎన్టీఆర్ తొమ్మిది నెలల లోనే అధికారంలోకి వచ్చారు. అది ప్రపంచ రికార్డుగా నేటికీ ఉంది.ఇక ముఖ్యమంత్రికి కూడా వేతనం ఉం టుంది. కానీ తాను కేవలం రూపాయి మాత్రమే తీసుకుంటాను అని నియ మం పె ట్టుకుని అన్న గారు పనిచేశారు. ఆయన ముఖ్యమంత్రిగా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పేదలకు ఇవ్వడమే కాదు జనతా వస్త్రాలు అందించారు. అలాగే పక్కా ఇళ్ళను నిర్మించడం ద్వారా కూడు గుడ్డ గూడు అన్న మూడు ప్రాథమిక అవసరాలను తీర్చి సామాన్యుడికి భరోసాగా నిలిచారు. కరణం మునస బు వ్యవస్థను తీసేసి గ్రామ స్వరాజ్యం అందించారు. అలాగే సమితులను మండలాలుగా మార్చి పాలనాపరంగా సంస్కరణలను తెచ్చారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కీలక నిర్ణయాలు ఆయన తీసుకున్నారు.ఇక చదువుకున్న వారికి చట్ట సభలలో అవకాశం కల్పించడం బడుగు బలహీన వర్గాలకు ఎమ్మెల్యే ఎంపీ వంటి కీలక పదవులు ఇవ్వడం, అతి చిన్న వయసులోనే మంత్రి పదవులు ఇవ్వడం ద్వారా బడుగు అణగారిన వర్గాలలో సాధికారికత కల్పించడం ద్వారా ఎన్ టీఆర్ రాజకీయ సంస్కరణలకు ఎంతో కృషి చేశారు అని చెప్పాలి. అదే విధంగా పైసా కూడా పార్టీ ఫండ్ వసూలు చేయకుండా టికెట్లు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కింది. దాంతో ఎంతో పేదవారు, రాజకీయం గురించి కూడా అవగాహన లేని వారు మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు అయిపోయారు.మహిళల కోసం ఎన్టీఆర్ తన హయాంలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆస్తి హక్కులో ఆడబిడ్డకు సగం వాటా అన్నది ఆయన మదిలో పుట్టిన ఆలోచనగానే ఉంది. దానినే చట్టబద్ధం చేశారు. తిరుపతిలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్థాపన ఆయన మరో ఆలోచన. అలాగే హెల్త్ యూనివర్శిటీని ఆయన విజయవాడలో నెలకొల్పారు.ఒక్కరే ఎన్టీఆర్ అని చెప్పాలి. ఆయన సరిసాటి ఎవరూ లేరని కూడా ఒప్పుకుని తీరాలి. సినీ రాజకీయ రంగాలలో ఆయన సాధించిన రికార్డులు అసమానం. సినీ రంగంలో ఆయన వేసినన్ని పౌరాణిక పాత్రలు ఆయన చేసినన్ని ప్రయోగాలు ఎవరూ చేయలేదు, అలా అక్కడ తన కీర్తిని శాశ్వతం చేసిన ఎన్టీఆర్ రాజకీయ రంగంలో సైతం తొమ్మిది నెలలలోనే అధికారంలోకి రావడం తాను పాలించిన సమయంలో ఎన్నో వినూత్న ఆలోచనలతో నిర్ణయాలు తీసుకోవడం సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదాన్ని నిజం చేసి చూపించడం ఇవన్నీ మరొకరికి సాధ్యపడవు, ఎవరూ చేయలేరని చెప్పాలి. ఎన్టీఆర్ కారణ జన్ముడిగా చెప్పాలి. ఆయన వంటి వారు యుగానికి ఒక్కరే పుడతారు అని అంటారు. మళ్లీ అలాంటి వారు రావాలీ అంటే యుగాల వరకూ ఎదురు చూడా లేమో. ఎన్టీఆర్ 1996 జనవరి 18న మరణించారు. ఆయన మరణం వార్త తెలుగు జాతిని కన్నీట ముంచేసింది. దేశమంతా కదిలిపోయింది. ఒక చరిత్ర సృష్టించడానికి ఈ భూమి మీదకు వచ్చి తన పని పూర్తి చేసి తిరిగి దివికి ఏగిన మహానుభావుడు మహా పురుషుడు ఎన్ టీఆర్. తెలుగు జాతి ఉన్నంతవరకూ ఆ మూడు అక్షరాలు శిలాక్షరాలే అని చెప్పక తప్పదు.

# క్రెడిట్ ఎవరిదో... క్రెడిబులిటీ ఎవరికుందో ప్రజలకు తెలుసు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "కుట్రలు కుతంత్రాలు రాజకీయాల్లో చేస్తూనే ఉంటారు. వాటిని ఎదుర్కోవడానికి... దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి నేతలు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి. 18 నెలల్లో రకరకాల కుట్రలు పన్నారు. వైసీపీ పుట్టుకే ఫేక్..ఒక పార్టీ అవినీతి సొమ్ముతో పేపరు పెట్టుకుంది. అటువంటి పార్టీతో పోరాడాల్సి రావడం దౌర్భాగ్యం. క్రెడిట్ చోరీ అని కొన్ని వార్తలు రాస్తున్నారు. అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. అందులో తామే ఏదో చేసేశామని క్రెడిట్ దక్కించుకునే ప్రయత్నం చేయడమే కాకుండా... మనపై క్రెడిట్ చోరీ అని రాస్తున్నారు. ఇదే కాకుండా... చాలా విషయాల్లో ఇలాగే వ్యవహరిస్తున్నారు. కియాతో సంబంధం లేకున్నా... ఆ పరిశ్రమను కూడా తామే తెచ్చామని గతంలో చెప్పుకున్నారు. ఇప్పుడు మళ్లీ అలాంటి బాగోతమే మొదలు పెట్టారు. భోగాపురం విమానశ్రయానికి 2,500 ఎకరాలు భూ సేకరణ మనమే చేశాం. ఎప్పుడో అయిపోవాల్సిన ప్రాజెక్టును 5 ఏళ్ల పాటు మూలన పడేశారు. మొదటిసారి సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. దీన్ని కూడా తమ ఘనతగా చెప్పుకుంటున్నారు. మనం చేసిన పనులకు వాళ్లు క్రెడిట్ చోరీ చేస్తూ... తిరిగి మన పైనే క్రెడిట్ చోరీ అని దుష్ప్రచారం చేస్తున్నారు. క్రెడిట్ చోరీ అని వాళ్లు గింజుకున్నా, సైబరాబాద్, కియా, గూగుల్, భోగాపురం, గ్రీన్ ఎనర్జీ వంటి వన్నీ తెలుగుదేశం పార్టీలో తెచ్చినవే. వాళ్లకు వేరే అంశాల్లో క్రెడిట్ ఉంది... శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయితో దోపిడీ... ఇదీ వాళ్ల క్రెడిట్. భూములను లాక్కొడవం వాళ్ల క్రెడిట్. ప్రజల ఆస్తులపై వాళ్ల ఫొటోలు వేసుకోవడం వాళ్ల క్రెడిట్. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేసి బొమ్మలు వేసుకోవడం వాళ్ల క్రెడిట్. ఉద్యోగులను ఇబ్బందులు పెట్టడం వాళ్ల క్రెడిట్. పిన్నమ్మ తాళ్లు తెంచిన నేరస్తులను కాపాడుతున్న పార్టీని ఏమనాలి.? వారు కూడా మనల్ని విమర్శిస్తున్నారు."అని చంద్రబాబు మండిపడ్డారు.

**అమరావతిని నాశనం చేశారు... మూడు ముక్కలాట ఆడారు**

"రాజధాని అమరావతిని స్మశానం, ఏడారి అని మాట్లాడారు. 3 రాజధానుల పేరుతో మూడు ముక్కలాటాడారు. సీఎం ఎక్కడుంటే అదే రాజధాని అంట... ఈయన బెంగళూరులో ఉంటే బెంగళూరు రాజధాని... ఇడుపులపాయలో ఉంటే ఇడుపులపాయ రాజధానా..? పార్టీ నడిపే వ్యక్తి ఇలాగేనా మాట్లాడేది...? 5 ఏళ్ల పాటు రాజధాని అంటే ఏదో చెప్పుకోలేని పరిస్థితి ఉండేది. రాష్ట్ర ప్రజలు చాలా అవమానాలకు గురయ్యారు. 3 రాజధానులు అని చెప్పారు... 3 ప్రాంతాల్లో కూడా ఎన్డీయే అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలిచారు. ఏపీ రాజధాని అమరావతే అని గర్వంగా, కాలర్ ఎగరేసి చెప్పుకుందాం. దేవతల రాజధాని అమరావతి... ప్రజా రాజధాని అమరావతి. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. విశాఖను నెంబర్ వన్ సిటీ చేస్తాం. తిరుపతి మెగా సిటీగా అవతరిస్తుంది. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం. తప్పు చేస్తే వదిలిపెట్టం...మంచి చేస్తే ఎవరి జోలికి రాను. రాజకీయ ముసుగులో ఘోరాలు చేస్తే ఊరుకోను."అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**పల్నాడులో ఫ్యాక్షన్ రాజకీయాలు సహించం**

"ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే ఫ్యాక్షన్ రాజకీయాలను టీడీపీ అంతం చేసింది. రాష్ట్రాన్ని మావోయిస్టులు ఇబ్బందులు పెట్టాలని చూస్తే రాజీ లేకుండా పని చేశాం. నాపై దాడి చేసినా భయపడ లేదు... వెనకాడలేదు. రౌడీలు రోడ్డు మీదకు వస్తే రాష్ట్రంలో చోటు లేదని చెప్పాం. మత సామరస్యాన్ని కాపాడాం. మత విద్వేషాలు లేకుండా చేశాం. ఇప్పుడు రాష్ట్రంలో కొంత మంది పొలిటికల్ రౌడీలు తయారయ్యారు. నేరస్తులే రాజకీయ పార్టీలు నడుపుతున్నారు. బాబాయిని చంపి రాజకీయం చేసినట్టు... రాష్ట్రంలో నేరాలు చేయాలని చూస్తున్నారు. ప్రజలు ఒకసారే మోసపోతారు. ఇక్కడున్నది ఎన్డీయే ప్రభుత్వం...నడిపించేది సీబీఎన్. పల్నాడులో మొన్న ఒక గొడవ జరిగితే అక్కడ రెచ్చగొడతున్నారు. గిల్లిగజ్జాలు పెట్టుకుంటే మర్యాదగా ఉండదు. నా దగ్గర తోక తిప్పలేరు. సీమలో ముఠాలను అంతం చేసిన పార్టీ టీడీపీ. పల్నాడులో కూడా పూర్తి ప్రక్షాళన చేసి హింస లేని శాంతియుత ప్రాంతంగా మార్చుతాం. నేను గతంలో పల్నాడు ప్రాంతానికి వెళ్తుంటే నా ఇంటి గేటుకు తాళ్లుకట్టి గేట్లు మూశారు. ఆ తాళ్లే వారికి రాజకీయంగా ఉరితాళ్లు అవుతాయని చెప్పా. ఇప్పుడు అలాగే జరిగింది. కక్షతీర్చుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదు. తెలుగుజాతిని బాగు చేయడానికి వచ్చాను. నాడు ఎన్టీఆర్, నేడు నాది ఒకటే లక్ష్యం. తప్పుడు రాజకీయాలు కాదు.. ప్రజా రాజకీయాలు చేయాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ ను మరువం... ఆయన మార్గం విడవం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తెలుగుజాతిని ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తున నిలిపిన నందమూరి తారక రామారావును ఎన్నటికీ మరువలేమని... ఆయన చూపిన మార్గాన్ని విడవబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన వారికి సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఎన్టీఆర్ దూరమై 30 ఏళ్లు అవుతున్నా తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే ఏకైక నాయకుడు. తెలుగు జాతి ఖ్యాతిని ఎవరెస్ట్ అంత ఎత్తుకు తీసుకెళ్లిన యుగపురుషుడు. మన ఆరాధ్య దైవం ఎన్టీఆర్. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చి... ఒక చరిత్ర సృష్టించారు. దేశంలో సుపరిపాలనకు ఎన్టీఆర్ అర్థం చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికారు. విద్యావంతులు, బడుగులు, మేధావులకు టికెట్లు ఇచ్చి సమర్థులను ఎన్టీఆర్ రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. సామాజిక న్యాయం చేశారు... తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో ముందు కెళ్లారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా పాలన చేపట్టారు. పొట్టి శ్రీరాములు భాషా ప్రాయుక్త రాష్ట్రం కోసం పోరాడి సాధించారు. మదరాసిలు అని తెలుగు వాళ్లను పిలుస్తున్న రోజుల్లో తెలుగు జాతికి ఎన్టీఆర్ గుర్తింపు తెచ్చారు. పాలనలో ఎన్టీఆర్ సంస్కరణలు తీసుకొచ్చారు. బడుగుల కోసం కొత్త చట్టాలు తీసుకొచ్చారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. తర్వాత అది దేశంలో చట్టం అయింది. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దాన్ని నేను 33 శాతం చేశాను. రాబోయే ఎన్నికల్లో పార్లమెంట్, శాసన సభల్లో 33 శాతం మహిళలకు రాబోతున్నాయి. ఇది మార్పుకు నాంది."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**రామన్న బాటలో...**

"పేదల కోసం ఎన్టీఆర్ రూ.2కే కేజీ బియ్యం ఇచ్చారు... ఆహార భద్రతకు నాంది పలికారు. తిరుమలలలో అన్నదానం ప్రవేశపెట్టారు. ఇప్పుడు ప్రతి రోజూ లక్ష మందికి తిరుమలలో నిత్యం అన్నదానం జరుగుతోంది. నేడు మనం అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5 లకే అన్నం పెడుతున్నాం. అన్ని నియోజకవర్గాల్లో అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. వృద్ధులకు రూ.35లతో పింఛను ప్రారంభించారు. దాన్ని నేను రూ.70 చేశాను. ఆ తర్వాత కాలంలో రూ.200 నుంచి ఒకేసారి రూ.2000లకు, ఇప్పుడు రూ.4 వేలకు పెంచాం. పేదలకు ఎన్టీఆర్ పక్కా ఇళ్లను ఇచ్చారు. అదే బాటలో ఇప్పుడు ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పేదలతో సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తున్నాం. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెట్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తోంది. ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలు చేశాం. ఉగాది రోజున 5 లక్షల గృహ ప్రవేశాలు ఉంటాయి. మరో 3 ఏళ్లలో అందరికీ ఇల్లు నిర్మించి ఇస్తాం. సూపర్ 6ను సూపర్ హిట్ చేశాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం సక్సెస్ చేశాం. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు పని చేస్తున్నాం. 2024లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం. పెన్షన్లు పెంచాం. మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చాం. పోలీస్ ఉద్యోగాలు ఇచ్చాం. మరిన్ని ఉద్యోగాలు చేపడతాం. చదువుకున్న ఏ ఒక్క వ్యక్తి ఖాళీగా ఉండకుండా ఉపాధి కల్పించేందుకు ముందుకెళ్తున్నాం. రికార్డులు తారుమారు చేయకుండా ఉండేందుకు ఎన్టీఆర్ ఒకప్పుడు మున్సబ్, కరణం వ్యవస్థను రద్దు చేశారు. గత పాలకులు కొత్త గ్రామాధికారులను తీసుకొచ్చి ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశారు. వారసత్వంగా వచ్చిన భూముల పత్రాలపై వారి ఫోటోలు వేసుకున్నారు. అడ్డదిడ్డంగా వ్యవహరించి భూములను 22ఏలో పెట్టారు. చెప్పిన మాట ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. పట్టాదారు పుస్తకాల్లో గత పాలకులు ఫోటోలు తొలగించి రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు అందిస్తున్నాం. రీ-సర్వేను పక్కాగా చేస్తున్నాం. బ్లాక్ చైన్ విధానం తెస్తున్నాం. క్యూఆర్ కోడ్ విధానం తీసుకొచ్చాం. రికార్డులను ట్యాంపర్ చేస్తే జైలుకు వెళ్తారు."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్రతి ఎకరాకు నీరు... విద్యుత్ ఛార్జీల తగ్గింపు... ఇదే మా లక్ష్యం**

"గత ప్రభుత్వంలో టీచర్లును బ్రాందీ షాపుల వద్ద కాపలా పెట్టారు. వారికి రావాల్సిన బకాయిలు అడిగితే తప్పుడు కేసులు పెట్టారు. నేడు ఉద్యోగులను గౌరవించి బకాయిలు, డీఏలు చెల్లిస్తున్నాం. కొన్ని బకాయిలు చెల్లించి వారు ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకునేలా చేశాం. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. కాకినాడలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. ఇదీ తెలుగువారి సత్తా. ఎన్టీఆర్ వచ్చాక కృష్ణా జలాలు వాడుకునే హక్కు ఉందని చూపించారు. తెలుగు గంగ ద్వారా చెన్నైకు నీళ్లివ్వడంతోపాటు... సీమకు కూడా నీళ్లు వచ్చేలా చేశారు. కాల్వల ద్వారా వచ్చే నీళ్లతో పంటలకు నీళ్లిచ్చారు. ఎస్ఆర్బీసీ, తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ-నీవా, తెలంగాణలో ఎస్ఎల్బీసీతో పాటు తెలంగాణలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. సమైక్య రాష్ట్రం, నవ్యాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులకు టీడీపీ ప్రాణం పోసింది. ప్రతి ఎకరాకు నీరు ఇచ్చేలా చూస్తున్నాం... నీటి భద్రత కల్పించాలని సంకల్పించాం. రాష్ట్రంలోని అన్ని జలాశయాలు నిండుగా ఉన్నాయి. ఒక్క సీజన్ లో హంద్రీ-నీవా కాల్వను వెడల్పు చేసి సీమ చివరి ప్రాంతాలకు నీళ్లిచ్చాం. ఈ ఏడాదిలోనే వెలుగొండ, ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. 2027 జూన్ నెలలో పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరిస్తాం. శ్రీకాకుళంలోని వంశధార నుంచి నెల్లూరులోని పెన్నా వరకు నదుల అనుసంధానం చేసి ఎవరికీ నష్టం లేకుండా రాష్ట్రాన్ని బాగు చేస్తాం. గత ప్రభుత్వంలో రూ.32 వేల విద్యుత్ ఛార్జీల భారం మోపారు. రూ.1.20 లక్షల కోట్లు అప్పులు పెట్టారు. రూ.4,600 కోట్ల ట్రూప్ అఫ్ ఛార్జీలు వేస్తే వాటిని ప్రభుత్వమే భరిస్తోంది. భవిష్యత్ లో కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చాం..ఆ మాటను నిలబెట్టుకుంటాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను తగ్గిస్తున్నాం...తద్వారా ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గించేలా కృషి చేస్తున్నాం. ఈ ఏడాది యూనిట్ కు 29 పైసలు విద్యుత్ కొనుగోలు ధరను తగ్గించాం. భవిష్యత్తులో యూనిట్ పై కొనుగోలు ధరపై రూ.1.19 మేర తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. దీని ద్వారా ప్రజలపై విద్యుత్ భారం తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ప్రాణమిచ్చే కార్యకర్తలు టీడీపీకే సొంతం**

"దేశంలో ఏపార్టీకి లేనంతమంది కార్యకర్తలు టీడీపీకి ఉన్నారు. కోటి మంది కార్యకర్తలు పార్టీకి ఉన్నారు. కోటి కుటుంబాలు మన పార్టీకి ఉన్నాయి.. ఇది నా అదృష్టం. గొంతుమీద కత్తి పెట్టినా జై టీడీపీ, జై సీబీఎన్ అని నినదించి కార్యకర్తలు టీడీపీకే సొంతం. నా జీవితంలో తెలుగు ప్రజలకు, టీడీపీ కుటుంబ సభ్యులకు రుణపడి ఉన్నాను. ప్రజలు ఓటేయాలన్నా, వారిని నడిపించాలన్నా కార్యకర్తలే ముందుండాలి. టీడీపీ కార్యకర్తలు, వారి త్యాగాలు, కష్టార్జితమే నేను సీఎం కావడానికి కారణం. నాకు ఎన్ని పనులున్నా పార్టీ విషయంలో అశ్రద్ధ చేయను. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ పనిచేస్తోంది. చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటున్నాం. ప్రత్యేకంగా స్కూలు పెట్టి చదివిస్తున్నాం. కార్యకర్తలను గౌరవప్రదంగా చూసుకుంటున్నాం. కార్యకర్తలు ప్రమాదంలో చనిపోతే రూ.5 లక్షల బీమా కల్పిస్తున్నాం. కార్యకర్తలను చూసుకునే బాధ్యత అధినేతగా నాపై ఉంది. నేను ముఖ్యమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా. ఇచ్చిన మేనిఫెస్టోను కుటుంబ సభ్యులైన మీరు ఇంటింటికీ తీసుకెళ్లారు. వాటిని అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తున్నాం. పాలనలో జవాబుదారీతనం ముఖ్యం. నేను కార్యకర్తలకు జవాబుదారీగా ఉంటాను. మనందరం కలిసి ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రభుత్వం కంటిన్యూగా ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంది. కేంద్రంలో 3వసారి మోదీ ప్రధాని అయి దేశం సత్తా చాటారు. గుజరాత్ లో 5 సార్లు బీజేపీ గెలిచింది. దీన్ని మనం ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలి."అని చంద్రబాబు సూచించారు.

**జాతీయ స్థాయిలో కీలకంగా ఉన్నా... రాష్ట్రాభివృద్ధే ముఖ్యం**

"టీడీపీ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. జాతీయ రాజకీయాల్లో కీలకంగా ఉన్నా... రాష్ట్రాభివృద్ధికే అధిక ప్రాధాన్యత ఇచ్చాం. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ ఏర్పాటులో నేను కన్వీనర్ గా చేశాను. వాజ్ పేయ్ హయాంలో ఆరున్నరేళ్లు స్థిరమైన ప్రభుత్వం ఏర్పడేలా సహకరించాం. నరేంద్రమోదీ రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తున్నారు... మన వైపు నుంచి మోదీకి అదే సహకారం అందిస్తున్నాం. దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలి, తెలుగుజాతి అన్నింటా ముందుండాలన్నదే నా కోరిక. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండాలి. అప్పుడే పెట్టుబడులు వస్తాయి, స్వర్ణాంధ్రను సాధిస్తాం. గత ఐదేళ్ల వైసీపీ పాలన తర్వాత రాష్ట్రం ఏమవుతుందోననే ఆందోళనతో ఉన్న వారికి 18 నెలల్లో భరోసా కల్పించాం. తెలుగు జాతిలో ఆత్మ విశ్వాసం నింపాం. రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకెళ్తాం."అని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అభిమానులు చంద్రబాబు మోసాలను గ్రహించాలి

మొదటిపేజీ తరువాయి

జూదాలు, కోడి పందేలు, కేసినోలు, అర్ధనగ్న నృత్యాలతో రాష్ట్ర ప్రతిష్టను చంద్రబాబు నడి బజారున నిలబెట్టాడని లక్ష్మీపార్వతి అన్నారు. పాపం పండిన రోజు చంద్రబాబు సంపాదించిన లక్షల కోట్ల అక్రమ సంపాదన కూడా ఆయన్ను కాపాడలేదని, నారా లోకేష్ అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగం ఆయన కాళ్లకే చుట్టుకుని ఆయన్ను జైలుపాలు చేయడం ఖాయమని హెచ్చరించారు. ఆమె ఇంకా ఏమన్నారంటే... "ఆరోగ్యశ్రీకి ఎన్టీఆర్ పేరు లేకుండా చేయాలని చూసిన వ్యక్తి చంద్రబాబు. జయంతి, వర్ధంతి వచ్చినప్పుడల్లా ఎన్టీఆర్ గారి మీద చంద్రబాబు ప్రేమ ఒలకబోస్తుంటాడు. ఆయన చనిపోయిన ఇన్నేళ్ల తర్వాత భారీ విగ్రహం పెడతానని ప్రకటనలు చేయిస్తున్నాడు. గతంలోనూ 2014 అధికారంలోకి వచ్చినప్పుడు నీరుకొండ మీద ఎన్టీఆర్ విగ్రహం పెడతానని హడావుడి చేసి చుట్టుపక్కల భూములు కాజేశాడు. మళ్లీ ఇప్పుడు ఎన్టీఆర్ పేరుతో రాజకీయాలు చేస్తున్నాడు. చేతనైతే ఎన్టీఆర్‌కి భారత రత్న ఇప్పించాలి. నిజంగా ఎన్టీఆర్ మీద గౌరవం ఉంటే గతంలోనే విగ్రహం పెట్టేవాడు. తన ప్రతిష్ట దిగజారుతున్నప్పుడల్లా ఎన్టీఆర్ పేరును వాడుకుంటాడు. ఎన్టీఆర్ ఆశయాలను కాపాడతానని నక్క వినయాలు ప్రదర్శిస్తున్నాడు. చంద్రబాబుకి చేతనైతే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని పెండింగ్ పనులు పూర్తి చేయాలి. నిజమైన ఎన్టీఆర్ అభిమానులు చంద్రబాబు మోసాలను ఇప్పటికైనా గ్రహించాలి. చంద్రబాబు వల్ల తానెంత మానసిక క్షోభ అనుభవించిందీ స్వయంగా ఎన్టీఆర్ చెప్పిన మాటలను గుర్తుకుతెచ్చుకోవాలి. చంద్రబాబు మీడియా చెబుతున్న అబద్ధాలను విశ్లేషించుకోవాలి. చరిత్రను వక్రీకరించి ఎన్టీఆర్‌కి చంద్రాబాబు చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకోలేడు.

ప్రతి ఎన్టీఆర్ అభిమానీ చంద్రబాబు గురించి చెప్పిన మాటలను మననం చేసుకోవాలి. చివరి క్షణాల్లో ఎన్టీఆర్‌కి కంటతడి పెట్టించిన చంద్రబాబు అరాచకాలను చరిత్ర ఎప్పటికీ మరిచిపోదు. వెన్నుపోటు అనే పదం వాడినప్పుడల్లా చంద్రబాబు చేసిన ద్రోహమే తెలుగు ప్రజలకు గుర్తుకొస్తుంది. భవిష్యత్తులో చంద్రబాబు చరిత్ర నీచంగా రాయబడుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు. మోసపు హామీలతో రైతులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, నిరుద్యోగు లు, మహిళలు.. ఇలా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు దారుణంగా మోసం చేశాడు. అధికారం చేపట్టిన క్షణం నుంచి దోపిడీతో చంద్రబాబు తన సొంత ఖజానా నింపుకోవడం తప్పించి ఇచ్చిన హామీలు చేయడంపై చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. గత మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు ఎలా వ్యవహరించాడో ఇప్పుడూ అదేవిధంగా వ్యవహరిస్తున్నాడు. మోసపు హామీలతో అధికారంలోకి రావడం వచ్చాక ప్రజలకు వెన్నుపోటు పొడిచి రాష్ట్రాన్ని దోచుకోవడమే చంద్రబాబు విధానం. ఇప్పుడు చంద్రబాబుకి తోడుగా ఆయన కొడుకు నారా లోకేష్ కూడా తయారైపోయాడు. ఆఖరుకి తన మీద నమోదైన అవినీతి కేసుల్లో జైలు శిక్ష కూడా అనుభవించిన చంద్ర బాబు, అధికారాన్ని అడ్డం పెట్టుకుని వాటిని కొట్టివేయించుకునేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. న్యాయస్థానాలు, చట్టాల మీద గౌరవం ఉన్న వ్యక్తి అయితే న్యాయస్థానాల్లో కేసులను ఎదుర్కొనేవాడు. ఇలా అడ్డదారులు తొక్కేవాడే కాదు. విలువలు, విశ్వసనీయతకు కట్టుబడిన గొప్ప నాయకుడు వైయస్ జగన్. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి బాధ్యతగా పాలన అందించారు. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించి అమలు చేయడం ఆషామాషీ కాదు.

ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలన్న చిత్తశుద్ధి, పాలనలో నిజాయితీ ఉంటేనే అది సాధ్యం. ఏకకాలంలో అభివృద్ధి, సంక్షేమం అందించిన నిజమైన విజనరీ వైయస్ జగన్ గారు. వైయస్సార్సీపీ హయాంలో రాష్ట్రం అప్పులపాలైందని తప్పుడు ప్రచారం చేశారు. సంపద సృష్టిస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రాష్ట్రంలో విలువైన భూ సంపదను తన బినామీలకు రాసిచ్చేస్తున్నాడు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా చేస్తున్న చంద్రబాబు ఏనాడూ ప్రజా సంక్షేమం గురించి ఆలోచించలేదు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి తన ఆస్తులను పెంచుకున్న స్వార్థ పరుడు చంద్రబాబు. చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారు. వైయస్ జగన్‌ని సీఎం చేయాలన్న కృతనిశ్చయంతో ప్రజలున్నారు. ఈవెంట్‌ల పేరుతో హడావుడి చేస్తున్నాడు. జూదాలు, కోడి పందేలు, కేసినోలు, అర్ధనగ్న నృత్యాలతో రాష్ట్ర ప్రతిష్టను నడి బజారున నిలబెట్టాడు చంద్రబాబు. పాపం పండిన రోజు చంద్రబాబు సంపాదించిన ఈ లక్షల కోట్ల అక్రమ సంపాదన కూడా ఆయన్ను కాపాడలేదు. నారా లోకేష్ అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగం ఆయన కాళ్లకే చుట్టుకుని ఆయన్ను జైలుపాలు చేయడం ఖాయం. భార్యను చూడటానికి గ్రామానికి వచ్చిన మందా సాల్మన్‌ని రాడ్లతో కొట్టి చంపడం దుర్మార్గం. ఇంత నీచమైన పరిపాలన ఏపీలో ఎప్పుడూ జరగలేదు. ఇలాంటి దుర్మార్గాలను సహిస్తున్న మోడీకి లేఖ రాస్తా. రాష్ట్రంలో చంద్రబాబు, లోకేష్ చేస్తున్న అరాచకాల మీద ప్రధాని దృష్టిపెట్టాలి. రాష్ట్రంలో సామాన్యులకు జరుగుతున్న అన్యాయంపై బీజేపీ నాయకులు పెదవి విప్పాలి. వైయస్సార్సీపీ ప్రభుత్వం రాగానే తండ్రీకొడుకుల అరాచాకలపై తక్షణ విచారణ జరిపి చట్టపరంగా వారిని శిక్షించకుండా వదిలి పెట్టమని లక్ష్మీ పార్వతి అన్నారు.

# ఓం శాంతి భవన్లో బాబా స్మృతి దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారి ఓం శాంతి భవన్లో ఆదివారం ప్రజాపిత బ్రహ్మబాబా స్మృతి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని నిర్వాహకులు విజయా, త్రివేణి, సౌమ్యలు తెలిపారు. బ్రహ్మబాబా విగ్రహంకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వేంపల్లె గ్రామ పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డితో కలిసి ఆయన స్మృతి దినోత్సవంకు గుర్తుగా దీపాలు వెలిగించి బాబా ప్రతి మానవుడిలో ఉన్నారని ఆయన్ను స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరాకారి- మానవులు కంటికి కనిపించే భౌతిక శరీరం కాదని, మానవులు ఒక చేతన శక్తి ఆత్మ అని, నిర్వికారి- మనస్సులో చెడు ఆలోచనలు లేని స్థితి అని, నిరాహంకారి- మానవుడు తాను మాత్రమే చేయగలను మరియు తాను లేకుండా ఏమి జరగదు అనే అహంకార భావన నుండి విముక్తి పొందాలని బాబా చెప్పిన 3 గొప్ప మాటలను ప్రజలకు తెలిపారు.

మహా మంగళ హారతి, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అలాగే శ్రీకృష్ణుడిని



సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పాల్గొన్న వారందరికి తీర్థ ప్రసాదాలతో పాటు బాబా బ్రహ్మ భోజనం ఏర్పాటు చేశారు.



# బద్వేల్ నియోజకవర్గం కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్యకి ఘనంగా సన్మానం

ప్రజాభూమి పోరుమామిళ్ల :

భోగి మకర సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని మర్యాదపూర్వకంగా బిజెపి నాయకులు బిజెపి కార్యకర్తలు బిజెపి అభిమానులు పండుగ సందర్భంగా మర్యాదపూర్వకంగా శాలువా కప్పి బుక్కే చేతికిచ్చి పూలమాలతో సత్కరించడం శ్రీమంతుల పోతులూరయ్య చేతుల మీదుగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పోతులూరయ్య మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అందరి సమక్షంలో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమం బిజెపి సీనియర్ నాయకులు చాటుకుండు నాగేంద్రబాబు ఆధ్వర్యంలో బొజ్జ రోశయ్య సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగినది పోతులూరి మాట్లాడుతూ నేను బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కార్యకర్తల సమక్షంలో బుజ్జా రోశయ్య సమక్షంలో మాట్లాడడం జరిగింది అలాగే బొజ్జ రోశయ్య మాట్లాడుతూ నేను ఊహించని విధంగా అభిమానులు బిజెపి పార్టీ కార్యకర్తలు ప్రజలు నా గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేసిన కార్యకర్తలకు నేను ఎంతో రుణపడి ఉన్నాను మీరందరి రుణం తీసుకోవాల్సిన బాధ్యత నా మీద ఉన్నది అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చాటు కొండు నాగేంద్ర బాబు, సోమయ్య, ఓరుగంటి రమేష్ బాబు, వంకదారి జయరాం, ఉండేలా శ్రీనివాసరెడ్డి గాయక్వాడ సుబ్బుజి, రాళ్లపల్లి సాయికుమార్, ప్రసాద్, యనమల వెంకటయ్య, టైలర్ సుబ్బరాయుడు, గుడిమే సుధాకర్ తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవ శిఖరం అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనే మన మార్గం

## మారెడ్డి జోగిరెడ్డి,అజ్జుగుట్టు రఘునాథరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారా వు గారి 30వ వర్ధంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , వేంపల్లె మండల టీడీపీ ఇంచార్జ్ మునిరెడ్డి, పులి వెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ,నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ప్రవేశించి సంక్షేమ రాజ్య స్థాపనకు నాంది పలికారని కొనియాడారు. నాడు ఆయన ప్రవేశపెట్టిన రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు, జనతా వస్త్రాలు వంటి పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని, అధికారం అంటే భోగభాగ్యం కాదు ప్రజలకు సేవ చేసే అవకాశమని ఆయన నిరూపిం చారని గుర్తుచేశారు. అన్నగారి ఆశయాలను పుణికిపుచ్చుకుని గౌరవనీయ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమ పాలన తో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతున్నారని, అదేవిధంగా యువనేత శ్రీ నారా లోకేష్ యువతకు భరోసానిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాల్గొని నివాళులర్పించారు.





# ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి తెలుగువారి సత్తా ప్రపంచానికి సాటిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

ఎన్టీఆర్ గారి 30 వ వర్ధంతి సందర్భంగా లక్కిరెడ్డి పల్లె మూడు రోడ్ల కూడలి లో లక్కిరెడ్డి పల్లె టిడిపి నాయకుల ఆధ్వర్యం లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు ఎన్టీఆర్ చిత్రపటానికి అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్,మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్, బీసీ నాయకులు విజయభాస్కర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా రెడ్డెయ్య యాదవ్,పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ...సినిమాల్లో నటుడుగా నే కాదు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవముగా, ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అన్న మహానుభావుడు ఎన్టీఆర్ అన్నారు,ఎన్టీఆర్ పౌరాణిక పాత్రల ద్వారా తెరపై దైవత్వానికి రూపం ఇచ్చిన ఆయన, రాజకీయాల్లోకి అడుగు పెట్టి తెలుగు జాతికి బలమైన గొంతుకగా నిలిచారు. నటుడిగా, నాయకుడిగా కూడా ప్రజల హృదయాల్లోప్రపంచస్థాయిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారుసాహో పేత నిర్ణయాలుఎన్టీ ఆర్ సాహోస పేత నిర్ణయాలు తీసుకోవడంలో ముందుంటారని మహిళలు పురుషులతో పాటు సమానంగా జీవించాలని ఆస్తి హక్కును చట్టం చేసిన వ్యక్తిని సంచలనాత్మకంగా సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తి పట్వారి వ్యవస్థ రద్దు,తెలుగు భాష తెలుగు భాష సాహిత్య సంస్కృతి అభివృద్ధి కోసం సంస్థను ఏర్పాటు చేసిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ లనే కాకుండా దేశంలోనే కాంగ్రెస్కు ఎదురు నుంచి ప్రాంతీయ పార్టీలను ఏకం చేసి నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసిన వ్యక్తిని అన్నారు స్థానిక సంస్థలకు అధికారాలను బదిలీ చేసి గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పారు అని అన్నారు ఎన్టీఆర్ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ చిరస్థాయిగా నిలిచాయన్నారు పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు వస్త్రాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల రొట్టెలు అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్ మరియు మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్, మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకట్రామ రాజు, భాస్కర్ రెడ్డి, నీటి సంఘం చైర్మన్ గొర్ల మోహన్ రెడ్డి,గోర ,పటాన్, గంగయ్య, సాదుల్లా , రమణ,దండే శ్రీనివాసులు,చిర్ల సుధాకర్ యాదవ్,మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి,<ధర్మ రాజు,ధర్మ రెడ్డి , గురుమూర్తి,సుబ్బరాజు, అశోక్,రామకృష్ణ,రామయ్య, జొన్న శ్రీనివాసులు, అహ్మద్ అలీ ,మహేష్, కుళ్ళాయప్ప ,బాబు,శివ మల్లి నాయుడు, మల్లి నాయుడు,రవీంద్ర నాయుడు, నసరుద్దీన్,చలపతి నాయుడు,చంద్రశేఖర్ నాయుడు, చలపతి నాయుడు,కృష్ణ,శోభ శ్రీను,ఆంజనేయులు, రామాంజినేయులు, మధు,అన్వర్, సునీల్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు



# సంక్షేమ పథకాల ఆధ్యుడు అన్న ఎన్టీఆర్

## -టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి

ప్రజాభూమి,వేముల



పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలకు అధ్యుడు అన్న స్వర్గీయ ఎన్టీఆర్ అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి పేర్కొన్నారు.ఆదివారం వేముల మండల కేంద్రంలోని నాని స్టూడియో వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామా రావు 30వ వర్ధంతి ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలు మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ తెలుగు వారి కీర్తినీ ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్ర మంలో పేర్ల శేషారెడ్డి,చాగలేరు బ్రహ్మయ్య, భాస్కర్ రెడ్డి,పెర్న పాడు చిన్న అంకిరెడ్డి,ఓబుల్ రెడ్డి యాదవ్, కూన పూరి రాములు,కూనపూరి శివరామ్, పెద్దజా టూరు బాషా మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

## ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చిన అంకాలమ్మ తల్లి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చ న, కుంకుమార్చన, తదితర పూజా కైంకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుం దని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు



చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## రూరల్ సీఐ ఎన్. వి. రమణ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం రావులకొలను గ్రామంలో రూల్ సీఐ ఎన్. వి. రమణ తన సిబ్బందితో కలిసి డ్రోన్ సహాయంతో పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టారు.చట్ట వ్యతిరేక కార్యక్ర మాలు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు.. లింగాల మండల సిబ్బందితో కలిసి గ్రామంలో కలయదిరిగారు .నేర స్థలాలపై ప్రత్యేక దృష్టి సారించి డ్రోన్ సహాయంతో జల్లెడ పట్టారు . ఈ సందర్భంగా ఆయనగ్రామ ప్రజలతో మాట్లాడు తూ ఏదైనా చట్ట వ్యతిరేక కార్యపాల జరిగిన ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే స్థానిక పోలీసు లకు తెలియజేయాలని ఆయన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల పోలీసులు పాల్గొన్నారు.

# బలులు, రక్తాభిషేకాలు, రప్పా రప్పాలు వైసీపీ తత్వం

మొదటిపేజీ తరువాయి



ఫలితంగా ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి 93 శాతం తీర్పునిచ్చారు. చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసి అభివృద్ధిని పీక్ కు తీసుకెళ్తున్నారు. రాష్ట్రాభివృద్ధకి ఎంతో కృషి చేస్తున్నారు. ప్రజాహితం కోరుకునే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు. అనునిత్యం అభివృద్ధి సంక్షేమాన్ని ఆయన రెండు కళ్లుగా భావిస్తూ వస్తున్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నారు. అందుకు అనేక విధాల కృషి చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి పెట్టుబడులు తీసుకురావడానికి కష్టపడుతున్నారు. కంటిన్యూస్ కార్యక్రమాలున్నప్పటికి దావోస్ వెళ్తున్నారు. రాష్ట్రానికి లబ్ధి చేకూరే కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తీసుకెళ్లాలని తపన పడుతున్నారు. ప్రజలందరూ పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరేస్తుంటే సైకో నాయకులు వెనుకబడిన నాయకుల తలలు ఎగురేసే కార్యక్రమంలో ఉన్నారు. తుని నియోజకవర్గంలో లాలం బంగారయ్య అనే వ్యక్తిని అతి ఘోరంగా, కిరాతకంగా చంపారు, సైకో పాలన పోయింది. రాష్ట్రం సుభిక్షంగా ఉంది. ఇలాంటి సమయంలో ప్రజల్ని భయభ్రాంతానికి గురిచేస్తున్నారు. పల్నాడులో రెండు వర్గాల మధ్య ఉన్న గొడవని అందరిమీద రుద్ది దాన్ని శవ రాజకీయం చేశారు. వైసీపీ హయాంలో అనేకమంది బడుగు, బలహీన వర్గాలను హతమార్చారు. తోట చంద్రయ్య, అమర్ నాథ్ గౌడ్ లాంటి బడుగు బలహీన వర్గాలవారిని పొట్టన పెట్టుకున్నారు. దాదాపు 700 మందికి పైగా దళితుల్ని హత్య చేశారు. హెల్త్, వెల్త్, హ్యాపీ స్టేట్ గా ఉండాలనే లక్ష్యంతో చంద్రబాబు ముందుకు సాగుతున్నారు. జగ్గన్న ప్రభలు, గండికోట ఉత్సవాలు, ఫ్లెమింగ్ ఉత్సవాలు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకుంటుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదినం రోజున నేరాలను ప్రోత్సహించేలా వ్యవహరించారు. వైసీపీ రక్తంలో తత్వంలో ఉంది.

బలులు, రక్తాన్ని చిందించటమే వారి పని. నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి రోజున సేవా కార్యక్రమాలు, రక్తదానాలు చేశాం. పేదలకు బ్రెడ్, పాలు పంపిణీ చేశాం. హెల్త్ క్యాంప్ లు నిర్వహించాం. వైసీపీ నాయకులు ప్రజల్ని భయభ్రాంతానికి గురి చేస్తున్నారు. బడుగు, బలహీన వర్గాలను అణచివేసే కార్యక్రమం చేస్తున్నారు. ఎన్టీ రామారావు బీసీలకు గుర్తింపునిచ్చి.. రాజ్యాధికారం ఇచ్చి.. వారికి ఉన్నత స్థానాలకు తెచ్చారు. జగన్ వాటిని ఓర్వలేక వారిని హతమార్చాలని, వారిని మానసికంగా కృంగదీయాలని చూస్తున్నారు. గత ప్రభుత్వాలు చేసిన కార్యక్రమం అలాంటివే. 34 శాతం రిజర్వేషన్లు తగ్గించారు. దీంతో 16,800 ప్రజా ప్రతినిధులు తమ హోదాను పోగొట్టుకున్నారు. సబ్ ప్లాన్ నిధులు తొలగించారు. లోన్లు తీసేశారు. వెనుకబడిన వర్గాలు పైకి రాకూడదనేదే జగన్ లో కసితత్వం, సైకో తత్వం ఉంది. సాక్షిలో అన్నీ తప్పుడు తడకలే. సోషల్ మీడియాలో కూడా తప్పుడు తడకలే. వైసీపీ నాయకులు హత్యలు, హత్యలను ప్రేరేపించిన వారే. అసంఘటిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మహిళలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం ఊరుకోదు. బంగారయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది. బడుగు, బలహీనవర్గాలు, దళితులు, ఈ ప్రభుత్వ హయాంలో బాగుపడ్డారు. తప్పు చేసినవాడు తప్పకుండా శిక్షార్హుడౌతాడు. బంగారయ్యది సైకో నాయకులు ప్రేరేపించిన హత్య. కష్టపడి పైకి వస్తున్న సామాన్య మానవుల అభివృద్ధిని జీర్ణించుకోలేక కుట్ర తో హత్య చేశారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# ఆరోగ్యశాఖలోనూ 'అవేర్' సేవలు

మొదటిపేజీ తరువాయి

మాతాశిశు ఆరోగ్యం, సీజేరియన్లు, టీకాలు వేయించుకునే శిశువులు తదితర వివరాలను గ్రామ, సచివాలయాల వారీగా వివరాలు సిద్ధం చేస్తున్నారు. సైక్లోన్ సమయంలో సదరు ప్రాంతాల్లోని హైరిస్క్ గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవేర్ బాగా ఉపయోగపడుతుందని మంత్రి సత్యకుమార్ వివరించారు.ఇతర శాఖలతో అనుసంధానంఆర్టీజీఎస్ ఆధ్వర్యంలో నడిచే అవేర్ ప్లాటుఫాం వేదికగా వ్యవసాయ, మత్స్య శాఖలు, పర్యావరణం కాలుష్యం, వాటర్ అండ్ రిజర్వాయర్ మేనేజుమెంటు, శాటిలైటు డేటా బేస్డ్ మానిటరింగ్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇతర శాఖలతో అనుసంధానం చేశారు.

# సింగిల్ విండో ఈశ్వరయ్య దివ్యాంగులకు నిత్యవసరాల వితరణ

## దివ్యాంగుల జీవితాలకు సంపూర్ణ భవిత: మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి,పులివెందుల

ప్రముఖ వైఎస్ఆర్సిపి సీనియర్ నేత సింగిల్ విండో ఈశ్వరయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ వరప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళితో కలిసి ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు సమకూర్చిన నిత్యవసర సరుకులను 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారుమాట్లాడుతూ పులివెందుల మండలం వెంకటాపురం గ్రామంలో పేద కురుబ కుటుంబంలో జన్మించి, ఎంతోకష్టపడి, శ్రమకోర్చి, స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదిగి, సేవాతత్పరతతో తానుసంపాదించిన దాంట్లో కొంత మొత్తాన్ని అనాథలు, నిరుపేదలు, వికలాంగులకు ప్రతి ఏటా సమాజసేవా కార్యక్రమాలు చేపడుతు న్న ఈశ్వరయ్య నిండు నూరేళ్లు, ఆయురారోగ్యా లతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కార్యదర్శి సునీల్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, ధర్మవరం వికలాంగుల సంఘం నాయకులు ఆంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు,పశ్చిమగోదావరి 4

సోమవారం 19 ,జనవరి 2026

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

**ప్రజా భూమి కుకునూరు**



మండల కేంద్రమైన కుక్కునూరులో టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 30 వర్ధంతి వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా స్థానిక మెయిన్ సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి రామాలయం సెంటర్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ దిమ్మ వద్ద తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీ రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ములిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ టి రామారావు తెలుగువారికి మరపురాని సేవలు అందించి ప్రజాసేవలో ఉన్నత స్థాయికి చేరుకుని స్థిరస్థాయిగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పాత టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి

**ప్రజాభూమి ప్రతినిధి, కామవరపుకోట**



ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి తెలుగుదేశం పార్టీ వ్యస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి ఈరోజు కామవరపుకోట పట్టణ పరిధిలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పలువురు ఎన్టీఆర్ చేసిన సేవలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్ బాబు,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ కోనేరు మోహన్ కృష్ణా, జనరల్ శక్రటరీ బిరుదుగడ్డ రాజేష్ క్లస్టర్ ఇంచార్జ్ డాన్ దివాకర్ బొబ్బిలి,మండలం ఉపాధ్యక్షులు నూతి రాటాలు,జనరల్ శక్రటరీ గోరీక సతీష్ కొయగూర వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలలో పాల్గొన్న...శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



పేద ప్రజల హృదయాలలో నిరంతరంగా నిలిచే మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దేవుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం పోలవరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం అందించిన సామాజిక ఉద్యమ నిర్మాత నందమూరి తారక రామారావు అన్నారు. సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి నిజాయితీపరులైన నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందని ఆమె అన్నారు. అలాగేతెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని ఆమె కొనియాడారు. ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆమె అన్నారు. అదేవిధంగా, ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి కార్యకర్తలు ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ టీడీపీ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, సొసైటీ ప్రెసిడెంట్ పూడి వెంకటరావు, పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, పూడి సత్యనారాయణ, ధర్మేంద్ర, దేవస్థాన కమిటీ మెంబర్ దోకల నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పతివాడ శ్రీను, సొసైటీ డైరెక్టర్ మొగల్ తుత్తి నాగేంద్ర , రొంగల సుబ్బారావు, రొంగల అప్పారావు, దోకల సింహాచలం, వలవల శ్రీనివాసు, వలవల సత్యనారాయణ, లంక నాగయ్య, మజ్జి ఆది విష్ణు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపడులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.

**ప్రజాభూమి ప్రతినిధి ,వేలేరుపాడు.**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ను, భూదేవిపేటలో నీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద, నాయకులు, కార్యకర్తలు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు చేసినటువంటి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, శాఖమూరి సంజీవులు,కొమ్మన వెంకటేశ్వరరావు, పసుపులేటి లక్ష్మయ్య,సూపాటి శ్రీరాములు, గొంది నాగేశ్వరరావు, కరటం రాంబాబు, కురుమెళ్ళ సుధాకర్,కోటిపల్లి ముత్యాలరావు, చావ్వ శ్రీను, రాజులు, కరటూరి రాధాకృష్ణ, ఆకుల దొరబాబు,సలీం,కుకునూరు సత్తిబాబు, రాంబాబు, అమరవరపు వెంకన్న, గోపు పెంటారావు,లక్ష్మణరావు, బేతి శ్రీను, కురుమెళ్ళ కృష్ణ, శ్రీను, అనిల్, రామారావు , బదిగంట్ల వెంకటేశ్వరరావు, చిట్టిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామం లో దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి ఏ ఎం సి చైర్మన్ కోడి విజయభాస్కర్, మాజీ ఎఎంసి చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ రణిగి కుమార్, కలిదిండి రామచంద్ర రాజు, అంగర వీరభద్ర కుమార్( చిన్న), నరసింహ రాజు, ఎల్లపు లోకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మౌని అమావాస్య సందర్భంగా పరమేశ్వరుడికి విశేష పూజలు

**ప్రజా భూమి ప్రతినిధి -- ఆగిరిపల్లి :**



ఆగిరిపల్లి శ్రీ శోభనాచల స్వామి గుట్టపై గల స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామివారి ఆలయంలో పుష్యమాసం మౌని అమావాస్య సందర్భంగా ఆదివారం ఉదయం మహన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలాభిషేకం, స్నపన, విశేష అలంకరణ, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి వంటి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వరాహ పుష్కరిణి సమీపంలోని స్వయంభు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో లలిత సహస్రనామ పారాయణం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి నిర్వహించినట్లు ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసాచార్య నీరజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం చేశారని ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారని ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు. అదేవిధంగా వరాహ పుష్కరిణి సమీపంలోని ముక్తేశ్వర స్వామి సన్నిధిలో కూడా మౌని అమావాస్య సందర్భంగా పరమేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, శతనామావళి నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వెల్లడించారు.

## ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా విగ్రహావిష్కరణ

**ప్రజాభూమి కుకునూరు**



కుక్కునూరు మండలం కివ్వాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పాల సాంబశివరావు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముందగా కొబ్బరికాయలు కొట్టి అనంతరం మారేడుబాక ఎంపీటీసీ ముప్పాల శ్రీదేవి పార్టీ జెండాను ఆవిష్కరించారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాడి భూషణం మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాంబశివరావు విగ్రహదాత చిలకాల కృష్ణార్జునరావు చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుకునూరు మండల తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి వెంకట రామారావు తెలుగు మహిళా అధ్యక్షురాలు వనమా భాగ్యలక్ష్మి ఐ టిడిపి అధ్యక్షులు మురళీమోహన్ చీ రపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కుండ సత్యనారాయణ యువక గ్రామ కమిటీ అధ్యక్షులు పోకల హరిబాబు చీరవల్లి ఉప సర్పంచ్ సెనగ వెంకటేష్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతంగా నిర్వహించారు

## ఎన్టీఆర్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఘన నివాళి.

**– ఎన్టీఆర్ లాంటి వ్యక్తి యుగానికొక్కడే పుడతాడు – ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

**ప్రజాభూమి ఏలూరు జిల్లా.**



మహానటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక "ఎన్టీఆర్" అన్నారు. ఎన్టీఆర్ అంటేనే ఒక సంచలనం అని, సినిమాల్లో రాముడు అన్నా, కృష్ణుడు అన్నా ఆయనేనని, ప్రపంచ చలనచిత్ర చరిత్రలోనే ఏ నటుడు చేయనన్ని గొప్ప గొప్ప పాత్రలను పోషించిన మహానటుడు ఎన్టీ రామారావు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీ పెట్టి కేవలం 9 నెలల్లో ఘనవిజయం సాధించి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చరిత్ర సృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.తెలుగువాడిగా పుట్టి, దేశ రాజకీయాలనే మలుపుతిప్పిన గొప్ప నేత ఎన్టీఆర్ అన్నారు. ఈరోజు బీసీ కులాలకు చెందిన తన వంటి ఎంతోమంది రాజకీయాల్లోకి రాగలిగామంటే ఆనాడు అన్న ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలే కారణం అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా, పేదల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్న ఎంపీ , ఎన్టీఆర్ ఆశీస్సులతో, ప్రజల దీవెనలతో రాష్ట్రంలో మరో 20-30 ఏళ్ళు తెలుగుదేశం కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ లాంటి మహా మనీషి యుగానికి ఒక్కడే పుడతాడన్న ఎంపీ, త్వరలోనే రాజధాని అమరావతిలో ఎన్టీఆర్ భారీ విగ్రహం, స్మృతివనం ప్రాజెక్టు కార్యరూపం దాల్చబోతోందన్నారు.

## ఆంధ్రులందరిలో రాజకీయ చైతన్యం రగిలించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

**ఏలూరు జిల్లా అధ్యక్షులు బడేటి చంటి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**ప్రజాభూమి ఏలూరు**



.తెలుగునాట తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆంధ్రులందరిలో రాజకీయ చైతన్యాన్ని రగిలించిన మహోన్నత వ్యక్తి దివంగత నందమూరి తారక రామారావు అని, ఆయన కీర్తి చిరస్థాయిగా నిలిచే ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కొనియాడారు.టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి అధ్యక్షతన పలు సేవా కార్యక్రమాలకు నాందిపలికారు. ఈ కార్యక్రమాల్లో బడేటి చంటితో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, మాజీ మంత్రి మాగంటి బాబులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి భారీ గజమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్? మాట్లాడుతూ ఎన్టీఆర్? అంటేనే ఒక ప్రభంజనమని కీర్తించారు. టిడిపిని స్థాపించీ, ప్రజలందరిలో రాజకీయ చైతన్యానికి కారకులయ్యారంటూ చింతమనేని కొనియాడారు. ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ సుపరిపాలనకు నాందిపలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు బాటలో తామంతా నడవడం గర్వంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్? పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, పార్టీ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గూడవల్లి వాసు, పార్టీ అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, నాయకులు బెల్లపుకొండ కిషోర్, ఆల్ ఇండియా బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిబిజి తిలక్?,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జిలు,డివిజన్ ఇన్చార్జులు,ఎన్టీఆర్ అభిమానులు, వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కామవరపుకోట మండలంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి

**-- కొత్తూరు ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూటమి నేతల ఘన నివాళి**

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**



కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు జాతి గర్వకారణం స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని కొత్తూరు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు.మండల టిడిపి అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంట మురళి రామకృష్ణ, మండలంలోని ప్రధాన నాయకులు కూటమి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండలంలోని అన్ని పంచాయతీల నుంచి తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్.టి.ఆర్‌కు ఘన నివాళి

**ప్రజాభూమి ప్రతినిధి -- నూజివీడు**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నూజివీడు పట్టణంలోని పోతిరెడ్డిపాడు సెంటర్?లో ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పూలదండలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా టిడిపిని స్థాపించి తక్కువ కాలంలోనే అధికారంలోకి వచ్చి సంక్షేమ పాలన అందించిన దూరదృష్టి గల నాయకుడు ఎన్.టి.ఆర్ అని కొనియాడారు. రెండు రూపాయల బియ్యం పథకం, స్త్రీలకు ఆస్తి హక్కు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించడం వంటి చారిత్రక నిర్ణయాలతో ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.అనంతరం మంత్రి నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. తరువాత కొత్తూరు తండాలో దుప్పట్లు అందజేసి మానవతా సేవలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సిహెచ్ దుర్గాప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పి. సత్యనారాయణ, ఎం. జగదీష్, వై. కిషోర్ తదితరులు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదండరామాలయం 13వ వార్షికోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి**



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామం విజయవాడ రోడ్డులో గల శ్రీ అభయ కోదండరామస్వామి ఆలయంలో మంగళవారం 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, పంచగవ్య ఆరాధన అనంతరం హనుమత్, సీత, లక్ష్మణ సమేత కోదండరామస్వామివారికి అభిషేకం జరుగుతుంది. ఉదయం 9 గంటల నుండి అగ్ని ప్రతిష్టాపనతో సర్వదేవతా హోమం, రామనామ తారక మంత్ర హోమం, పూర్ణాహుతి నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, నీరాజనం, మంత్రపుష్పాలు అనంతరం తీర్థప్రసాదం వినియోగం చేయబడునని ఆలయ కమిటీ తెలిపింది.

## రాజకీయ సంస్కర్త ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

**ప్రజాభూమి ప్రతినిధి -- ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండలంలోని తోటపల్లి, తాడేపల్లి చొప్పరి మెట్ల గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1982లో పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేతగా ఎన్టీఆర్?ను స్మరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించిన సామాజిక న్యాయ సాధకుడని కొనియాడుతూ ఆయనకు భారతరత్న ప్రదానం చేయాలని డిమాండ్ చేశారు.తోటపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆరేపల్లి శ్రీనివాసరావు, పరిమి శోభనాద్రి, మండవ ప్రసాద్, బెజవాడ ప్రసాద్, ఆరేపల్లి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి చొప్పరి మెట్ల గ్రామంలో గ్రామ టిడిపి ఉపాధ్యక్షుడు కారుకొండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సాగునీటి సంఘం డైరెక్టర్ గంప వెంకటేశ్వరరావు, రామినేని మురళి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో వైద్య సాయం అందిస్తున్న చంద్రబాబు

**- మంత్రి రామానాయుడు.**

**133 మందికి 60 లక్షలు సీఎంఆరఎవతీతీచఫ్ చెక్కులు అందజేత.**

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**



పాలకొల్లు నియోజకవర్గం లో పేద,మధ్యతరగతి వర్గాలకు చెందిన 133 మందికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 60 లక్షల చెక్కులను కూటమి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు అందజేశారు.పాలకొల్లులో ఆదివారం సాయంత్రం ఆయన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవత్వంతో పేద వర్గాల వైద్య ఖర్చులను భరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరు మరో 10 మందికి మంచిని చెప్పాలని కోరారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూపాయి కూడా సాయం అందలేదన్నారు. ఒక్క పాలకొల్లు నియోజకవర్గంలోనే 18 నెలల కూటమి ప్రభుత్వంలో పది కోట్లు వరకు సాయం అందించినట్లు మంత్రి రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

**ప్రజాభూమి ఏలూరు**



సినీ వినీలాకాశంలో యుగపురుషునిగా, రాజకీయ రణక్షేత్రంలో అజేయునిగా చిరస్థాయిగా నిలిచిపోయేంతటి ముద్రవేసిన నందమూరి తారక రామారావు అసాధ్యాలనెన్నింటినో సుసాధ్యం చేసిచూపించారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కొనియాడారు. ఏలూరు అమీనాపేటలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,మాజీ మంత్రి మాగంటి బాబులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత పార్టీ నాయకులతో కలిసి బడేటి చంటి దివంగత ఎన్టీఆర్? విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటి మాట్లాడుతూ మొక్కవోని దీక్షతో దివంగత ఎన్టీఆర్? తెలుగుదేశం పార్టీని స్థాపించీ, తెలుగువారి ఖ్యాతిని దశదిశలా వ్యాపింపచేస్తే చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ఆ వారసత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని స్పష్టం చేశారు.దానిలో భాగంగానే ఒకపక్క సూపర్? సిక్స్? సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, మరోపక్క రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం,ఇంకోవైపు రాజధాని అమరావతి నిర్మాణాలను శరవేగంగా పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు.మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్? బడుగు,బలహీనవర్గాలకు రాజకీయాలను చేరువచేసిన మహా వ్యక్తి అని,తమలాంటి వారెందరికో పరోక్షంగా రాజకీయ భిక్షను పెట్టారని ఆయన ప్రస్తుతించారు. తెలుగువారి కీర్తిపతాకాన్ని గగనతలంపై నిలిపిన ఘనత తెలుగుదేశం పార్టీ సొంతమని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.మాజీ మంత్రి మాగంటి బాబు మాట్లాడుతూ ప్రపంచస్థాయిలో మచ్చలేని నాయకుడు ఎన్టీఆర్? అని కొనియాడారు. ఇదేసమయంలో రాష్ట్రాభివృద్ధి కోసం పరిశ్రమిస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకునికి జిల్లా పార్టీ పగ్గాలు అప్పగించడం ఆహ్వానించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. ఇదేసమయంలో పార్టీ జిల్లా రథసారధి బడేటి చంటిపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు.కార్యక్రమంలో ఈడా చైర్మన్? పెద్దిబోయిన శివప్రసాద్?,ఎఎంసి చైర్మన్? మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటీ మేయర్? పప్పు ఉమామహేశ్వరరావు,కో - ఆప్షన్? సభ్యులు చోడే వెంకటరత్నం,ఎస్సెమ్మార్? పెదబాబు, పార్టీ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్? చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గూడవల్లి వాసు,పార్టీ అధికార ప్రతినిధి పూజారి నిరంజన్?, నాయకులు బెల్లపుకొండ కిషోర్?,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,క్లస్టర్ ఇంచార్జిలు,డివిజన్ ఇంచార్జిలు,వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## తరలిన సిపిఐ కార్యకర్తలు

**ప్రజాభూమి కుక్కునూరు**



ఖమ్మం పట్టణంలో ఆదివారం జరిగిన సిపిఐ శత జయంతి ఉత్సవాలకు కుక్కునూరు నుంచి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు మండల కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాహనాల్లో సుమారు 400 మంది కార్యకర్తలు తరలి వెళ్లారు అక్కడ కుక్కునూరు ఆదివాసి యువత మహిళల ఆధ్వర్యంలో చేసిన రేలా నృత్యాలు ఆకట్టుకున్నాయి తరలిన వారిలో జిల్లా సమితి సభ్యులు ఐతా సురేష్ బాబు మండల కార్యవర్గ సభ్యులు ఎం వెంకటాచారి సహాయ కార్యదర్శి కే బాబురావు ఎస్ నగేష్ వంగ రమేష్ నవీన్ ఇరమయ్య తదితరులున్నారు

## సార్లంక గ్రామంలో దాడిశెట్టి రాజా ,మురళిరాజు పర్యటన

**గిరిజన గ్రామం సార్లంక లో అగ్ని ప్రమాదం బాధితలు కుటుంబాలను పరామర్శించిన నాయకులు**

**ప్రతి నిరుపేదకు అండగా నిలుస్తున్న మురళిరాజు**



**ప్రజా భూమి ప్రతినిధి రౌతులపూడి**

రౌతులపూడి మండలం సార్లంక గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల సుమారు 34 ఇళ్లు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం జరిగింది. అగ్ని బాధిత కుటుంబాలును పరామర్శించిన కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా,ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరి ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు లు ఆదివారం పరామర్శించారు.ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకుడు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొన్నారు.కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఒక్కొక్క కుటుంబానికి 10,000 రూపాయలు 34 కుటుంబాలకి 3,40,000 రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు.ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఒక్కొక్క కుటుంబానికి 5,000 రూపాయలు వంతున 34 కుటుంబాలకి 1,70,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి తో పాటు బట్టల మురళిరాజు పంపిణీ చేశారు ఆ నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చిన అండగా ఎంఎంఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకుడు, ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్ ,మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి కుమారి ,రౌతులపూడి జడ్పీటీసీ చిన్నదివానం ,వాసిరెడ్డి భాస్కర్ బాబు వైఎసచవతీతీచర్సిపి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి రూ. 49 వేలు సహాయం చేసిన మంత్రి సుభాష్,

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి.**



తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు వ్యక్తులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 49 వేలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం విలస– కొప్పిశెట్టి వారి పాలెం కు చెందిన రాయుడు శ్రీనువాస్ గత కొంత కాలంగా కిడ్నీ, క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్నారు. తన ఆర్థిక, అనారోగ్య స్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని శ్రీనువాస్ కి రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే అమలాపురం రూరల్ మండలం వేమవరపు పాడుకు చెందిన రాయుడు పెదబాబు పుట్టుకతో దివ్యాంగుడు. ఏ పని చేయలేని నిస్సహాయ స్థితి. అయన దయనీయ పరిస్థితిని చూసి చలించిన మంత్రి సుభాష్ స్థానిక ఎస్ ఏ ఎఫ్ నాయకులతో కలిసి రూ. 24 వేలు ఆర్థిక సాయం అందించారు. మంత్రి సుభాష్ తో పాటు ఎస్ ఏ ఎఫ్ నాయకులు కూడా సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుకు రావడం పట్ల మంత్రి సుభాష్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## వేమన జయంతి సందర్భంగా యోగి వేమన విగ్రహానికి ఘన నివాళులు



**పాల్గొన్న వైఎసచవతీతీచర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**

రావులపాలెం – డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో ప్రజాకవి, సమాజ సంస్కర్త, యోగి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎసచవతీతీచర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యోగి వేమన తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. సామాన్య ప్రజల భాషలో పద్యాలు రచించి, సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలు, కుల వివక్ష, అణచివేతలను ప్రశ్నించిన ధైర్యశాలి, కవిగా వేమన నిలిచారని తెలిపారు. సమానత్వం, సత్యం, నీతి, మానవత్వం వంటి విలువలను ప్రజల జీవితాల్లో నాటేందుకు తన రచనల ద్వారా కృషి చేసిన మహనీయుడు వేమన అని పేర్కొన్నారు. ఆయన బోధనలు నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం చిర్ల జగ్గిరెడ్డి సోమసుందర్ రెడ్డి విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ గ్రూప్ అధినేత కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి, వేమన సంఘ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడరన్ హైస్కూల్ 2016 టెన్త్ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం.

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**




శ్రీమతి గోలి మంగాదేవి మోడరన్ హైస్కూల్ నందు 2016 లో టెన్త్ చదువుకున్న విద్యార్థి బృందం ఆదివారం మోడరన్ హైస్కూల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఒకరితో ఒకరు ఆత్మీయంగా ముచ్చడించు కున్నారు.వీరు చదువుకున్న క్లాస్ రూమ్ లందు కూర్చుని గత స్మృతులను గుర్తుకు తెచ్చుకుని పూర్వపు విద్యార్థుల మాదిరిగా మారిపోయారు. ప్రస్తుతం మాలో చాలామంది,విదేశాల్లో హైదరాబాద్, బెంగుళూరు తదితర మెట్రోపాలిటన్ సిటీలలో ఉద్యోగాలు చేస్తున్నట్లు వీరు పేర్కొన్నారు. మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావుతో పాటు తమకు హైస్కూల్ నందు విద్యాబుద్ధులు నేర్పిన హెడ్మాస్టర్ ఎం. చిట్టిబాబు. ఇంగ్లీష్ టీచర్ సి. హెచ్. శ్రీనివాస్, ఫిజిక్స్ టీచర్ సి.హెచ్. శివఅమ్మిరాజు, హాస్టల్ వార్డెన్ కె. శ్రీను తదితరులను విద్యార్థులు ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూశ2016 నాటి టెన్త్ బ్యాచ్ మోడరన్ విద్యాసంస్థలలో ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థిని ఆయన పేరుపేరునా పలకరించి ఆత్మీయంగా ముచ్చటించారు. బిగ్ బాస్ విజేత కళ్యాణ్ పడాల ఈ బ్యాచ్ స్టూడెంటేనని రావు రావు గుర్తు చేసుకున్నారు.ఈ బ్యాచ్ విద్యార్థులందరూ భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థాయికి చేరాలని రావు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.మోడరన్ జూనియర్ కాలేజీ అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతటి ఉన్నత స్థానానికి చేరినప్పటికీ మూలాలు మర్చిపోకుండా మోడరన్ ప్రాంగణం నందు ఆత్మీయ సమ్మేళనం పేరుతో 2016 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు అందరూ మరలా కలవడం అభినందనీయమన్నారు.ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుతో మోడరన్ విద్యాసంస్థల్లో సందడి నెలకొంది.

## తెలుగు జాతి గుండెల్లో చెరగని జ్ఞాపకం ఎన్టీఆర్

**సీనియర్ టిడిపి నాయకుడు మహిళా సత్యనారాయణ**



**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఏలేశ్వరం నగర పంచాయతీ మాజీ ఉపాధ్యక్షుడు టిడిపి నాయకుడు పైల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పైలా సత్యనారాయణ మాట్లాడుతూ నిలువెత్తు స్ఫురద్రూపం, తెలుగుజాతి గుండెల్లో చెరగని జ్ఞాపకం. వాచకం ఆయన ప్రత్యేకంఅన్నారు. తెలుగు దేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పాలనాపగ్గాలు చేపట్టి పేదప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న రాజకీయ దురంధరుడని కొనియాడారు.

## పుల్లేటికుర్రు లో ఘనంగా ఎన్టీఆర్ 31 వర్ధంతి



**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి**

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు 31 వ వర్ధంతి అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు లో ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పుల్లేటికుర్రు పంచాయతీ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి సర్పంచ్ జల్లి బాలరాజు, పాలకవర్గ సభ్యులు, ఎన్టీఆర్ అభిమాని వక్కలంక బుల్లియ్య ఎన్టీఆర్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం 15 మంది మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయగా పంచాయితీ వార్డు సభ్యులు కత్తుల బాలస్వామి స్టీల్ బిందులు బహుకరిం చారు.తొలుత సర్పంచ్ జల్లి బాలరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ నందమూరి తారక రామారావు చేసిన విశిష్ట సేవలను గుర్తు చేశారు అలాగే ఉప సర్పంచ్ వీరా రవి మాట్లాడుతూ నిరు పేదల సంక్షేమానికి అహర్నిశలు ఎన్టీ రామారావు పాటు పడ్డారని అన్నారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎన్ ఎస్ వి వర్మ మాట్లాడుతూ బుల్లియ్య పార్టీని స్థాపించిన దగ్గర నుండి నేటి వరకు ఎన్టీఆర్ కు చేసిన సేవలను వివరించారు.ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు ఆకేళ్ళ సూరిబాబు,కత్తుల బాలస్వామి ఎన్ సత్యనారాయణ వర్మ,బొట్టు బంగారం, జొన్నాదు శ్రీను,గుండా బత్తుల భాస్కరరావు, నెల్లి శ్రీను తోపాటు ఎన్టీఆర్ వీరాభిమా నులు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి సంబరాలలో ఆకట్టుకున్న డాక్టర్ అంబేద్కర్ ప్రదర్శన

**– అంబరాన్నంటిన ఆంధ్ర గోవా కోకో బీచ్ ఉత్సవాలు**

**– ఎమ్మెల్యే ఆనందరావుకు ప్రశంసలు అందించిన ప్రజలు ,**

**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి,**



ఉప్పలగుప్తం మండలం సూరసేన యానం ఆంధ్ర గోవా కోకో బీచ్ లో అమలాపురం శాసన సభ్యులు ఐతాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రతిరోజు లక్షలాదిమంది సందర్శకులు సూరసేన యానం బీచ్ ను సందర్శించి సంక్రాంతి సంబరాలలో పాల్గొని సినీ సంగీత కళాకారులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి ఆద్యంతం సంతోషంగా ఆనందంగా విహరించారు ఆంధ్ర గోవా బీచ్ ను అన్ని విధాల అభివృద్ధి పరిచి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే ఆనందరావుకి అభినందనలు తెలియ జేశారు ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలు చివరి రోజున నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి జీవిత చరిత్ర ఆధారంగా కళాకారులు నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకుల నుండి అంబరాన్నంటే ప్రశంసలు కేరింతలు సంతరించుకొని దాదాపు 30 నిమిషాల పాటు డాక్టర్ అంబేద్కర్ గారిని స్మరించుకుంటూ జై భీమ్ నినాదాలతో సభా ప్రాంగణం మారు మ్రోగిపోయింది మొత్తం సూరసేన యానం సంక్రాంతి సంబరాలలో ప్రజలకు అన్ని విధాలా హక్కులు కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా ప్రజాదారణ పొంది సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది డాక్టర్ అంబేద్కర్ ప్రదర్శన నిర్వహించిన స్వామి మీడియా వారికి ప్రశంసలు అందజేశారు ఇదే సంక్రాంతి సంబరాలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల జీవితంలో ముఖ్య ఘట్టాల ప్రదర్శనలో కూడా ప్రజలను ఆకట్టుకున్నాయి ఈ సంక్రాంతి సంబరాలకు అతిథులుగా విచ్చేసిన అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిరాజు కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యనారాయణ లు సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు స్థానిక శాసనసభ్యులు ఆధ్వర్యంలో విచ్చేసిన అతిథులను ఆంధ్ర గోవా కోకో బీచ్ నిర్వహణ కమిటీ ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు అనంతరం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే ఆనందరావుకు దుస్సాలువా కప్పి ఘనంగా సత్కరించారు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ అమలాపురం ఆర్డీవో లకు అభినంద నలు తెలియజేసి సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగించారు వచ్చే సంవత్సర సంక్రాంతి సంబరాలకు ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందించేలా అన్ని విధాల ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే ఆనందరావు ప్రకటించారు, ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ సోంబాబు దేశంశెట్టి లక్ష్మీనారాయణ బుర్ర ఈశ్వరరావు దంగేటి చిట్టిబాబు చెరుకూరి రాంబాబు ఐతాబత్తుల రాజశేఖర్ పలచోళ్ళ పద్మనాభం లంకే భీమరాజు రేవు తిరుపతిరావు ఉలిశెట్టి దొరబాబు అయితా బత్తుల అజయ్ సింగ్ పెట్ట అప్పారావు జోగి రాజా కోటిపల్లి రాజా ఉండ్రు సామ్యేల్ ముత్తబత్తుల శ్రీను అయితా బత్తుల సురేష్ మన్నే వెంకటేశ్వరరావు అయితాబత్తుల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## క్షేమంగా గమ్య స్థానాలకు చేరండి



**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్**

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

ఆహ్లాదకరంగా మరియు సంతోషంగా పండగ ముగించుకొని తిరుగు ప్రయాణ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ సూచించారు.సంక్రాంతి సంబరాలు ముగిశాయి. తూర్పుగోదావరి జిల్లా ప్రజలు తిరిగి తమ గమ్యస్థానాలకు బయలుదేరుతున్నారు. అయితే, మీ తిరుగు ప్రయాణం సంతోషంగా సాగాలని, ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రయాణీకులు పాటించాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు ఇచ్చినారు.పండగ ముగించుకొని వారి గమ్య స్థానాలకు చేరుకొనే ప్రజలు రహదారి భద్రత నియమాలను పాటిస్తూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరాలని అన్నారు.ఇది రోడ్లపై రద్దీ ఎక్కువగా ఉండే సమయం కాబట్టి వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, గమ్యాన్ని వేగంగా చేరడం కంటే గమ్యం క్షేమంగా చేరడం ముఖ్యం అని సూచించారు.వీలైనంతవరకు రాత్రిపూట ప్రయాణాలు చేయరాదన్నారు.సుదీర్ఘ దూరం ప్రయాణించే వాహనదారులు, ముఖ్యంగా రాత్రి వేళల్లో నిద్రమత్తుగా లేదా అలసటగా అనిపిస్తే వెంటనే వాహనాన్ని "బస్ బే" వంటి సురక్షితమైన చోట ఆపి విశ్రాంతి తీసుకోండి.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలి.మద్యం సేవించి గాని సెల్ ఫోన్ మాట్లాడుతూ గాని వాహనాలు నడపరాదన్నారు.బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించేవారు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, తమ విలువైన వస్తువులను, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.మీ ప్రయాణ మార్గంలో ఎక్కడైనా ఏదైనా ఇబ్బంది కలిగిన లేదా ప్రమాదం జరిగినా స్థానిక పోలీస్ స్టేషన్ లేదా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలకు లేదా డయల్ 112 కి సమాచారం అందించడం ద్వారా తూర్పుగోదావరి జిల్లా పోలీసుల తక్షణ సహాయం పొందవచ్చని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.నేషనల్ హైవే హెల్ప్ లైన్ నెంబర్ 1033 నంబర్కు కూడా సంప్రదించవచ్చు.పండుగ తెచ్చిన ఉత్సాహం ప్రయాణంలోనూ కొనసాగాలని, తొందరపాటుతో చేసే చిన్న పొరపాటు మీ కుటుంబ సభ్యులకు తీరని వేదన మిగిల్చకూడదు. అందుకే ప్రయాణంలో క్రమశిక్షణ పాటించండి అని ఎస్పీ కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు.

**ప్రజా భూమి ప్రతినిధి కూనవరం..**



మండల కేంద్రంలోని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్ నందమూరి తారకరామారావు పార్టీ ఏర్పాటు చేసి అతి కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రిగా పదవి చేపట్టడం ఎన్నో మహాత్ర కార్యక్రమాలను ఆయన నిర్వహించడం కిలో బియ్యం రెండు రూపాయల పథకం వృద్ధులకు పెన్షన్ ఇవ్వడం పంచాయతీ వ్యవస్థను తీసుకురావడం మరెన్నో మహాతర కార్యక్రమాలను చేయటంతో వారికి కీర్తి నేటికీ కూడా మనం చెప్పుకుంటున్నామని తెలుగు సంస్కృతికి అద్దం పట్టేలా పసుపు రంగును ఎన్నుకోవడం అలాగే వారి గుర్తు ఇల్లు చక్రం నాగలి పెట్టడం ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు ఉండాలని ప్రతి రైతు చల్లగా ఉండాలని నాగలి ప్రతి కాలంలోనూ ప్రతి ఒక్కరు సరదాలతో ఉండాలని ఆనాడు ఆ గుర్తుని ఏర్పాటు చేయడం జరిగింది.ఇంటి భాస్కర్ రావు గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ మెంట్ డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్డు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చెలకాని ఉమామహేశ్వరరావు మాజీ ఎంపీపీ అప్పారావు ప్రేమ్ చంద్ బండారు శివయ్య బొట్టు భాస్కర్ మడకం చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు ఎన్టీఆర్

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం**



నందమూరి తారక రామారావు రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని, పేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్ చిరస్మరణీయుడు అని, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. రేఖపల్లి జంక్షన్ వద్ద దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి ని మండల టిడిపి ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ కు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు అంటే ఒక వర్సిటీ అని జాతికి మార్గదర్శమని అటువంటి వారికి మరణం ఉండదని, తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని స్థాపించారని, 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్?ను సీఎం చేశారని గుర్తుచేశారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని నందమూరి తారక రామారావు చాటీ చెప్పారని ముఖ్యమంత్రిగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్ర్యమంలో జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు, ఎంపీటీసీ వాళ్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, సవలం రాజేంద్ర ప్రసాద్, పాయం రామారావు, కోట్ల బాలయ్య, బీరక సూర్యప్రకాష్ రావు, గొంది చంద్రయ్య, జంగాల మల్లీ కార్జునరావు, బొర్రా నర్సింహరావు, మామిడి రాజు, ముత్యాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రేఖపల్లి దళితివాడలో తెలుగుదేశం పార్టీ మండల సమావేశం

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం**



రేఖపల్లి దళితివాడలోనీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొలి సత్తిబాబు స్వగృహం వద్ద, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలవరం ఆర్ అండ్ ఆర్ సమస్యని పరిష్కరించే దిశగా ప్రజా సమస్యలపై మాట్లాడడం జరిగింది. దళితవాడ ప్రజానీకానికి వెన్నంటు అండదండలు ఉంటామని తెలుగుదేశం పార్టీ హామీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యలపై జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు ప్రధాన కార్యదర్శి పాయం రామారావు. ఉప అధ్యక్షులు వాళ్ళ వెంకటేశ్వరరెడ్డి ఎంపిటిసి. మాజీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, జంగాల మల్లికార్జున్, బొర్రా నరసింహారావు, బిసి సెల్ మండల అధ్యక్షులు కోట్ల శ్రీను, నియోజకవర్గ వాణి జీవిభాగ అధ్యక్షులు బీరక. ప్రకాష్, రేకపల్లి టిడిపి సీనియర్ నాయకులు మామిడి రాజు. రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి శవలం. రాజేంద్రప్రసాద్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాయం భాస్కర్, పిశా కమిటీ వైస్ చైర్మన్ పాయం. సుబ్బారావు, పంచాయతీ అధ్యక్షులు సోడి వెంకట రమణమూర్తి, తెలుగు నాడు టి ఎన్ టి యు సి మండల అధ్యక్షులు చీమల వెంకన్నబాబు, గోలి వికాస్, ఎస్సీ కాలనీ తెలుగుదేశం పార్టీ 47 కుటుంబాలతో సమావేశం నిర్వహించారు.

## ఏలేశ్వరం లో అధ్వానంగా పారిశుధ్యం...

**ఏలేశ్వరంలో పరిస్థితి మారేది ఎప్పుడు.....**

**పారిశుద్ధ్య కార్మికులు 24 మందే...**

**ప్రజాప్రతినిధులను అధికారులను నిలదీస్తున్న ప్రజలు....**

**అన్న వార్తకు స్పందించిన నగర పంచాయతీ అధికారులు**



**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.**

ఏలేశ్వరం పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని ప్రజా భూమి పత్రికలో వెలువడిన వార్తకు ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ సూర్య ప్రకాష్ రావు స్పందించి ఆదివారం ఉదయమే ఆ ప్రాంతంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. అంతేకాక ఆ ప్రాంతంలో పారిశుధ్య కార్మికుల చేత బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రపరిచారు. నగర పంచాయతీ పరిధిలో ఉన్న 20 వార్డులలో నెలకొన్న పారిశుధ్య సమస్యను ఎప్పటికప్పుడు పత్రిక పరంగా ప్రజా భూమి ప్రజల ముందుకు తీస్తూ వస్తున్న సంగతి విధేయతమే. ఈ నగర పంచాయతీ పరిధిలో ట్యాప్ లేకుండా మంచినీరు వృధాగా పోతున్న సంబంధిత వార్డు కౌన్సిలర్లు చోద్యం చూస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వచ్చే వేసవికాలంలో మంచినీటి కొరత ఏర్పడకుండా నగర పంచాయతీ అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేగాక లోతట్టు ప్రాంతాలలో మురికి కాలువలలో ఉన్న పూడిక తీత కార్యక్రమాన్ని కూడా సరవేగంగా పట్టాలని దీంతోపాటు వీధిలైట్లను వేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సబ్ డివిజన్ పరిధిలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్.

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**



రామచంద్రపురం డిఎస్పి రఘువీర్ సబ్ డివిజన్ లో గల ఏడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు రామచంద్రపురం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈమేరకు ఆదివారం ఈ కార్యక్రమంలో భాగంగా సబ్ డివిజన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ లను తీసుకొచ్చి వారికి కౌన్సిలింగ్ లో బాగంగా క్రమశిక్షణతో ఉండాలని, ప్రజా శాంతి కి భంగం కలిగించే ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదని చేసిన ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొంబతాయని తెలియజేశారు .రౌడీ షీటర్స్ అందరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ కౌన్సిలింగ్ లో చెప్పడం డిఎస్పీ రఘువీర్ పేర్కొన్నారు. రౌడీ షీటర్స్ అందరిని బైండోవర్ చేయడం జరిగిందని అయినా వారు ప్రజల శాంతికి భంగం కలిగించే ఏ విధమైన చర్యలు చేసిన వారితో ఆ బైండోవర్ అమౌంటు కట్టించబడుతుందని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ లోగల రామచంద్రపురం సి.ఐ మండపేట రూరల్ సిఐ,ఆయా స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయంలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**




ఆత్రేయపురం – కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు శుక్రవారం సమగ్రంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో క్యూ లైన్ల నిర్వహణ, అన్నదానం కేంద్రంలో ఏర్పాట్లు, వాటర్ ప్లాంట్ నిర్వహణతో పాటు ఇతర మౌలిక వసతుల పనితీరును ఆయన పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన, ప్రసాద పంపిణీ ప్రక్రియలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో అదనపు ఏర్పాట్లు చేయాలని, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. భక్తుల సంతృప్తే లక్ష్యంగా అన్ని విభాగాలు సమర్థవంతంగా పని చేయాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు.

## ఉద్యోగ మేళాలో 25 మంది ఎంపిక.

రామచంద్రపుర, ప్రజాభూమి ప్రతినిధి.




రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా 18వ తేదీ ఆదివారం నిర్వహించిన 33వ జాబ్ మేళాలో 25 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. ఈమేరకు ఆదివారం ఉపాధి కార్యాలయంలో రేడియంట్ టెక్నాలజీస్ కు 9 మంది, జెన్ టెక్నాలజీస్ కంపెనీ కు 13 మంది, జెన్పాక్ట్ కు ప్రాథమికంగా ముగ్గురు ఎంపికైనట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 60 పాల్గొన్న ఇంటర్వ్యూలో ఆయా కంపెనీలు ప్రతినిదులు 25 మంది అభ్యర్థులు ఎంపిక చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధి కోఆర్డినేటర్ రామ్ కుమార్, తదితరులు పాల్గొనగా ఎంపికైన వారంతా నిర్వాహకులకు ఈసంధర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

## 2026--27 విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ జనవరి 20 నుంచి నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

2026--27 ఆర్థిక సంవత్సరానికి అమలు చేయనున్న విద్యుత్ చార్జీల (టారిఫ్)పై ప్రజాభిప్రాయాలను తెలుసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తూర్పుగోదావరి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కే. తిలక్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థలు సమర్పించిన టారిఫ్ పిటిషన్లపై విద్యుత్ వినియోగదారులు, రైతులు, పరిశ్రమలు, వ్యాపారులు, వినియోగదారుల సంఘాల అభిప్రాయాలు సేకరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు గోదావరి గట్టు వద్ద ఉన్న సర్కిల్ కార్యాలయం, నిడదవోలు, రాజమండ్రి డివిజన్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని పేర్కొన్నారు.ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జనవరి 20న తిరుపతిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జనవరి 22, 23 తేదీల్లో విజయవాడలో, జనవరి 27న కర్నూలులో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఆన్?లైన్?లో చూడవచ్చని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు వ్యక్తం చేయదలచుకున్న వారు ముందస్తుగా సంబంధిత సర్కిల్, నిడదవోలు, రాజమండ్రి డివిజన్ కార్యాలయాలను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తిలక్ కుమార్ సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని సూపెరింటెండింగ్ ఇంజనీర్ కోరారు.

## మహిళ అభ్యున్నతి ఎన్టీఆర్ తోనే సాధ్యమైంది

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



మండలంలో అన్నదేవరపేట యువగళం అధ్వర్యంలో ఎన్టీఆర్ వర్దంతి చేపట్టారు. సామాన్యుడిగా మొదలై, అసామాన్యుడిగా ఎదిగిన శకపురుషుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లు అన్న నినాదంతో పేదల సంక్షేమం, మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు తపించిన వ్యక్తి అని యువగళం నాయకులు పేర్కొన్నారు.

## పేదల పక్షపాతి ఎన్టీ రామారావు

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



పేద మధ్య తరగతి ప్రజలకు సంక్షేమం అందించడంలో ఎన్టీఆర్ ప్రధాన పాత్ర పోషించారని తాడిపూడి సొసైటీ అధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు నామా కొండబాబు తెలిపారు. తాడిపూడిలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా నామా కొండబాబు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాడిపూడి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు మన అన్న ఎన్టీఆర్ : డాక్టర్ చప్పిడి.

రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.



తెలుగు వెలుగు మన అన్న ఎన్టీఆర్ అని పేద ప్రజల గుండెచప్పుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక రూరల్ పార్టీ కార్యాలయంలో దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా భావించి పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి కాగలిగారని ఆనాడు రాముడిగా కృష్ణుడిగా భగవంతుడు అంటే నందమూరి తారకరామారావు రూపంలోనే చూసిన ప్రజలు ఎప్పుడూ ఆయన్ని దైవంగా ఆరాధించేవారురని పేర్కొన్నారు కంచి పీఠాధిపతి ఈయనకు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ అనే బిరుదులు కూడా ప్రధానం చేయడం జరిగిందని గుర్తు చేశారు. పేదవాడికి పట్టెడన్నం గూడు శ్రామికుల శ్రేయస్సు రైతు శ్రేయస్సు సమాజ శ్రేయస్సు ధ్యేయంగా ముందుకు వెళ్లి ఆయన పరిపాలన తెలుగుజాతి కీర్తి దశదిశల వ్యాపింప చేసిన మహానుభావుడని డాక్టర్ చప్పిడి పేర్కొన్నారు .ఈ సందర్భంగా రమణయ్యపేట ఆదర్శ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం చేసారు. అదే బాటలో పార్టీని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి చంద్రబాబు నాయుడు , పవన్, లోకేష్ మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నందుకు వారికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవ్ వెంకటేశ్వరరావు కోన వెంకటలక్ష్మి బాబి శ్రీరామ్ నాగమణి భవాని అను కొప్పిశెట్టి నాగబాబు పిల్లి శ్రీధర్ తదితరులు పాల్గొని ఘనమైన నివాళి అన్న నందమూరి తారక రామారావుకి ఇచ్చారు.

## ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన జనసేన నాయకులు

మామిడికుదురు, ప్రజాభూమి ప్రతినిధి.



మామిడికుదురు మండలం మామిడుగురు గ్రామంలో మాజీ సీఎం నందమూరి తారకరామారావు 30 వర్ధంతిని వ్ర ర న్క రి ం చ ు క ు ని మామిడికుదురుకు చెందిన జనసేన నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో జనసేన నాయకులు రుద్ర శ్రీనివాస్, జనసేన మామిడికుదురు గ్రామ శాఖ అధ్యక్షులు ఇంటి మహేంద్రా, నగరం పి. ఏ. సి. ఎస్. డైరెక్టర్ మట్ట సత్తిబాబు, ఈతకోట రమణ, కటకంశెట్టి రామకృష్ణ ప్రసాద్, తుమ్మిడి సత్తిబాబు మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అధ్వర్యంలో ప్రజా దర్బార్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు.




కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్?కు నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ సమస్యలు, ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.బాధితులు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో అందజేయగా, ఆమె ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి అధిక శాతం సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.తక్షణ పరిష్కారం సాధ్యం కాని కొన్ని సమస్యల విషయంలో కూడా ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని వారికీ ఆమె హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా స్పష్టం చేశారు.

## పెద్ద శంకర్ల పూడిలో ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి.

**అతిథిగా పాల్గొన్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీని స్థాపించి, స్థాపించిన అనతి కాలంలోనే అధికారం చేపట్టి పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన విశ్వవిఖ్యాత నవరస నటనా సార్వభౌముడు, తెలుగువారి ఖ్యాతిని దశదిశలా వ్యాపింప జేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ మాట్లాడుతూ నిరుపేదలకు ఒక్క రూపాయకే కిలో బియ్యం అందించిన ఘనత ఆయనకే చెందుతుందని అన్నారు. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడనీ, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు ఉచితంగా విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సార్లంక అగ్ని బాధిత కుటుంబాలకు అండగా వైయస్సార్ పార్టీ.

ప్రజా భూమి ప్రతినిధి రౌతులపూడి



కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం గిరిజన గ్రామమైన సార్లంక అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచేందుకు ప్రతిపాడు,తుని నియోజక వర్గాల నుండి వేలాదిమంది వైసిపి కార్యకర్తలు నాయకులు ఆదివారం సార్లంకకు తరలి వెళ్లారు. ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు అలాగే తుని నియోజకవర్గం నుండి వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ముందుగా తుని నియోజకవర్గమైన తేటగుంట సెంటర్ కు చేరుకున్న వారి ఇరువురి నేతలు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశమయ్యారు.దీంతో ఆ ప్రాంతమంతా ఒకసారిగా పండగ వాతావరణం నెలకొంది. వైసిపి నాయకులు ముద్రగడ గిరిబాబు దాడిశెట్టి రాజాలు వెంట సార్లంక ఏజెన్సీ గ్రామానికి వెళుతున్న పార్టీ శ్రేణుల్లో ఇప్పటి నుండే ఎన్నికల సందడి నెలకొన్నట్లు జోష్ కనిపించింది. తమ అభిమాన నాయకులతో ఫోటోలు దిగేందుకు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు పోటీపడ్డారు. తేటగుంట నుండి అగ్ని ప్రమాద బాధితులను ఆదుకునేందుకు బయలుదేరిన వైయస్సార్ పార్టీ కాన్వాయ్ ని చూసి ప్రతి ఒక్కరు వారి యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## వాహనదారులకు అవగాహన కల్పించిన ఎస్సై రామకృష్ణ.

ప్రజాభూమి ప్రతినిధి కూనవరం..




మండలంలోని మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ వాహనదారులకు సరైన పత్రాలు మద్యం తాగకుండా బండిని నడపడం తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని అలాగే ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని అలాగే వాహనాల తనిఖీలు విహారయాత్రకు పేరంటాల పెళ్లి పాపికొండలు వచ్చిన వాహనాలకు క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది అలాగే వారి కి కూడా అవగాహన కల్పించడం జరిగింది కావున ప్రతి ఒక్కరు వాహన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేకపోతే ప్రమాదాలు జరిగినప్పుడు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని వాహనదారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపాక గ్రామంలోని కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల తెల్లం సీతమ్మ ఇల్లు పూర్తిగా దగ్ధం

**ఆ కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం బృందం డిమాండ్**

ప్రజాభూమి ప్రతినిధి కూనవరం ..



మండలం లోని రేపాక గ్రామంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల తెల్లం సీతమ్మ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది, ఆ కుటుంబానికి భారీ ఆస్తి నష్టం సుమారు ఐదు లక్షల వరకు నష్టం జరిగిందని బాధితురాలు ఆవేదన వ్యక్తపరిచారు. తను ఒంటి మీద బట్టలు తప్ప ఏ వస్తువు కూడా బయటికి తీ న ు క ు రా లే క పో య ా ను గ్రామస్తులు అప్పటికి ఫైర్ ఇంజన్ అధికారులకు సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించారు ఈ లోపు జరగారాని తీవ్ర నష్టం జరిగిపోయింది. అదేవిధంగా అగ్ని బాధితుల కుటుంబాన్ని సిపిఎం బృందం పరామర్శించి కొంతమంది దాతల సహకారంతో తక్షణమే కావలసిన వస్తువులు వంట సామాన్లు బట్టలు బియ్యం గిన్నెలు చాపలు మొదలగు సామాగ్రిని తక్షణ సహాయం కింద అందజేశారు. తదనంతరం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ అగ్నికి ఆహుతి అయిన కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే హార్దిక సహాయాన్ని అందించాలని అలాగే పక్క నివాస ఇల్లు మంజూరు చేసి తక్షణమే నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా స్వచ్ఛంద సంస్థల వారు తోచిన సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ మడకం నాగమణి ఎంపిటిసి ధర్ముల అమ్మాజీ మండల కార్యదర్శి బాబు బోర్రయ్య మండల నాయకులు పాయం సత్యనారాయణ మడెం బాబురావ్ కాపు రాము తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో'బల్లల పండుగ'

**బల్లల పండుగ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్**

**స్థానిక సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది**

**పర్యాటక కేంద్రంగా రాజమహేంద్రవరం అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ**

రాజమహేంద్రవరం ప్రజా భూమి ప్రతినిధి



చారిత్రక రాజమహేంద్రవరంలోని శేషయ్య మెట్ట రజక కళ్యాణ మండపం నందు రజక సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన 'బల్లల పండుగ' మహోత్సవంలో రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో ఆయన గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానికులతో కలిసి ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటేనే కళలు, సంస్కృతి, ఆత్మీయతలకు నిలయమని కొనియాడారు. "తరతరాలుగా వస్తున్న 'బల్లల పండుగ' వంటి వినూత్న సంప్రదాయాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయి. వృత్తిధర్మాన్ని కాపాడుకుంటూనే ఇలాంటి స్థానిక ఉత్సవాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని ఆయన పేర్కొన్నారు. రజకులు ఆర్థికంగా నిలదొక్కుకొని మరింత ఉన్నతస్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. అధునాతన సౌకర్యాలతో ధోబీఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు.సాంస్కృతిక నగరమైన రాజమహేంద్రవరాన్ని పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. గోదావరి తీర ప్రాంతాన్ని,ఇలాంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.అంతకుముందు శేషయ్య మెట్ట ప్రాంత ప్రజలు మంత్రి దుర్గేష్ కి ఘనస్వాగతం పలికారు. ఈ పండుగలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్థానిక ప్రజలతో ముచ్చటించిన మంత్రి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు ఆదేశం

**గోదావరి పుష్కరాల నాటికి నియోజకవర్గంలో గతుకులు లేని రహదారులే లక్ష్యం**

**లిప్రయాణికుల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వెల్లడి**

**మంత్రి కందుల దుర్గేష్**

నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి



నిడదవోలు నియోజకవర్గంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన కానూరు – ఉసులుమర్రు ఆర్ అండ్ బీ ప్రధాన రహదారి పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రహదారి నిర్మాణంలో పాటించిన నాణ్యతా ప్రమాణాలను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. పనుల నాణ్యత బాగుందని సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మిగిలిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఈ రహదారిని త్వరితగతిన పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పరిశీలనలో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ అటుగా వెళ్తున్న ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధికి, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "రానున్న పుష్కరాలు నాటికి నియోజకవర్గంలో గతుకుల్లేని రోడ్లు ఉండాలన్నదే మా సంకల్పం. ప్రతి రహదారిని పూర్తిస్థాయిలో ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. ప్రస్తుతం ఉసులుమర్రు నుండి పెరవలికి వెళ్లే ప్రధాన రహదారి పనులు టెండర్ ప్రక్రియ దశలో ఉన్నాయి. అతి త్వరలోనే ఆ పనులను కూడా ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ చేతుల మీదుగా రక్తదాన శిబిరం ప్రారంభం.

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.



మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, మన బాధ్యత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం రూరల్ మాలపాడు గ్రామంలో ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయమే ఎన్?టీఆర్ రాజకీయ తత్వమని పేర్కొన్నారు. అటువంటి మహానాయకుడి స్మృతిలో రక్తదాన శిబిరం నిర్వహించడం ప్రజా సేవకు సార్థక రూపమని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలు కాగలమని మంత్రి పేర్కొన్నారు. ఇది సమాజానికి అంకితభావంతో చేసే అత్యున్నత మానవీయ కార్యక్రమం అని మంత్రి కొనియాడారు. రక్తదానం వల్ల అత్యవసర వైద్య అవసరాలు తీరడమే కాకుండా, దాత ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని, ముఖ్యంగా ప్రమాదాలు, ప్రసూతి సమస్యలు, శస్త్రచికిత్సలు వంటి సంక్షోభ సందర్భాల్లో రక్తదానం ప్రాణాధార మవుతుందని మంత్రి అన్నారు. యువత, పార్టీ శ్రేణులు, సామాజిక కార్యకర్తలు విస్తృతంగా రక్తదానానికి ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు.ఎన్?టీఆర్ బాటలో ప్రజల కోసం పనిచేయడమే నిజమైన రాజకీయ సేవ అని స్పష్టం చేశారు. రక్తదానం చేసిన ప్రతి దాత రాజకీయంగా కాకుండా మానవీయంగా సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని రక్తదానం చేసి ఎన్టీఆర్కు ఘన నివాళులు అర్పించారు.

**క్రికెట ఆడి సందడి చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్**

నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొద్దిసేపు క్రికెట్ ఆడి అలరించారు. మాలపాడు గ్రామంలో అంబేద్కర్ మెమోరియల్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రికెట్ కిట్స్, స్పోర్ట్స్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందించిన మంత్రి వారితో కొద్దిసేపు క్రికెట్ ఆడి యువకులను ఉ త్సా వ ా వ రి చా ర ు. యువతతో మంత్రి క్రికెట్ ఆడటం పట్ల పలువురు ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గారా అజయ్ కుమార్, కాశీ నరేంద్ర, అంబేద్కర్ మెమోరియల్ క్రికెట్ యూత్, మాలపాడు గ్రామ పెద్దలు తదితరులు



పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసంశెట్టి సత్యం, నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, నాటక అకాడమీ చైర్మన్ పెంకె అన్నపూర్ణ, మేడిశెట్టి సూర్యనారాయణ, కవల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 7
సోమవారం 19 జనవరి 2025

# పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీఆర్= మేకల తిరుమలరెడ్డి

## రామచంద్రపురంలో ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి - పేదలకు అన్నదాన కార్యక్రమం.





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. ఆదివారం ఆర్ సి పురం లో ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని లు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల ప్రజల సంక్షేమం, నిరుద్యోగ యువతకి ఉపాధి, మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ చౌదరి, కే అర్జున్ నాయుడు, సి వెంకట ప్రసాద్, కే గిరిధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, చెరుకూరి రవికుమార్, గోపీనాథ్ రెడ్డి, బాదురు కోటీశ్వర్ రెడ్డి, మహిళ నాయకురాలు సుగుణమ్మ, దిలీప్, కోరా హరిప్రసాద్, లెక్కల మహేష్ నాయుడు, లెక్కల సురేంద్ర నాయుడు, బాబయ్య, గజ్జల మహేష్ రాయల్, పంతల వెంకటేష్ నాయుడు, హరి ప్రసాద్, మునెయ్య, బండి లీలా ప్రకాశ్ రెడ్డి, రాజశేఖర్ నాయుడు, భక్తవత్సలం నాయుడు, సోమశేఖర్ నాయుడు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# శ్రీ సొరకాయల తాత స్వామి ఆలయంలో వేడుకగా అమావాస్య పూజలు



ప్రజా భూమి ప్రతినిధి -నారాయణవనం

మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ఆవదూత శ్రీ సొరకాల తాత స్వామి ఆలయంలో ఆదివారం అమావాస్య పూజలు వేడుక నిర్వహించారు. ఉదయం నిత్య పూజా కార్యక్రమాల అనంతరం శ్రీ సొరకాయ స్వామివారికి పాలు పెరుగు నెయ్యి సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం వివిధ పుష్పాలతో సూ మనహారంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.భక్తులు తమిళనాడు, ఆంధ్ర వివిధ ప్రాంతాలతో పాటు వచ్చి స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు, అర్చకులు శరవణ, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



ప్రజా భూమి ఆర్ సి నాయుడుపేట:-

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఘన నివాళులు అర్పించారు.నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్,కట్టా వెంకటరమణారెడ్డి,గున్నం మధుసూదన రెడ్డి,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పసల గంగా ప్రసాద్, జివిఆర్ నాయుడు,అవధానం సుధీర్,కరీం భాయ్ చెంచయ్య,పోట్లపూడి రాజేష్,నిత్య కృష్ణారెడ్డి,వినుకొండ ధనుంజయ, జువ్వలపాటి మస్తాన్,మల్లికార్జున్ రెడ్డి, ఆబోతుల బాబు,వెంకటేశ్వర్లు, తెలుగు మహిళా నాయకులు చెందేటి సుజాత,తుపాకుల కన్నెమ్మ,హైమావతి, సంపూర్ణమ్మ,చిట్టేటి రేవతి లు పాల్గొని ఎన్టీఆర్ కు నివాళులు అర్పించారు.

# తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన స్విమ్స్ డైరెక్టర్



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆవరణలోని నందమూరి తారకరామారావు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారని స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేసారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ..జనవరి 18వ తేదీన నందమూరి తారక రామారావు వర్ధంతిని జరుపుకుంటామని ఇది ఆయన 30వ వర్ధంతి



అని తెలిపారు. తెలుగుతో పాటు, ఆయన కొన్ని తమిళ చిత్రాలలో కూడా నటించారని 1983 మరియు 1995 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగు సార్లు ఆయన సుదీర్ఘ కాలం పనిచేశారని సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసి తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్?కు నివాళులు అర్పించామని తెలిపారు. సినిమాల్లో గాని రాజకీయాల్లో గాని ఎన్టీఆర్ అనే పేరు చెరగని ముద్ర వేసుకుందని సినిమాల్లో ఆయన వేయని పాత్ర అంటూ ఏదీ లేదని కథానాయకుడు గానే కాకుండా ప్రతి నాయకుడు పాత్రల్లో కూడా నటించి మెప్పించిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని భగవంతుడిగా ఉన్నత క్యారెక్టర్లు నటించి ప్రజలు అందరికి ఆయనే దేవుడు అయ్యారని తెలిపారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, స్విమ్స్ ఉద్యోగులు దిలీప్, ఆదికృష్ణయ్య, రాజశేఖర్, బాబు సురేష్, బెనర్జీ, యలంగో రెడ్డి, వెంకటరమణ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నాగరాజు, వెంకటేష్, కుమార్ మరియు నర్సింగ్, సెక్యూరిటీ సిబ్బంది స్విమ్స్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ఉత్తమ సేవారత్న పురస్కారం అందుకొన్న -వేము దినకర్ బాబు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు నాయకుడు కేవిసి ప్రెసిడెంట్, మానవతావాది,టీడీపీ నాయకుడు వేము దినకర్ బాబు దశాబ్దాల కాలంగా చేస్తున్న సేవలను గుర్తించి ఎం వి రావు ఫౌండేషన్ రాష్ట్రస్థాయి ఉత్తమ సేవారత్న పురస్కారాన్ని ఈరోజు మాజీ ఎమ్మెల్సీ విట్టపు బాలసుబ్రమణ్యం,మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ బాబు చేతుల మీదుగా వేము దినకర్ బాబుకు ఆ పురస్కారాన్ని ప్రధానం చేశారు.నిస్వార్థ సేవ చేసినవారికే ఈ పురస్కారం అందుతుందని పురస్కారం అందించిన వారు అన్నారు. ఆయన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఆప్తులకు అండగా, భరోసాగా కొనసాగాలని దినకర్ బాబును వారు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పురస్కారగ్రహీత ను పలువురు సన్మాన వేదికపై పూల వర్షం కురిపించడంతోపాటు, శాలువాలతో సన్మానించి అభినందించారు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని, శ్రీకాళహస్తీశ్వర వారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించిన మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని

## ఆర్ఎస్ఎస్ హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న మాతాజీ శ్రీ







ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

శ్రీకాళహస్తీశ్వర స్వామి, శ్రీ జ్ఞాన ప్రసునాంబ అమ్మవారిని దర్శించుకుని వస్త్రాలను సమర్పించి ,ఆర్ఎస్ఎస్ హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠం మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతి మహాస్వామిని ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనాలలో భాగముగా శ్రీకాళహస్తి నగరం లో పాల్గొన్నారు. శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారిని, శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని దర్శించుకుని వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసమాజాన్ని సంఘటిత పరచడానికి, సమాజంలో చైతన్యాన్ని తీసుకురావడానికి, భవిష్యత్తులో పెను సవాళ్లను ఎదుర్కోవడానికి భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని మాన్య శ్రీ డాక్టర్ జి ఆర్ఎస్ఎస్ స్థాపించారు. సమాజంలోని వారందరూ భరతమాత బిడ్డలే. కుల, వర్గ, మత ప్రాదిపదికన విడిపోకుండా అందరం కలసి ఒకరినొకరిని గౌరవించుకుంటూ జీవించాలి. మన పిల్లలకు ఇవ్వవలసినది విలువైన వస్తువులు, ఆస్తులు, బంగారం మాత్రమే కాదనీ, విలువైన జీవన పాఠాలను, సామాజిక విలువలను ఇవ్వడం. పాఠశాల, కుటుంబాలద్వారా మన పిల్లలకు మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల గురించి తెలియజేయాలి. తల్లితండ్రులు తగిన జాగ్రత్తలు పిల్లలకు తెలియచేయాలని, పిల్లలు తల్లిదండ్రులు చెప్పినటువంటివి తప్పకుండా పాటించాలని సూచించారు. హిందూ సమాజం సురక్షితంగా ఉండాలంటే, పిల్లలు విలువైన జీవన విలువలను పాటించాలని, మన సంస్కృతిని కాపాడుకోవాలని తెలిపారు.తెలిసో తెలియకో పరమతంలోకి వెళ్లిన వారిని ఘర్ వాపసి పేరుతో తిరిగి తీసుకువస్తున్నారు. అందులో భాగంగా శ్రీ శక్తి పీఠం కేంద్రముగా 108 మంది మహిళలను వెనక్కి తీసుకువచ్చిన తర్వాత వారికి సువాసనీ పూజ నిర్వహించి ఆశీర్వాదం చేయబడినది అని తెలియజేశారు.అనంతరం ఆర్ఎస్ఎస్ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిరం చిన్నారులు సమర్పించిన పుష్పదండను స్వీకరించి వారికి బహుమతులు, మిఠాయిలు పంచి ఆశీర్వదించారు.

# తెలుగు జాతి ఆత్మగౌరాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యుగ పురుషుడు ఎన్టీఆర్ - సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## - ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే





ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని దేశ నలుమూలల చాటిచెప్పిన యుగపురుషుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదమూలం అన్నారు. ఆదివారం జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, నారాయణవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన నారాయణ వనంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొని చెన్నై హైవేలోని అంబేద్కర్ సర్కిల్ నుంచి నారాయణవనం ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టెంకాయ కర్పూర హారతులుఇచ్చి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ఎన్ టి రామారావు పార్టీని స్థాపించిన తర్వాత పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన చేసిన సేవలు నేటికీ మరువలేనిది అన్నారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలోని తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు.నేడు ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్ కలిగిన నేత జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతున్నట్టు గుర్తు చేశారు,భవిష్యత్తు తరానికి మేలు కలిగే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నట్టు గుర్తు చేశారు.ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంని స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు దుశ్శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ ఆర్ డి ఏకాంబరం ఎంపీపీలు ఏపీ భక్తవత్సలం, పి గోవిందస్వామి,మాజీ సర్పంచ్ లు కె ఎస్ రవి, కే సుధా బాబు మాజీ డిసిసిబి డైరెక్టర్ ఊరప్ప, సర్పంచులు రమేష్ బాబు డిఆర్ముగం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చుకట్ల హరి స్థానిక నాయకులు కీలగరం నాగరాజు, గాండ్లగోవింద శెట్టి, మాణిక్యం రెడ్డి, బాలమురుగన్ కె మోహన్ బాబు డ్రైవర్ మణిరెడ్డి,కూల్ డ్రింక్స్ రమేష్, పీకే గణేష్ బాబు, పీజీ ముఖేష్ అధిక సంఖ్యలో కూటమి ప్రభుత్వం నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థులకు విద్యతో పాటు సేవా తత్వాన్ని నేర్పించాలి

- ఉమ్మడి రాష్ట్రాల స్థాయిలో 50 మందికి వివిధ రంగాల వారికి ఘన సన్మానం
- ఎం.వి రావు ఫౌండేషన్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విటపు





ప్రజాభూమి ప్రతినిధి - కోట

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు వారి దగ్గర విద్యను అభ్యసించే విద్యార్థినీ విద్యార్థులకు విద్యతో పాటు సమాజంలో సేవలు అందించే విధంగా సేవా తత్పరులుగా తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని రాష్ట్ర ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ వితభూ బాల సుబ్రమణ్యం కోరారు. కోట మండలం విద్యానగర్ గ్రామంలో పాఠశాల ప్రాంగణంలో చందోడు గ్రామానికి చెందిన ఎం.వి.రావ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంవి రావు ఫౌండేషన్ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఉపాధ్యాయులు అధికారులు కళా రంగంలో కళాకారులకు సేవా తత్పరత కలిగిన వారికి గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. స్వర్గీయ ముప్పవరపు. వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ సంస్థ సభ వేదిక పై వారి చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి ఎంఈఓ ఎన్.బాబు, కోట ఎంఈఓ మస్తానయ్య, వాకాడు ఎంఈఓ నసీం అలీ, చిట్టమూరు ఎంఈఓ పివి కృష్ణయ్య, ఇందుకూరుపేట ఎంఈఓ ఈ సునీల్ కుమార్ లు వితపు.బాల సుబ్రమణ్యం ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం.విజయలక్ష్మి ఘనంగా సన్మానించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 40 మంది ఉపాధ్యాయులను అధికారులను, సతీష్ సావన్ ఇస్రో సైంటిస్టులను కోట సబ్ డివిజన్ డిప్యూటీ ఇంజనీర్ మరియు కళాకారులను సేవా తత్పురులను ఎమ్మెల్సీ చేతుల మీద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వితపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ.. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న ఎంవీ రావు ఫౌండేషన్ సంస్థ రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ నమోదుకు చేరువయ్యేలా వారి సేవలు కొనసాగిస్తున్నారని ఇది 10,772వ కార్యక్రమము అని దానికి అందరూ సహకరించి ఎంవీ రావు ఫౌండేషన్ ను జాతీయ స్థాయిలో ఎదిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. తదుపరి మండల శాఖ విద్యాశాఖ అధికారులు కోట ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఇంజనీర్ పి.చిన్నయ్య ఎంవి రావు ఫౌండేషన్ సేవలు గురించి తమ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహింపజేసి తమను ప్రజలకు చేరువయ్యేలా చేస్తూ వారి సేవలను విస్తృతంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగానే కాక ఈ పురస్కారాల వల్ల రాష్ట్ర స్థాయిలో ఎంవి రావు ఫౌండేషన్లు ప్రజలు గుర్తించుకునేలా చేస్తున్నాడని లీలా మోహన్ కృష్ణ కొనియాడారు. అనంతరం ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులైన లీలామోహన్ కృష్ణ దంపతులకు ఘన సన్మానించారు...

ప్రజాభూమి



# ఓజిలిలో ఎన్టీఆర్ వర్ధంతి ఘన నివాళులు

- రెడ్డిలు దూరమా? సమన్వయ లోపమా?
- ఎన్టీఆర్ వర్ధంతి నివాళుల వేళ రెడ్ల గైర్హాజరు ప్రశ్నార్థకం
- ఎన్టీఆర్ వర్ధంతి వేదికగా మారిన వర్గ విభేదాలు? ఓజిలి టీడీపీలో కలకలం
- ఐక్యత కరువా? ఓజిలి టీడీపీలో రెడ్డి నాయుడు విభేదాలు

ప్రజాభూమి ప్రతినిధి – ఓజిలి :
ఓజిలి మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించారు.

**పేదల పాలిటి ఆశాజ్యోతి... విజయ్ కుమార్ నాయుడు**

ఈ సందర్భంగా విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. నిరుపేదలకు కిలో రూ.2కే బియ్యం అందించిన ఘనత, తెలుగింటి ఆడపడుచులకు ఆస్తి హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో సంక్షేమ పాలనకు బాటలు వేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.



తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన నాయకుడు కూడా ఆయనేనని గుర్తు చేశారు.

**వర్ధంతికి రెడ్ల గైర్హాజరు? రాజకీయ చర్చ**

ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి మండలంలో కీలకంగా భావించే రెడ్డి వర్గం నాయకులు హాజరుకాకపోవడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఇది కావాలనే దూరంగా ఉండడమా? లేక అంతర్గత సమన్వయ లోపమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఓజిలిలో టీడీపీకి రెడ్లు అవసరమా?**

2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఓజిలి మండలంలో రెడ్డి నాయుడు వర్గాల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు, పరస్పర దాడుల దాకా పరిస్థితి వెళ్లిందని కార్యకర్తలు పేర్కొంటున్నారు.

**సామాన్య కార్యకర్తల ఆవేదన**

పార్టీ వ్యవస్థాపకుడైన ఎన్టీఆర్ వర్ధంతికే ఐక్యత లేకపోతే, భవిష్యత్తులో పార్టీ మనుగడ ఎలా ఉంటుందనే ఆందోళన కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. "ఎన్టీఆర్‌ను మర్చిపోతే, పార్టీ మూలాలను మర్చిపోయినట్లే" అంటూ కొందరు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**స్థానిక ఎన్నికల్లో ప్రభావమా?**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్లు ఒకవైపు, నాయుడు వర్గం మరోవైపు విడిపోయి పోటీ చేస్తే ప్రత్యర్థి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూరే పరిస్థితి ఏర్పడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి విభేదాలు కొనసాగితే ప్రత్యర్థులకు అరటిపండు నోట్లో పెట్టినట్టే" అవుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

**అధిష్టానం చొరవ తీసుకోవాలంటూ డిమాండ్**

ఇకనైనా పార్టీ అధిష్టానం, నియోజవర్గ స్థాయి నాయకులు జోక్యం చేసుకుని రెండు వర్గాలను కూర్చోబెట్టి సర్దిచెప్పకపోతే, ఓజిలి మండలంలో తెలుగుదేశం పార్టీ తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు కార్యవర్గ సభ్యుడు పాడి వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు కంకణాల సత్యవరప్రసాద్, కార్తిక్ రాజు, శ్రీనివాసులు రెడ్డి, కోరుకొండ పిఏసీఎస్ అధ్యక్షుడు దారా అంకయ్య, దాసరి నిరంజన్, నల్లమాకల కమలాకర్, బాబు, సుబ్రమణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

# గిరిజనుల ఇండ్లు కూల్చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- గిరిజనులపై పెత్తందారుల దౌర్జన్యం ఆపాలి - సిపిఎం**





ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు
మదనం బెడులోని గిరిజనుల ఇండ్లు కూల్చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఒ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. సత్యవేడు మండలం మదనం బెడులోని గిరిజనులు ఇంటి స్థలాలు లేక గత 20 సంవత్సరాలుగా రైతులకు కూలినాలి చేసి అక్కడే కాపురం నుండి ఇల్లు ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అనేక సందర్భాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆఫీస్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కాళ్లు అరిగేలా తిరిగినా కూడా అధికారులు కానీ రాజకీయ నాయకులు గాని స్పందించిన దాఖ లాలు లేవని విమర్శించారు. ఇంటి స్థలం కోసం ఎలాంటి భూములు లేని నిరుపేదలైన అట్టడుగు వర్గాల గిరిజనులు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివాసం ఉండగా, కొంచెం కూడా కనికరం లేని అధికారులు, గ్రామంలోని పెత్తందారులు కలిసి గిరిజనుల మీద పగ తీర్చుకునే విధంగా గుడిసెలను కూల్చి వేయడం దారుణం అన్నారు. గ్రామంలోని ప్రభుత్వ డీకే టీ భూములు అన్నిటిని కూడా గ్రామంలోని భూస్వాములు రైతులు ఆక్రమించుకొని పట్టాలు చేసుకుని అనుభవించుకుంటున్నారని , ఏళ్ల తరబడి వాళ్లకి కూలీ నాలి చేసుకుని వాళ్ళ కింద బ్రతికే యానాదులకు జానెడు స్థలం ఇవ్వడానికి ఏమీ అడ్డంకులు ఉన్నాయో తెలియడం లేదని ఆవేదన చెందారు. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి అక్కడున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించకపోతే జిల్లాస్థాయిలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- ఈ నెల 19 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
ఈ నెల 19 వ తేదీన సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దుగ్గరాజుపట్నం పోర్టు పనులు గతంలో ఆగడానికి ముఖ్యకారకుడు చంద్రబాబు నాయుడే - మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్






ప్రజాభూమి ప్రతినిధి – కోట
దశాబ్దకాలంగా దుగ్గరాజపట్నం పోర్టు పనులు ఆగడానికి ముఖ్యకారకుడు నారా చంద్రబాబు నాయుడేనని మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత మోహన్ పేర్కొన్నారు. ఆదివారం కోటలో జరిగిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..2014లో ఉమ్మడి తెలుగు రాష్ట్రం రెండుగా చీలిన తరువాత ఏపీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఒక లేఖ రాశాడు. ఎట్టి పరిస్థితుల్లో కూడా దుగరాజపట్నం పోర్టు పనులు చేపట్టరాదని అందులో రాయడం జరిగింది. అప్పుడే పోర్టు పనులు ప్రారంభించి ఉంటే ఇప్పటికీ ఈ ప్రాంతమంతా అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ఉండేది అన్నారు. ఇప్పటికీ ప్రాంతంలో డిగ్రీలు పీజీలు ఇంజనీరింగ్ చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు పనులు లేక జీవనోపాధి లేక వారి కుటుంబాలు అల్లాడుతున్నాయన్నారు. ఈ ప్రాంత వాసులు పనుల కొరకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. అర చేతిలో వెన్న పెట్టుకుని నెయ్యి కొరకు ఊరంతా తిరిగే పరిస్థితి ఏర్పడింది అన్నారు. రాష్ట్రం విడిపోయిన సందర్భంలో విభజన చట్టంలో కూడా పోలవరంతో పాటు దుగ్గరాజపట్నం పోర్టును కూడా పూర్తి చేయాలని ఉందన్నారు. ఇప్పటికైనా పోర్టు నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. దుగరాజపట్నం ఒక గ్రీన్ పోర్టుగా కాకుండా ప్రపంచంలోనే 5 మేజర్ పోర్టులలో ఒకటి కావాలన్నారు. జిల్లాల విబజనలో భాగంగా గూడూరు డివిజన్ రెండు ముక్కలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇసుక, సిలికా సాండ్, గ్రావెల్ ఇతరత్రా ప్రకృతి సిద్ధమైన కనిజ సంపదలను పేదల ఓట్లతో గెలిచిన పేతందార్లు దోచుకోవడమే మిటన్నారు. ఈ కార్యక్రమాన్ని బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు.మాదవ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చింతా మోహన్ బృందం మరియు మిజురు.మాధవ్, పాల.మల్లి, భూపతి.మోహన్ సాయి, కోటి తదితరులు పాల్గొన్నారు...

# పిచ్చాటూరు టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :
మాజీ ముఖ్యమంత్రి, యుగపురుషుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పిచ్చాటూరు మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఇళంగోవన్ రెడ్డి నాయకత్వంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,టెంకాయ కొట్టి, హారతులు ఇచ్చి ఘననివాళులు అర్పించారు.ఇళంగోవన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ స్థాపన అనంతరం ఎన్టీఆర్ పేద ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించారని చెప్పారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నేతగా ఎన్టీఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# రంగ రంగ వైభవంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**– ఆలయ కమిటీ చైర్మన్ గా ప్రమాణం స్వీకారం చేసిన గున్నం రెడ్డి రాధారెడ్డి**



ప్రజా భూమి ప్రతినిధి ఓజీలి:–
తిరుపతి జిల్లా ఓజిలి మండలం బట్ల కనుపూరులో శ్రీ శ్రీ జ్ఞానం ప్రసన్నమ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గున్నం సేవా ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి సతీమణి గున్నం రెడ్డి రాధారెడ్డి సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ



తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం ఆశీస్సులతో బట్ల కనుపూరులో స్వామి వారి సన్నిధిలో రంగ రంగ వైభవంగా గుణ్ణం రెడ్డి రాధారెడ్డి ఆమెతోపాటు తొమ్మిది మంది సభ్యులు సభ్యులు తాడిపత్రి రమాదేవిమ్మ పేరంశెట్టి లక్ష్మి కోడి పిల్ల విజయలక్ష్మి సిద్ధి లింగం గంగాధర్ మొలకల పోలయ్య కురుగొండ దుర్గాప్రసాద్ కుర్ర నాగయ్య సత్య ప్రసాద్ సభ్యుల దగ్గర ఆలయ కార్యనిర్వాహణ అధికారి కే నవీన్ కుమార్ వారి దగ్గర ప్రమాణ చేయించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సులూరుపేట శాసనసభ్యులు మాట్లాడుతూ గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి గున్నం సేవా ట్రస్ట్ ద్వారా ఈ మండలంలోని కాదు చుట్టుపక్కల మండలాల్లో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఘనత గున్నంసేవా ట్రస్ట్ దేనని ఆమె అన్నారు స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ గా గున్నం రెడ్డి రాధారెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం అంటే ఆమె అదృష్టమని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల రవీందర్ రెడ్డి కనుమూరు గోపాల్ రెడ్డి కురుకుండ సొసైటీ డైరెక్టర్ అలీమిల్లి మల్లికార్జున్ రెడ్డి ఫణి రెడ్డి ఈశ్వర్ రాజు దాసరి నిరంజన్ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు రాగిపాడు సుబ్బారెడ్డి యనమల గురవయ్య మైనార్టీ సెల్ ఎస్కే ఖలీల్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తాడిమేడు మణికట్లమ్మ తల్లిని దర్శించుకున్న చిట్టమూరు ఎస్సై కె నాగరాజు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు
చిట్టమూరు మండలం తాడిమెడు గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత మణికట్లమ్మ దేవలయం లో ప్రతి సంవత్సరం గ్రామ దేవత మణికట్లామ్మకు అంగరంగా, వైభవం గా,ఉత్సాహాలు నిర్వహిస్తారు. నూతన బాధ్యతలు చేపట్టిన చిట్టమూరు ఎస్సై కే నాగరాజు తాడిమేడు గ్రామ దేవత మణికట్లమ్మను దర్శించుకున్నారు. తాడిమడు యువ నాయకులు హరి ఎస్సై నాగరాజును శాలవతో సత్కరించి అర్చకులచే అర్చన చేపించి తీర్థ ప్రసదాలను అందజేశారు. ఆయన వెంట తాడిమేడు నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కారణజన్ముడు పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు:ఎంఎల్ఏ పులివర్తి నాని..!

**-- నారావారిపల్లెలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి..**



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:
కారణజన్ముడు, పేదల పెన్నిధి, సంక్షేమ పథకాల అధ్యుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. ఎన్టీఆర్ 30 వర్ధంతిని నారావారిపల్లెలో స్థానిక నాయకులు కార్యకర్తలు తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలవమాల వేసి నివాళులు అర్పించారు. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని నాని కొనియాడారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ఆదర్శప్రయుడన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమూర్తి అన్నారు. ఆయన వేసిన బాట అనుసరణీయమన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానేత ఎన్టీఆర్ కు నివాళులర్పించిన గణపర్తి కిషోర్ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు
దివంగత మహానేత స్వర్గీయ ఎన్టీ రామారావు 30 వ వర్ధంతిని పురస్కరించుకొని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కిషోర్ నాయుడు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి ఎన్టీ రామారావు అని, రాష్ట్ర ప్రజలకు ఎన్టీ రామారావు తీసుకొచ్చిన అనేక సంస్కరణలు పేద ప్రజల అభ్యున్నత కోసం ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని, ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను, నారా చంద్రబాబునాయుడు బుజస్కందాలపై వేసుకొని రాష్ట్ర ప్రజల అభ్యున్నత కోసం, రాష్ట్ర అభివృద్ధి కొరకు, నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని కిషోర్ నాయుడు తెలిపారు. ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 6 నెలలకే అత్యధిక స్థానాలతో విజయం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నరావు, మస్తాన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, కస్తూరయ్య, కల్లూరు మని, రషీద్ భాయ్, దొడ్డగా వెంకటరమణ, ముత్తురాజా, గిరి నాయుడు,దేవుడు,ఉదయ్, చెంచురామయ్య, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు సంక్షేమ పాలనకు గూడూరు మరోసారి సాక్ష్యం- 51మందికి సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్
చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు గూడూరు నియోజకవర్గం మరోసారి సాక్ష్యంగా నిలిచింది. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 51 మందికి రూ.39,77,780 రూపాయలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. గూడూరు పట్టణంతో పాటు గూడూరు రూరల్, చిల్లకూరు, వాకాడు, కోట, చిట్టమూరు మండలాలకు చెందిన ప్రజలకు ఈ ఆర్థిక సహాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..చంద్రబాబు నాయుడు పాలన అంటే అభివృద్ధి, సంక్షేమం, బాధ్యత. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తోంది" అని స్పష్టం చేశారు. గూడూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 585 మందికి రూ.4 కోట్ల 45 లక్షల మేర సీఎం సహాయ నిధి ద్వారా సహాయం అందినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు...

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
సోమవారం 19 జనవరి 2025

# ఆంధ్రుల ఆరాధ్య దైవం.. నందమూరి తారక రామారావు

## 30వ వర్ధంతి సందర్భంగా.. ప్రజాభూమి దినపత్రిక ప్రతేక కధనం

ప్రజాభూమి గూడూరు ఆర్సి ఇంచార్జి
– కట్టా.జనార్ధన్

నందమూరి తారక రామారావు, ఎన్టీఆర్..ఈ పేరు వింటేనే ప్రతి తెలుగు హృదయానికి ఒక పరవశం. మొన్నటి తరానికి సినీ కథానాయకునిగా..నిన్నటి తరానికి ప్రజానాయకునిగా..నేటి తరానికి ఒక యుగపురుషుడిగా.. తరతరాలను తన్మయులను చేసే శక్తి నందమూరి తారక రామారావు. ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు మూడు తరాలకు స్ఫూర్తినిచ్చిన మంత్రాక్షరాలు. రాబోయే తరాలకు చారిత్రక అద్భుతాలు. సినీ నటునిగా ఎన్టీఆర్ పోషించిన పురాణ పురుషుల పాత్రలు ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేసాయి. రాముడు, కృష్ణుడు, వేంకటేశ్వరుడు, శివుడు, రావణుడు, దుర్యోధనుడు, భీముడు వంటి పౌరాణిక పాత్రలలో ఎన్టీఆర్ ను చూసిన తెలుగువారు ఆ పాత్రలను పోషించడానికి పుట్టిన 'కారణజన్ముడు' ఎన్టీఆర్ అన్నారు. మరికొంత మంది ఎన్టీఆర్ ను నడిచే దేవుడుగా భావించారు. భారతదేశంలో లబ్ధప్రతిష్టులైన సినీ నటులు ఎందరు ఉన్నా.. తనకంటూ ఒక ప్రత్యేక ఒరవడిని సంపాదించుకుని 'విశ్వవిఖ్యాత నట సార్వభౌమ' అనిపించుకున్నారు. ఎన్టీఆర్, తొలి చిత్రం 'మనదేశం' (1949) నుండి చివరి చిత్రం 'మేజర్ చంద్రకాంత్ణ(1993) వరకు చివరిగా విడుదలైన చిత్రం 'శ్రీనాథ కవి సార్వభౌముడు' నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా, స్క్రీన్ ప్లే మరియు కథా రచయితగా రాణించిన నటరత్న ఎన్టీఆర్ పద్మశ్రీ, కళాప్రపూర్ణ, డాక్టర్ బిరుదులను కైవసం చేసుకున్నారు. సినిమాల్లోకి రాకముందు ముంబైలో నెల రోజుల పాటు మెస్ నడిపారు ఎన్టీఆర్. కొన్నాళ్ళు పొగాకు వ్యాపారం చేసారు. మరి కొన్నాళ్ళు ప్రింటింగ్ ప్రెస్ నడిపి నష్టపోయారు. ఇంటర్ చదివేటప్పుడే కుటుంబానికి చేదోడుగా సైకిల్ మీద తిరుగుతూ హొటళ్లకు పాలు పోశారు. మిలిటరీ సర్వీసులో చేరే అవకాశం వస్తే కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. సబ్ రిజిస్ట్రార్ గా ప్రభుత్వ ఉద్యోగం వస్తే అక్కడి పరిస్థితులతో రాజీపడలేక తనకు తానుగానే ఉద్యోగం వదులుకుని సినిమాల్లోకి వెళ్లారు ఎన్టీఆర్. ఆ నిర్ణయమే ఒక మహోజ్వల చరిత్రకు శ్రీకారం చుట్టింది. ఇక ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం ఒక ప్రభంజనం. ఆయన నోట ప్రతిధ్వనించిన ఆత్మగౌరవ నినాదం ఒక బ్రహ్మాస్త్రం. "నేను తెలుగువాడిని, నాది తెలుగుదేశం పార్టీ" అంటూ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగు వారికి స్వర్ణయుగపు వైభవాన్ని ఇచ్చింది. దేశ రాజకీయాలలో సమూల మార్పులు తెచ్చింది. ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని తెచ్చింది. బడుగులకు అధికారాన్ని ఇచ్చింది. స్త్రీలకు సాధికారతను ఇచ్చింది. దేశంలో జన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. ప్రజల్లోకి వెళ్లి ఏ బేధభావమూ లేకుండా పేదలు, బడుగుల భుజాల పై చేయి వేసి.. "నీ బాధ తీర్చేందుకే అన్నీ వదులుకుని వచ్చాను" అన్న ఎన్టీఆర్ ను 'అన్నా' అని పిలిచారు జనం. సినీ జీవితం ఎన్టీఆర్ ను రాముడుగానో, కృష్ణుడుగానో ప్రతి ఇంటా ఫోటో రూపంలో చూపిస్తే.. రాజకీయ జీవితం ఆయనకు ప్రతి తెలుగు హృదయంలో ఏకంగా గుడినే కట్టింది.



### 'అన్న' ఎన్టీఆర్ జీవిత విశేషాలు

**బాల్యము – విద్యాభ్యాసం :**

1923 మే 28 సోమవారం సాయంత్రం 4.40 నిమిషాలకు తెలుగు నేల పై గుడివాడ దగ్గర ఒక కుగ్రామమైన నిమ్మకూరులో పుణ్యదంపతులు వెంకట్రావమ్మ, లక్ష్మయ్యచౌదరిలకు ఎన్టీఆర్ జన్మించారు. ఈ దంపతులకు ఇద్దరు సంతానం కాగా మొదటి సంతానం నందమూరి తారక రామారావు, రెండో సంతానం నందమూరి త్రివిక్రమరావు. 1940 – విజయవాడ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన ఎన్టీఆర్. విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కాలేజీలో ఇంటర్మీడియట్ కోర్సులో చేరారు. కాలేజీలో తెలుగు శాఖాధిపతిగా 'కవి సామ్రాట్ణ విశ్వనాథ సత్యనారాయణ పని చేసేవారు. ఆయన రాసిన 'రాచమల్లుని దౌత్యం' నాటకంలో కథానాయిక పాత్ర పోషించారు ఎన్టీఆర్. అదే ఆయన తొలి నటన. పోషించిన తొలి పాత్ర. ఆ నాటక పోటీల్లో ఆయునకు ప్రథమ బహుమతి లభించింది. 1942 మే 2న రాత్రి 3.23 నిమిషాలకు..కొమరవోలు గ్రామంలో మేనమామ కాట్రగడ్డ. చెంచయ్య కూతురు బసవరామతారకం తో ఎన్టీఆర్ వివాహం జరిగింది. 1944లో గుంటూరులోని ఆంధ్రా క్రిస్టియన్ కాలేజీలో బి.ఎ. కోర్సులో చేరారు. 1947లో నాటకాల మీద ఇష్టంతో కళాశాల స్నేహితులతో కలిసి 'నేషనల్ ఆర్ట్ థియేటర్ణ అనే నాటక సంస్థను స్థాపించారు ఎన్టీఆర్. 1947 మే 21 – మదరాసు శోభనాచల స్టూడియో తర్వాతి కాలంలో వీనస్ స్టూడియో అయ్యింది ఎన్టీఆర్ కు మేకప్ టెస్ట్ జరిగింది. మేకప్ మెన్ మంగయ్య మేకప్ చేయగా..జైహింద్ సత్యం మన సత్యం స్టిల్స్ తీశారు. 1947 – ఎన్టీఆర్ బి.ఎ. పట్టభద్రులయ్యారు. అదే సమయంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర సర్వీస్ కమిషన్ వారు సబ్ రిజిస్ట్రార్ పోస్టుల కోసం ప్రకటన ఇచ్చారు. 7,000 మంది దరఖాస్తు చేసుకోగా కమిషన్ ఎంపిక చేసిన 14 మందిలో ఎన్టీఆర్ ఒకరు. గుంటూరులో సబ్ రిజిస్ట్రార్ గా ఉద్యోగంలో చేరారు.

**ఎన్టీఆర్ సినీరంగ ప్రస్థానం**

1949 నవంబర్ 24 – దర్శక నిర్మాత ఎల్.వి.ప్రసాద్ సినిమా 'మనదేశం' విడుదలైంది. ఈ సినిమాలో పోలీస్ సబ్–ఇన్స్పెక్టర్ పాత్రతో నటునిగా ఎన్టీఆర్ సినీరంగ ప్రస్థానం మొదలైంది. 44 ఏళ్ళ సినిమా జీవితంలో 13 చారిత్రకాలు, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలు కలిపి మొత్తం 298 సినిమాలు చేసారు ఎన్టీఆర్. వీటిల్లో 16 తమిళ సినిమాలు, 3 హిందీ సినిమాలు ఉన్నాయి. 1950 ఏప్రిల్ 27 – ఎన్టీఆర్ కి హీరో గుర్తింపును ఇచ్చిన చిత్రం 'పల్లెటూరి పిల్ల' విడుదల. మరో అగ్ర కథానాయకుడు ఏఎన్నార్ తో కలిసి నటించిన తొలి చిత్రం ఇదే. 1951 మార్చి 15 – ఎన్టీఆర్ ని అగ్రశ్రేణి కథానాయకునిగా నిలబెట్టి, అశేష అభిమానులను సంపాదించి పెట్టిన చిత్రం 'పాతాళభైరవి' విడుదల. ద్విశత దినోత్సవం జరుపుకున్న తొలి తెలుగు చిత్రం ఇదే 1951 డిసెంబర్ 20న ఆనాటి అద్భుత దృశ్యకావ్యం 'మల్లీశ్వరి' విడుదలై వ్యాపార పరంగా విజయం సాధించడంతో పాటు ప్రశంసలు, అవార్డులు అందుకుంది. పలు దేశాల్లో చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శించబడింది. 1952 – రాయలసీమలో కరువు సంభవిస్తే తోటి నటీనటులతో నెల రోజుల పాటు పలుచోట్ల ప్రదర్శనలిచ్చి వీదుల్లో జోలెపట్టి లక్షా 50 వేల రూపాయలు ద్రవ్యోల్బణం ప్రకారం లెక్కేస్తే 2022 నాటి విలువ ప్రకారం సుమారు రూ.1 కోటి 33 లక్షల 10వేలు కొనుగోలు సామర్థ్యాన్ని జోడిస్తే రూ.4 కోట్ల 24 లక్షల 50వేలు సేకరించి రామకృష్ణ మిషన్ ద్వారా సహాయ కార్యక్రమాలకు అందజేశారు. 1953 జూలై 17 – ఎన్టీఆర్ నిర్మాతగా మారి సొంత నిర్మాణ సంస్థ నేషనల్ ఆర్ట్ థియేటర్ ద్వారా నిర్మించిన 'పిచ్చి పుల్లయ్య' విడుదలైంది. 1953 ఆగస్టు 28 – తొలి తెలుగు పాన్ ఇండియా చిత్రం 'చండీరాణి' తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఒకేరోజు విడుదల. ఈ చిత్రానికి భానుమతి రామకృష్ణ దర్శకత్వం వహించారు. 1954 ఏప్రిల్ 15 – ఎన్టీఆర్ కు మొదటి జాతీయ అవార్డు రాష్ట్రపతి ప్రశంసా పత్రం తెచ్చిపెట్టిన 'తోడు దొంగలు' చిత్రం విడుదలైంది. ఈ చిత్రానికి నిర్మాత ఎన్టీఆరే. 1954 అక్టోబర్ 6 – ఎన్టీఆర్ మొదటిసారిగా శ్రీకృష్ణ పాత్రలో అంతర్నాటకం కనిపించిన 'ఇద్దరు పెళ్ళాలు' సినిమా విడుదల. 1956 డిసెంబర్ 20 – ఎన్టీఆర్ తొలిసారిగా రాముని వేషధారణలో కనిపించిన సాంఘిక చిత్రం 'చరణదాసి' విడుదల. 1958లో విడుదలైన 'సంపూర్ణ రామాయణం' చిత్రంలో ఎన్టీఆర్ రాముడిగా నటించారు. రాముడుగా ఎన్టీఆర్ నటించిన తొలి పూర్తి నిడివి చిత్రం ఇదే. 1957 మార్చి 27 – ఎన్టీఆర్ శ్రీకృష్ణుడిగా ఆబాలగోపాలాన్ని సమ్మోహన పరచిన అద్భుత చిత్రం 'మాయాబజార్ణ విడుదల. ఎన్టీఆర్ ను కథానాయకుడి స్థాయి నుంచి వెండితెర వేలుపుగా మార్చిన చిత్రం ఇది. ఎన్టీఆర్ కృష్ణుడి వేష ధారణలో ఉన్న క్యాలెండర్ లను ముద్రించగా ఆ రోజుల్లో 5 లక్షల కాపీలు అమ్ముడు పోవడం ఒక రికార్డు. అది మొదలు తన నటనా జీవితంలో 18 చిత్రాల్లో కృష్ణునిగా నటించారు ఎన్టీఆర్. సాంఘిక చిత్రాల్లో
వ అ బ శ్రీ శ్రీ చ ే ృ
అంతఅబశ్రీశ్రీర్నాటఅబశ్రీశ్రీకాలఅబశ్రీశ్రీతో కఅబశ్రీశ్రీలిపితే 33 సార్లు కృష్ణునిగా కఅబశ్రీశ్రీనిపించారు. 1957 ఆగస్టు 15 – మద్రాసు కోడంబాకంలో స్వగృహ ప్రవేశం. 1960 జనవరి 9 – ఎన్టీఆర్ తొలిసారిగా శ్రీనివాసుని పాత్రలో నటించిన 'శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం' చిత్రం విడుదల. అఖండ విజయం సాధించిన ఈ చిత్రం తరువాత ఎన్టీఆర్ ను సాక్షాత్తు శ్రీనివాసుడిగా భావించారు ప్రేక్షకులు. అప్పట్లో భక్తులు కానుకలు సమర్పించుకోడానికి థియేటర్ల వద్ద ప్రత్యేకంగా హుండీలను పెట్టాల్సి వచ్చింది. తిరుపతికి వెళ్లిన భక్తులు అట్నుంచి అటే మదరాసులో ఎన్టీఆర్ ఇంటికి వెళ్లి ఆయన దర్శనం కోరడం ఆనవాయితీగా మారింది. 1961 జనవరి 6 – ఎన్టీఆర్ తొలిసారి దర్శకత్వం వహించిన చిత్రం 'సీతారామ కళ్యాణం' విడుదల. ఎన్టీఆర్ నటనకు ముగ్ధులైన కంచి పీఠాదిపతి చంద్రశేఖర స్వామి వారు ఆయనను సహపంక్తి భోజనానికి ఆహ్వానించారు. 1962 మే 10 – ఎన్టీఆర్ తొలిసారిగా శివుని వేషం కట్టిన 'దక్షయజ్ఞం' విడుదల. 1962 మే 27 – నందమూరి ఇంట విషాదం. మశూచికం సోకి నిమ్మకూరులో ఎన్టీఆర్ పెద్ద కుమారుడు రామకృష్ణ అకాల మరణం.

1962 – పుత్ర శోకం తీరకుండానే భారత–చైనా యుద్ధ సమయంలో జాతీయ రక్షణ నిధికి రూ.10 లక్షల విరాళాలు సేకరించి నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డికి అందజేశారు. ఎన్టీఆర్ 1963 మార్చి 29 – ఉగాది కానుకగా తొలి తెలుగు రంగుల చిత్రం 'లవకుశ' విడుదల. నందమూరి తారక రాముని అవతార పురుషునిగా..వెండితెర వేలుపుగా ప్రతి తెలుగు హృదయంలో నిలిపిన చిత్రం ఇది. రాబట్టిన వసూళ్లను పత్రికల్లో ప్రకటించిన తొలి తెలుగు చిత్రం కూడా ఇదే. 1963 అక్టోబర్ 11 – ఎన్టీఆర్ వైవిధ్య నటనకు నిదర్శనంగా 'నర్తనశాల' చిత్రం విడుదల. ఈ చిత్రంలో బృహన్నల పాత్ర కోసం నలభై ఏళ్ళ వయసులో వెంపటి చినసత్యం దగ్గర మూడు నెలలపాటు శాస్త్రీయ నృత్యం నేర్చుకున్న ఎన్టీఆర్. 1964 మే 21 – ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన 'రాముడు భీముడు' విడుదల. 1964 హైదరాబాద్ నిజాం కళాశాల ఆవరణలో నాటి ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి చేతుల మీదుగా ఎన్టీఆర్ కు 'నటరత్న' బిరుదు ప్రదానం. 1964 జూన్ 24 విజయవాడ కృష్ణలంక అగ్నిప్రమాద బాధితుల సహాయార్థం 'ఎన్టీఆర్ దాతృత్వ సంస్థ' ద్వారా లక్ష రూపాయల విరాళం సేకరించి నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి కి అందచేశారు. ఎన్టీఆర్. 1964 నర్తనశాల, లవకుశ, కర్ణ చిత్రాలకు రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చేతుల మీదుగా జాతీయ అవార్డులు. 1965 పలు ప్రదర్శనలు ఇచ్చి "పోలీసు కానిస్టేబుళ్ల రక్షణ నిధి"కి 3 లక్షల రూపాయల విరాళం అందజేత. 1965 డిసెంబర్ 16 – భారత – పాకిస్థాన్ యుద్ధ సమయంలో జాతీయ రక్షణ నిధికి భారీ విరాళాలు సేకరించి నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో అందజేత. 1968 ఏప్రిల్ 16 – నందమూరి కీర్తి కిరీటానికి మరో కలికితురాయి. భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' అవార్డు ప్రదానం. 1969 – కోస్తాలో భీకర తుఫాను బాధితుల కోసం రూ.5 లక్షల విరాళాల సేకరణ. 1969 – సామాజిక దురాచార నిర్మూలన ముఖ్యోద్దేశంగా ఎన్టీఆర్ నిర్మించి, దర్శకత్వం వహించిన 'వరకట్నం' చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వంచే 'ఉత్తమ దర్శకుడు' అవార్డు అందుకున్న ఎన్టీఆర్. 1972 నవంబర్ 30 – ఎన్టీఆర్ కు 'ఉత్తమ తెలుగు నటుడు' ఫిలింఫేర్ అవార్డును తెచ్చిపెట్టిన 'బడిపంతులు' చిత్రం విడుదల. 1973 ఫిబ్రవరి 2 – భారతదేశంలో 1972లో ఏర్పడిన కరవు సహాయ నిధి కోసం నాటక ప్రదర్శనల ద్వారా సేకరించిన రూ.7 లక్షలకు పైగా నిధులను నాటి ప్రధాని ఇందిరాగాంధీకి అందజేసారు. ఎన్టీఆర్ 1975 నవరసాలను అద్భుతంగా పోషించగల అసమాన నటుడవు నీవంటూ..ఎన్టీఆర్ కు 'విశ్వవిఖ్యాత నటసార్వభౌమ' బిరుదును ఇచ్చి ఆశీర్వదించిన శ్రీశైల జగద్గురు పీఠాదిపతులు వాగీశ పండితారాధ్య శివాచార్యులు. 1977 జనవరి 14 – ఎన్టీఆర్ త్రిపాత్రాభినయం చేసన్తా.. స్వీయ దర్శకనిర్మాణంలో రూపొందించిన అజరామర చిత్రం 'దానవీరశూరకర్ణ' విడుదల. 1977 ఏప్రిల్ 28 – తెలుగు చలన చిత్రసీమలో కలెక్షన్ల రికార్డులను తిరగరాసి, సరికొత్త చరిత్ర సృష్టించిన 'అడవిరాముడు' చిత్రం విడుదల. 1977 నవంబర్ 19 – దివిసీమ ఉప్పెన తెలుగు నేల పై కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. ఎన్టీఆర్ ను తీవ్రంగా కదిలించి, పేదల కోసం ఏదైనా చేయాలని తపించేలా చేసిన ప్రకృతి ప్రకోపం అది. తోటి కళాకారులతో కలిసి జోలె పట్టి రూ.15 లక్షల నిధులను రామకృష్ణ మిషన్ ద్వారా బాధితులకు అందచేశారు ఎన్టీఆర్. 1978 విద్యా సాహిత్య సాంస్కృతిక విషయాలలో విశేషమైన కృషి చేసిన వారికి ప్రదానం చేసే ఆంధ్ర విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్.. 'కళాప్రపూర్ణ' బిరుదును అందుకున్నారు ఎన్టీఆర్.

**ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం :**

1980 అక్టోబర్ 30 – తనను ఎంతగానో అభిమానించి, ఆరాధించే తెలుగువారి రుణం ఎలా తీర్చుకోవాలి అన్న ఎన్టీఆర్ ఆలోచనకు ప్రేరణ ఇచ్చిన చిత్రం 'సర్దార్ పాపారాయుడు' విడుదల. ఇకపై నెలకు 15 రోజులు తెలుగుప్రజల సేవకు కేటాయిస్తానని ఎన్టీఆర్ విలేఖరుల సమావేశం పెట్టి ఊటీలో వెల్లడించారు.1982 మార్చి 21 సా 6.15 ని.లకు – రామకృష్ణ స్టూడియోలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో తన రాజకీయ రంగ ప్రవేశం గురించి ప్రకటించారు ఎన్టీఆర్. 1982 మార్చి 29 మధ్యాహ్నం గం.2.30 ని.లకు – హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో 'తెలుగుదేశం' పార్టీని ప్రకటించారు. ఎన్టీఆర్. 1982 ఏప్రిల్ 10,11 తేదీలు – హైదరాబాద్ నిజాం కాలేజ్ గ్రౌండ్ లో తెలుగుదేశం పార్టీ మొదటి బహిరంగ సభలు. 1982 మే 27, 28 తేదీలు – తిరుపతిలోని త్యాగరాయ మండపంలో యావద్భారతావని దృష్టిని ఆకర్షించిన మహానాడు తరహా సభలు. 1982 జూన్ 14 – తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడిగా ప్రజలను చైతన్య పరచడానికి ఎన్టీఆర్ మొదటి ప్రచార యాత్ర ప్రారంభమైంది. పాత చెవ్రొలెట్ వ్యానును రిపేరు చేయించి, దానిని ఒక కదిలే వేదికగా తయారు చేయించి 'చైతన్య రథం' అని నామకరణం చేసారు. ఎన్టీఆర్. ఎన్టీఆర్ చైతన్య రథానికి నందమూరి హరికృష్ణే సారథి. ఎన్టీఆర్ ఓ శ్రామికుడిలా ఖాకీ దుస్తులు ధరించి, నిరంతరం ప్రయాణిస్తూ తన ఉపన్యాసాలతో ప్రజల హృదయాలను దోచుకుంటే..ఆ వాహనాన్ని కొడుకు హరికృష్ణ నడుపుతూ..తండ్రి ఆశయాలకు చేదోడుగా నిలిచాడు. రాత్రి లేదు పగలు లేదు. నటుడిగా తాను సంపాదించిన ఐశ్వర్యం, కీర్తి, వైభవం అన్నిటినీ మరిచి సామాన్యుడి కోసం నడి రోడ్డు పై నిలిచాడు రామన్న. ఆ రోడ్డే ఆయనకు ఇల్లయ్యింది. తల్లి అయ్యింది. చెట్టు నీడే పడకగది అయ్యింది. "తెలుగుదేశం పిలుస్తోంది రా! కదలిరా!!" అన్న ఎన్టీఆర్ పిలుపు ప్రతి తెలుగు హృదయాన్ని తట్టి లేపింది. 1982 అక్టోబర్ 3 – ఎన్టీఆర్ రెండవ ప్రచార యాత్ర ప్రారంభం. నవంబర్ 26, 1982 వరకూ 55 రోజుల పాటు సాగిన ఈ 25 వేల కిలోమీటర్ల ప్రచార యాత్ర నభూతో– నభవిష్యతి. "చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా" అంటూ చైతన్య రథం కదిలి వస్తుంటే జనం పులకరించి పూనకమెత్తారు. సాగర తరంగాలై పోటెత్తారు. 1982 డిసెంబర్ 16 ఎన్టీఆర్ మూడవ ప్రచార యాత్ర. ఈ ప్రచారంలో 72 గంటల పాటు నిద్రాహారాలు మాని నిర్విరామంగా ప్రచారం సాగించి చరిత్ర సృష్టించారు. ఎన్టీఆర్ 1982 డిసెంబర్ 21 రాత్రి – "ప్రపంచంలో ఇంతవరకూ ఎవ్వరూ ఇంత తక్కువ సమయంలో ఇన్ని చోట్ల, ఇన్ని లక్షల ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించ లేదు" అంటూ ఎన్టీఆర్ గురించి బి.బి.సి తన వార్తా ప్రసారంలో గొప్పగా చెప్పింది. తెలుగు జాతి గురించి ప్రపంచానికి గొప్పగా వినిపించిన రోజది. 1983 జనవరి 5 – ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక విజయం. 1983 జనవరి 9 – ప్రజా స్వామ్య చరిత్రలోనే ప్రప్రథమంగా.. తనను ఎన్నుకున్న ప్రజల మధ్య ప్రజానేత ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ 10వ ముఖ్యమంత్రిగా బహిరంగ ప్రమాణ స్వీకారం.

**తెలుగునాట రామరాజ్య పాలన ప్రారంభం**

1983 ఏప్రిల్ 14 – ఉగాది నాడు తిరుపతి వేంకటేశ్వరుని సన్నిధిలో కాషాయ వస్త్రధారణతో రాజయోగిగా మారిన ఎన్టీఆర్. 1983 ఏప్రిల్ 14 – తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం స్థాపన. 1983 ఏప్రిల్ 27 – ప్రతిష్టాత్మక తెలుగుగంగ ప్రాజెక్టుకు శంకు స్థాపన. 1983 మే 27,28,29 – విజయ వాడలో తొలి మహానాడు. దేశంలోని జాతీయ, ప్రాంతీయ నేతలంతా హాజరు. 1983 జూలై 6 – దేశంలోనే మొదటిసారిగా కిలో 2 రూపాయల బియ్యం పథకం ప్రారంభం. 1984 మార్చి 23 – దేశ ప్రధాని ఇందిరా గాంధీతో కలిసి విజయవాడలో దూరదర్శన్ కేంద్రానికి ప్రారంభోత్సవం. 1984 జులై 18 – అమెరికాలో ఎన్టీఆర్ కు బైపాస్ సర్జరీ. 1984 ఆగస్టు 16 – ఎన్టీఆర్ ను తప్పించి నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రామ్ లాల్. 1984 ఆగస్టు – 'ప్రజాస్వామ్య పరిరక్షణ' పేరిట ఎన్టీఆర్ ప్రజాయాత్ర. ప్రజాస్వామ్యంలో జరిగిన అతిగొప్ప ప్రజావిప్లవంగా రూపొందింది. 1984 సెప్టెంబర్ 5 – ఎన్టీఆర్ ధర్మపత్ని బసవతారకమ్మను మద్రాసు అడయార్ లోని కాన్సర్ ఇన్స్టిట్యూట్ లో చేర్పించారు. నారా చంద్రబాబు నాయుడు బాధ్యత తీసుకుని ఎన్టీఆర్ వెంట 160 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని బలనిరూపణలో రుజువుచేసారు. 1984 సెప్టెంబర్ 15 – ముఖ్య మంత్రిగా మరోసారి పదవిని చేపట్టిన ఎన్టీఆర్. 1984 సెప్టెంబర్ 19 – ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్రలో మొదటి అవిశ్వాస తీర్మాన బలపరీక్షలో ఎన్టీఆర్ విజయం. 1984 అక్టోబర్ 1 సాయంత్రం గం.6. 15 నిమిషాలకు – మద్రాసులో శివైక్యం చెందిన బసవతారకమ్మ. 1984 నవంబర్ – 60 ఏళ్ళు పైబడిన భూమిలేని రైతులకు, రైతు కూలీలకు 'తెలుగు వ్యవసాయ కార్మిక సాదర సంక్షేమం' పథకం పేరిట దేశంలో మొదటి సారిగా నెలకు రూ.35 పింఛను. 1984 నవంబర్ 23 – ఆంధ్రప్రదేశ్ శాసనసభ రద్దు. 1984 డిసెంబర్ 27 – ప్రధాని ఇందిరా గాంధీ హత్యతో లోక్ సభకు మధ్యంతర ఎన్నికలు. దేశమంతా సానుభూతి పవనాలు వీచినా ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఎన్టీఆర్ ప్రభంజనం కొనసాగింది. తెలుగుదేశం పార్టీకి 30 పార్లమెంటు స్థానాలు దక్కాయి. భారత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షం స్థాయిని దక్కించుకుని ఈ ఘనతను సాధించిన మొదటి ప్రాంతీయ పార్టీగా రికార్డు సృష్టించింది తెలుగుదేశం. 1985 మార్చి 5 – ఆంధ్రప్రదేశ్ శాసనసభ మధ్యంతర ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం. 1985 మార్చి 9 – ముఖ్య మంత్రిగా మూడవసారి ప్రమాణస్వీకారం చేసిన ఎన్టీఆర్. 1985 ఏప్రిల్ 6 – తిరుపతి తిరుమల దేవస్థానం వారిచే నిత్యాన్నదాన మహత్కార్యానికి శ్రీకారం. 1985 శాసనమండలి రద్దు. 1985 రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా కరణం, మునసబు, పటేల్ పట్వారీ వ్యవస్థని రద్దు చేసి, మండల వ్యవస్థ ఏర్పాటు ద్వారా అధికార వికేంద్రీకరణకు బాటలు వేశారు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల రాజకీయ బానిస సంకెళ్లను తెంపి వారి చేతికి అధికార కరవాలం అందించిన సమ సమాజ వాది ఎన్టీఆర్. 1985 సెప్టెంబర్ 9 – దేశంలో మొదటి సారిగా తండ్రి ఆస్తిలో స్త్రీలకు సమాన హక్కు కల్పిస్తూ చట్టం. 1985 అక్టోబర్ – హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ లో ఏర్పాటు చేసేందుకు బుద్ధ విగ్రహ పనులు ప్రారంభం. 1985 డిసెంబర్ స్థానికేతరులను వారివారి ప్రాంతాలకు పంపడానికి 610 జీఓ జారీ. 1985 డిసెంబర్ 2 హైదరాబాద్‌లో శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు. ఏప్రిల్ 18, 1986 – దేశంలో మొదటిసారిగా రూ.165 కోట్లతో 1,70,000 నిరుపేద కుటుంబాలకు 'నీడ' పథకం కింద శాశ్వత గృహాలు కట్టించిన ఎన్టీఆర్. 1987 హర్యానా ఎన్నికల్లో దేవీలాల్ కు మద్దతుగా ప్రచారం. ఆ ఎన్నికల్లో భారీ విజయం సాధించి హర్యానా ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన దేవీలాల్. 1988 సెప్టెంబర్ 17 – మద్రాసు మెరీనా బీచ్ లో నేషనల్ ఫ్రంట్ మొదటి సమావేశం చైర్మన్ గా ఎన్టీఆర్ ను ఎన్నుకున్న నాయకులు. 1988 అక్టోబర్ 3 – ముంబైలో ఫ్రంట్ నేతల భారీ సభ. హర్యానా తలపాగా చుట్టుకుని ప్రసంగించిన ఎన్టీఆర్. 1989 జూన్ 18 – 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' చిత్ర నిర్మాణం ప్రారంభం. ఏడు సంవత్సరాల తర్వాత మళ్ళీ నటన ప్రారంభించిన ఎన్టీఆర్. 1989 – రాష్ట్ర శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం పరాజయం.

1993 ఏప్రిల్ 23 – ఎన్టీఆర్ నటించిన చివరి చిత్రం 'మేజర్ చంద్రకాంత్ణ విడుదల. 1994 డిసెంబర్ 12 – ఎన్టీఆర్ నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం. అదే రోజున ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు. 1996 జనవరి 18 – నందమూరి తారక రాముని అస్తమయం. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ ఉంటారు. ఎన్టీఆర్ తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టడమన్నది వెండి తెర చేసుకున్న మహద్భాగ్యం. అక్కడితో ఆగిపోకుండా రాజకీయాల్లోకి వచ్చి తెలుగు నేలకు, జాతికీ ప్రపంచ స్థాయి గుర్తింపు తేవడమే కాకుండా తెలుగు ప్రజలకు 'సేవ చేసే రాజకీయాల'ను పరిచయం చేసారు ఎన్టీఆర్. 2023 మే 28వ తేదీ శక పురుషుడు ఎన్టీఆర్ శత జయంతి రోజు. ఆ రోజుకు ఏడాది ముందు నుంచే ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోంది తెలుగుదేశం.



# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 10

సోమవారం 19 జనవరి 2025


## కోటలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట

నెల్లూరు జిల్లా కోట పట్టణం కోటమ్మ గుడి గిరిజన కాలనీ ప్రజల సమక్షంలో విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు పద్మశ్రీ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కోట మండల తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.



**ఎన్టీఆర్ అనేది మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం**

కాలనీలోని 70 మంది మహిళలకు జలీల్ అహ్మద్ దాతృత్యంలో చీరల పంపిణీ నిర్వహించారు. జలీల్ అహ్మద్ మాట్లాడుతూ.. వెండి తెర పై దేవుడు ప్రజల గుండెల్లో రాజు పదవికి కాదు ప్రజల కోసం బతికిన నాయకుడు ఎన్టీఆర్, ప్రపంచంలోనే ప్రతి తెలుగు వారికి సుపరిచితులు వెండితెర వెంకటేశ్వర్లు కారు చీకట్లో కాంతిరేఖ భయం ఎరగని భీశాలి నీతికి నిజాయితీకి మారు పేరు చలన చిత్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లెక్కించదగ్గ మకుటం లేని మహారాజు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలన అంటూ ప్రపంచంలోనే మొదటిసారి పెన్షన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రతి పేద వారికి కూడు, గూడు, గుడ్డ, ఏర్పాటు చేసి ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో.. రాజకీయానికి కొత్త అర్థం చెప్పిన మహా పురుషుడు, యుగా పురుషుడు, కలియుగ పురుషుడు, అయినా నందమూరి తారక రామారావు వర్ధంతిని ప్రజల మధ్యలో అది పేద ప్రజల మధ్యలో జరుపుకోవడం తమకెంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్, రైతు సంఘం అధ్యక్షులు మారం రెడ్డి.శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మర్రి. పోలయ్య, మీజూరు మల్లికార్జున్, పీఏసీఎస్ చైర్మన్ చాపల శ్రీనివాసులు, కోట మండలం బిసి సెల్ అధ్యక్షులు పురిని.శ్రీనివాసులు నాయబ్ భాషా, అక్బర్ బాషా, మస్తాన్ భాష, పల్లె మల్లు రామకృష్ణ, ఏఎంసి డైరెక్టర్ మరియు పార్లమెంట్ కార్యదర్శి సిద్ధప్ప రెడ్డి.పోలమ్మ, సుహాసిని, తల్లం.శ్రీనివాసులు, నంద మోహన్, కర్లపూడి.కోటేశ్వరరావు, అనూక్, చిరంజీవి, ప్రశాంత్, చల్లా సురేష్ , నాగేంద్ర, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...




## చంద్రగిరిలో ఘనంగా ఎన్టీఆర్ 30వర్ధంతి..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడునందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి బస్టాండ్ పరిధిలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలుఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మండల పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు సక్కూరుధనంజయ రెడ్డి సమక్షంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఎన్.టి. రామారావుతెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆదర్శప్రాయుడు అన్నారు. పేదలకు కిలో రెండు రూపాయల బియ్యం,పింఛన్లు,రైతుకు విద్యుత్తు,ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు,ఇలాంటి ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు మనకు అందజేసిన ఆదర్శమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి,శివకోటిరెడ్డి,గౌస్ బాషా,ఏ.జి.పల్లి బాల, కొండూరుప్రవీణ్ రాయల్,రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,ఉగ్రాణం గురునాథం రెడ్డి,డిష్ గోపి,శంకర్, కే.కారుణ్యమూర్తి,గ్యాస్ నాగరాజా,తదితరులు పాల్గొన్నారు.



## తోటోత్సవముతోముగిసిన సంక్రాంతి ఉత్సవాలు..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:



చంద్రగిరిలోఆదివారం తోటోత్సవముతో సంక్రాంతి సంబరాలు ముగిశాయి. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన ఆదివారంచంద్రగిరిగ్రామ దేవతశ్రీ మూలస్థాన ఎల్లమ్మదేవిని, మరియుద్రౌపతి సమేతఅర్జునుడు, భీముడు,నకుల సహదేవుల ఉత్సవమూర్తులనుచంద్రగిరి కొత్తపేట స్వర్ణముఖినది ఒడ్డున ఉన్న శ్రీ బ్రహ్మంగారి దేవాలయం వద్దకు తీసుకువచ్చి బంగారు ఆభరణాలు సువాసనలు కొలిపీ పుష్పాలతో సింగారించి వైభవపేతముగా తోటోత్సవమునుసందర్భంగా ఘనంగాపూజలు నిర్వహించిభక్తులకు దర్శన ఏర్పాట్లు గావించిరి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీబ్రహ్మంగారి దేవాలయమునందుగల ఈశ్వరుడు,ఆంజనేయ స్వామి,పోలేరమ్మ తల్లి,శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి, ద్రౌపతి సమేత అర్జునుడు భీముడు నకుల సహదేవుల దేవతలతో పాటుశ్రీ బ్రహ్మం గారిచిత్రపటానికి పూజలునిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకి అన్న ప్రసాదం వినియోగం గావించిరి. అనంతరం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ మరియు ద్రౌపతి సమేత అర్జునుడు భీముడు నకుల సహదేవుల ఉత్సవ మూర్తులను చంద్రగిరి పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమానికిఉభయ దారులుగాగాదంశెట్టి సురేంద్రబాబు కుటుంబ సభ్యులు మరియునరసింహుల శెట్టికుటుంబ సభ్యులు వ్యవహరిం చిరి. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ ఈవో కె .మమత,తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్డీఏ ప్రభుత్వం కక్ష్యపూరిత రాజకీయాలకు స్వస్తి పలకాలి

### వైకాపా తిరుపతి జిల్లా ప్రఛార కార్యదర్శి ఓడూరు.ఉజ్వల రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

ఎన్డీఏ ప్రభుత్వం కక్ష్యపూరిత రాజకీయాలను వీడాలని వైకాపా ప్రఛార కార్యదర్శి ఓడూరు ఉజ్వల రెడ్డి డిమాండ్ చేశారు. సత్యవేడు నియోజకవర్గంలో లేని అసాంప్రదాయ రాజకీయ సంస్కృతికి శ్రీకారం చుట్టవద్దని ఆయన హెచ్చరించారు. కేవీబీపురంలో 25 రోజుల తర్వాత కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొంటూ. ఈ చర్యను వైకాపా తీవ్రంగా ఖండిస్తోందని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని ఆలస్యంగా కేసులు నమోదు చేయడం కక్షసాధింపేనని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించకుండా..రాజకీయ వేధింపులకు పాల్పడటం సరికాదని ఉజ్వల రెడ్డి అన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వమే రాజకీయ ఒత్తిళ్లకు పాల్పడితే ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి చర్యలను వెంటనే నిలిపివేసి, సత్యవేడు నియోజకవర్గంలో శాంతియుత రాజకీయ వాతావరణాన్ని కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు...



## చిల్లకూరు గ్రామం మండల హెడ్ క్వార్టర్‌లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి - చిల్లకూరు

నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల కేంద్రంలోని చిల్లకూరు గ్రామం దర్గా సెంటర్ ప్రాంతంలో ఆదివారం తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నలుదిశల చాటిన మహనీయుడు, నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు.రాజశేఖర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ నీరజ పట్టాభిరామిరెడ్డి, చిల్లకూరు పిఏసిఎస్ అధ్యక్షులు కొండా.రామచంద్రారెడ్డి, దాసరి రాంప్రసాద్ యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జానకిరామిరెడ్డి, దువ్వూరు వినయ్ రెడ్డి, టీ.ఎన్.ఎస్.ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు కాటూరు నవీన్ చంద్ర చేతుల మీదుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లంకొండ సోమశేఖర్, మల్లికార్జున్, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, మునిశేఖర్ గౌడ్, రాజా, గంగాధర్, వినోద్, సుబ్బయ్య, సురేష్, మధు, బలరామయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు...



## సత్యవేడులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### - మహానాయకుడికి శంకర్ రెడ్డి ఘన నివాళి

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఆదివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి కార్యక్రమాన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పరమశివం , మాజీ ఎంపీపీ మస్తాన్ యాదవ్ , టౌన్ ప్రెసిడెంట్ షణ్ముగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానాయకుడు నందమూరి తారక రామారావు గారు ఒక సామాన్య వ్యక్తి కాదని, ఆయన ఒక కారణజన్ముడు, యుగపురుషుడని తెలిపారు, సినీ రంగంలో తిరుగులేని ధృవతారగా వెలిగిన ఎన్టీఆర్ గారు రాజకీయాల్లోనూ అజేయుడిగా నిలిచారని, వెండితెరపై దేవుడిగా కొలవబడిన ఆయన, రాజకీయ క్షేత్రంలో అడుగుపెట్టి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు, పేదల సంక్షేమమే పరమావధిగా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు చరిత్రను మలిచాయని, రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చడమే కాకుండా, సామాజిక భద్రతా పింఛన్లతో వృద్ధులు, అశక్తులకు కొండంత అండగా నిలిచారని గుర్తుచేశారు, అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా చేసిన సంస్కరణలు నేటికీ రాజకీయాలకు మార్గదర్శకంగా ఉన్నాయని, తరతరాల చరిత్రను తిరగరాసిన మహనీయుడు ఎన్టీఆర్ గారని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లడమే మన నిజమైన నివాళి అని, ఎన్టీఆర్ గారి ఆలోచనలు భావి తరాలకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని శంకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరదయ్యపాలెంలో ఎన్టిఆర్ కు ఘన నివాళి

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన యుగపురుషుడు కారణజన్ముడు సంక్షేమ పథకాల సృష్టికర్త పేదల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ కి టీడీపీ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వరదయ్యపాలెంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కంకణబద్దులు కావాలి. నరసరాజు పిలుపు నిచ్చారు. ప్రపంచంలో తెలుగుజాతి ఖ్యాతిని సగర్వంగా చాటి సినీ రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజుగా తెలుగు ప్రజల హృదయాల్లో ఆరాధ్యదైవంగా కొలువై సంక్షేమ పథకాల సృష్టికర్త పేదల పెన్నిధి ఎన్టీఆర్ జీవిత చరిత్ర ఆదర్శ ప్రాయం అని టీడీపీ అధ్యక్షుడు పిన్నమరెడ్డి.యుగంధర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి పన్నెంనిర్మల్ అన్నారు. వరదయ్యపాలెంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలను యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి పేదలకు అన్నదానం చేశారు. వరదయ్యపాలెంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని మాజీ టీడీపీ అధ్యక్షుడు నరసరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ అధ్యక్షులు జయచంద్ర నాయుడు, చలపతినాయుడు, సింగిల్ విండో చైర్మెన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డి, నాయకులు కరుణాకర్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, దాමురాయల్, సుబ్బు, కృష్ణమూర్తిరెడ్డి, రామలింగరెడ్డి ఎల్లా.కిషోర్, హరినాయుడు, శంకర్ , రమేష్ రెడ్డి, రమణయ్య, జయప్రకాష్, మాజీ సర్పంచ్ గోవిందయ్య, మురుగన్ తదితరులు పాల్గొన్నారు...

## నిజాయితీకి జర్నలిజమే ప్రజాభూమి బలం

- కోట మండలంలో ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ చింతామోహన్
- ప్రజల పక్షాన నిలిచే పత్రికగా ప్రజాభూమి
- గ్రామీణ స్థాయిలోనూ విశేష ఆదరణ
- జర్నలిజంలో విలువలు కాపాడుతున్న పత్రికగా రంగానికి అభినందనలు: మాజీ ఎంపీ చింతామోహన్

ప్రజాభూమి ప్రతినిధి - కోట




నిజాయితీతో కూడిన జర్నలిజం, ప్రజా సమస్యల పై నిరంతర పోరాటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజాభూమి దినపత్రిక క్యాలెండర్‌ను కోట మండలంలో ప్రజా భూమి దినపత్రిక గూడూరు ఆర్సి ఇంచార్జ్ కట్టా.జనార్దన్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ చింతామోహన్ చేతుల మీదుగా.. ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ.. ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ..బాధ్యతాయుత జర్నలిజాన్ని ప్రజాభూమి నిర్వహిస్తోందన్నారు. అధికారాల పక్షాన కాకుండా ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే ధైర్యమే ప్రజాభూమి అని ప్రత్యేకతగా పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలు, రైతుల ఆవేదనలు, సామాన్య ప్రజల గళాన్ని పత్రిక ద్వారా బయటకు తీసుకురావడంలో ప్రజాభూమి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిజంలో విలువలు కాపాడుకుంటూ ముందుకు సాగుతున్న పత్రికగా ప్రజాభూమి. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుందని తెలిపారు. కోట మండలంలో ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణకు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పత్రిక పాఠకులు హాజరై అభినందనలు తెలిపారు. ప్రజలతో కలిసి, ప్రజల కోసమే పని చేసే ప్రజాభూమి ప్రయాణం మరింత బలపడాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు...

## ఘనంగా కలిమిలి రాజేశ్వరి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

### -గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా నిర్వాహకుల కృషి

ప్రజా భూమి ప్రతినిధి- వెంకటగిరి టౌన్



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వెంకటగిరి రూరల్ మండలం అమ్మపాళెం పంచాయితీ పరిధిలోని జడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో వైఎస్ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి సతీమణి, దక్కిలి జడ్పిటిసి ,స్వర్గీయ శ్రీమతి కలిమిలి రాజేశ్వరి స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. అమ్మపాళెం సర్పంచ్ మస్తాన్ రెడ్డి ఇతర గ్రామ నాయకుల ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్‌కు వెంకటగిరి రూరల్ మండలంలోని 20 గ్రామ పంచాయతీల నుంచి మొత్తం 24 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఏడు రోజుల పాటు సాగిన ఈ పోటీలు గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని మరింతగా పెంపొందించాయి. ఫైనల్ మ్యాచ్‌కు చిలికంపాడు,అమ్మపాలెం గ్రామాల జట్లు చేరగా, ఆదివారం ఉదయం ఈ రెండు గ్రామాల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో చిలికంపాడుజట్టు విజేతగా నిలిచి కప్పుతో పాటు రూ.10,000 ప్రైజ్ మనీ సొంతం చేసుకుంది. రన్నర్‌గా నిలిచిన అమ్మపాలెం జట్టు రనర్ గా నిలవడంతో, కప్పుతో పాటు రూ.8,000 ప్రైజ్ మనీ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సేవా దృక్పథంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే కలిమిలి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం గ్రామీణ క్రీడలకు, యువత అభివృద్ధికి నిరంతరం సహకరిస్తోందని కొనియాడారు. అలాగే, సేవాభావంతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన స్వర్గీయ కలిమిలి రాజేశ్వరి గారి జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ టోర్నమెంట్ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ సిద్దవరం కుమార్, మండల వైసిపి మండల వైస్ ప్రెసిడెంట్ రాజారెడ్డి, వైసీపీ నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ములవాయిల వెంకటేశ్వర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

## పట్టాదారు పాస్ పుస్తకాల్లో పొరపాట్లకు ఆస్కారం ఉండరాదు

**-ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలి**

**-జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్**




**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

రీ--సర్వే పూర్తయిన చోట పట్టాదారు పాస్ పుస్తకాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండరాదని, ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం పెనుకొండ డివిజన్ లోని పరిగి, హిందూపురం తహసీల్దార్ కార్యాలయాలను జేసి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పరిగి మండలం యర్రగుంట, హిందూపురం మండలం చలివెందుల గ్రామాలకు సంబంధించిన రీ--సర్వే పట్టాదారు పాస్?పుస్తకాల ధృవీకరణ పనులను డిజిటల్ సిగ్నేచర్ దశ వరకు జేసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అంశాలలో తీసుకుంటున్న చర్యలపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం జేసి మాట్లాడుతూ, పట్టాదారు పాసు పుస్తకాలలో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి పట్టాదారు వ్యక్తిగత సమాచారం, అంశాలను జాగ్రత్తగా ధృవీకరించాలని సూచించారు. పట్టాదారుల పేరు, కులం, లింగం, ఆధార్ నంబర్, చిరునామా వంటి వివరాలతో పాటు, భూమి విస్తీర్ణాన్ని పూర్తిగా పరిశీలించి ధృవీకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రీ--సర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపరహితంగా ఉండాలని స్పష్టం చేశారు. అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసి, నిర్దేశిత గడువులోపే ధృవీకరణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. రీ--సర్వే ప్రక్రియ ద్వారా రైతులకు సరైన, ఖచ్చితమైన భూసంబంధిత హక్కులు అందేలా ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని జేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హసీనా సుల్తానా, పరిగి, హిందూపురం తహసిల్దార్ కార్యాలయాల వీఆర్వోలు, వీఆరచవతీతీచలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు ఘన నివాళులు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఆదివారం హిందూపురం రూరల్ మండల టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. హిందూపురం మండలం తూముకుంట పంచాయతీ, కిరికెర పంచాయతీల్లో ఎన్.టి.ఆర్. విగ్రహాల వద్ద ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల కోసం చేసిన సేవలను కొనియాడారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మండల టీడీపీ కన్వీనర్ హెచ్.ఎన్.రాము, టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షులు కొలకుంట ఆంజనప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనాహల్లి ఆనంద్, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, అరుణాచలరెడ్డి, మండల కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జి లు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న చిలకం మధుసూదన్ రెడ్డి

**ప్రజల సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించిన చిలకం**

**కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది**



**ప్రజాభూమి, ధర్మవరం**

ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలోని గంగిరెడ్డిపల్లి, కొడవాండ్లపల్లి, బూదనాంపల్లి గ్రామాలలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆదివారం పర్యటన నిర్వహించారు. ఈ పర్యటన సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలతో చిలకం మధుసూదన్ రెడ్డి నేరుగా మాట్లాడి వారి ప్రధాన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలు, వ్యవసాయ సంబంధిత ఇబ్బందులు వంటి పలు సమస్యలను చిలకం మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను పై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది అన్నారు. చిలకం మధుసూదన్ రెడ్డి గ్రామంలో పర్యటనలు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.



## ముదిగుబ్బలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

**ప్రజాభూమి, ముదిగుబ్బ**




మండల కేంద్రమైన ముదిగుబ్బలో ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతిని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిగుబ్బలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు రమేష్ బాబు, మండల కన్వీనర్ ప్రభాకర, సూరి, సోమల వినోద్, అన్నమనేని బాబి తదితరులుపాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగాఎన్టీఆర్ వర్ధంతి నిర్వహణ

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**




దివంగతినేత అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎవరు తొలగించలేరని జీలుగుమిల్లి మండల టిడిపి అధ్యక్షులు సుంకవెల్లి సాయి అన్నారు. జీలుగుమిల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 31వ వర్ధంతి సందర్భంగా ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలు మనలను మన్ననలు పొందిన నేతగా పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహనీయుడు తారకరామారావు ని తెలియజేశారు. ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ పథకాలు మొట్టమొదటిగా ప్రవేశపెట్టిన నాయకుడు నందమూరి తారక రామారావు ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కమిటీ పాల్గొన్నారు. స్వర్ణ వారి గూడెం పంచాయతీలో పాములు వారి గూడెంలో టిడిపి మండల మాజీ అధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పి అంకంపాలెం పంచాయతీలు ఎంపీటీసీ నాలి శ్రీను కార్యక్రమాలు నిర్వహింప చేశారు. దర్భ గూడెం గ్రామంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని 12 పంచాయతీలలో నాయకులు వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన తెలుగు తమ్ముళ్లు



**ప్రజాభూమి ప్రతినిధి ఎటపాక**

నెల్లిపాక గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈరోజు నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ నిరుపేదలకు ఆహార భద్రత , పక్క ఆవాసం కల్పించడమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండెల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న దైవం అని కొనియాడారు . ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు , పాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో. సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాటి చలపతి రావు , కిలారి వెంకన్న , పుట్టి రమేష్ ,నలజాల శ్రీకాంత్,కణితి మధు,పురేటి వెంకన్న, ఏలూరు వెంకన్న, జనసేన మండల అధ్యక్షులు గంగాధర్ , రెడ్డి రామకృష్ణ, గొండెల నరేష్ ,మండలపు రామారావు, ముప్పాల చిన్న వెంకన్న, సూర్యనారాయణ. నూకల దివ్య, మాణిక్యాల వీరస్వామి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ఘనంగా వర్ధంతి వేడుకలు.

**పలువురు టిడిపి నాయకులు రక్త దానం.**




ప్రజా భూమి,లేపాక్షి: మండల కేంద్రమైన లేపాక్షిలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ ఈడిగ జయప్ప, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎం ఆనంద్ కుమార్లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలలకే అధికారంలోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పలువురు తెలుగుదేశం నాయకులు వీరశేఖర్, గోవిందు తదితరులు రక్తదానం చేశారు.



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**ప్రజాభూమి, పుట్లూరు.**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆ మహనీయునికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీబుక్కరాయసముద్రం మండలం, నీలారెడ్డిపల్లి గ్రామం యందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ 6 మండలాల టీడీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి ఎన్టీఆర్ గారి విగ్రహానికి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంపొందించి, తెలుగు ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చేశారు. దేశ రాజకీయాల్లో తెలుగు వాళ్ళు తీసిపోరని, ఢిల్లీ గద్దె మీద తెలుగుబిడ్డను కూర్చో పెట్టేందుకు రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇచ్చారు.పేదలకు రూ.2/-కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి, ప్రతి పేదవారి ఆకలి తీర్చిన "పేదల దైవం అన్న ఎన్టీఆర్". పేదవారి కోసం దేశంలోనే ప్రప్రథముగా పక్కా ఇళ్లు కట్టించిన ఘనత ఎన్టీఆర్ గారిదేనన్నారు. వృద్ధాప్యంలో ఉన్నవారికి ఆసరాగా, భర్తను కోల్పోయిన మహిళలకు అండగా, దివ్యఅంగులకు చేయూత గా పెన్షన్లు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారు. బడికి వెళ్లే ఏ బిడ్డా ఆకలితో ఉండకూడదని "మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారు. గురుకుల పాఠశాలలను ప్రారంభించి, పేద విద్యార్థులకు విద్యను అందించిన పేదల పెన్నిధి అన్న ఎన్టీఆర్. అధికారంలో బీసీ లకు ఆనాడే 20% రిజర్వేషన్లు కల్పించి, బలహీన వర్గాలకు అధికారాన్ని చేరువ చేసిన ఘనత ఎన్టీఆర్ గారిదేనన్నారు. దళితులకు రాజకీయ రిజర్వేషన్లు యస్.సి. లకు 14% నుండి 15%, ఎస్టీ లకు 4% నుండి 6% వరకు పెంచారు. అలాగే మైనారిటీలకు రాజకీయంగా స్థానిక సంస్థలలో కో-ఆప్షన్ పదవులు కల్పించి, మైనార్టీ లకు రాజకీయ అవకాశాలు కల్పించారు.మహిళలు కు ఆస్థి లో సమాన హక్కులు కల్పించి, "అన్నా" అనే పదానికి నిర్వచనం చెప్పిన మహానుభావుడు ఎన్టీఆర్. మహిళా విశ్వవిద్యాలయం స్థాపించి, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారు. వ్యవసాయ భూమికి శిస్తు రద్దు చేశారు. రైతాంగం తమ భూముల వివరాల కోసం రెవెన్యూ అధికారుల పై ఆధారపడకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి, యాజమాన్య హక్కుని కల్పించారు. బ్రిటిష్ వారు వదిలి వెళ్ళిన తాలూకా వ్యవస్థ ను రద్దు చేసి, ప్రభుత్వ పరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండాలని మండలాలు ఏర్పాటు చేసిన పరిపాలనా దక్షుడు అన్న ఎన్టీఆర్ గారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ కేశవులకు అత్యంత ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు!

**మూడవ జాతీయ పురస్కారం పట్ల ప్రశంసల వెల్లువ!**

**ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి**



ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా పనిచేసిన డాక్టర్ కేశవులకు మరో మారు తన అత్యున్నత సేవలకు గుర్తింపుతో జాతీయ అవార్డు దక్కింది. కోల్ కత్తా లో జరిగిన ఐఏపి 63వ జాతీయ సదస్సులో ప్రెసిడెంట్ అవార్డును డాక్టర్ కేశవులకు అందచేశారు. డాక్టర్ కేశవులకు అవార్డులు కొత్త కాదు. 2024లో కొచ్చిన్ లో జరిగిన 61వ ఐఏపి సదస్సులో సోషల్ చాంపియన్ అవార్డు, 2025 హైదరాబాద్ సదస్సులో ను జాతీయ స్థాయి అవార్డును దక్కింది. తాజాగా అత్యంత ప్రతిష్ట అవార్డు దక్కించికోవడం పట్ల వివిధ వర్గాల నుండి అభినందనలు వెల్లు వెత్తుతు న్నాయి. డాక్టర్ కేశవులు గతంలో బిపినచవతీతీచ రాష్ట్ర కోఆర్డినేటర్ గా పనిచేయడం తో పాటు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి పురోభివృద్ధికి సేవలు అందించి అందరి మన్నలు పొందారు. తన వ్యయం తో చిన్నపిల్లల ఉద్యానం ఏర్పాటు చేసి ప్రత్యేకత చాటుకున్నారు. తల్లిపాల విశిష్ట ను డాక్టర్ కేశవులు ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పారు.

## తెలుగు భాషను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్.

**ప్రజాభూమి, ఎన్ పి కుంట**



తెలుగు భాషను ప్రపంచానికి పరిచయం చేసి తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచ నలు దిక్కులకు వ్యాపింప చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని తెలుగుదేశం నాయకులు కొనియాడారు ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ ఆవరణం నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సంస్కరణలను మరొకసారి నెమరు వేసుకున్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం అనే నినాదంతో తెలుగు గడ్డపై సగర్వంగా తెలుగు జెండాను ఎగురవేసిన ధీశాలి. పేదవాడి ఆకలి తీర్చడానికి రెండు రూపాయలకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, ఆస్తిలో మహిళలకు సమాన వాటా మహిళల కోసం పద్మావతి యూనివర్సిటీ స్థాపన మరియు గురుకుల విద్యా విధానం ప్రారంభం మరియు ప్రజల కు అందుబాటులోకి పాలన ఉండేందుకు మండల వ్యవస్థను స్థాపించిన వ్యక్తి రెడ్డి మరియు కరణాలు వ్యవస్థను రద్దు చేసిన వారు విప్లవాత్మక నిర్ణయాలతో పాలనలో తనదైన ముద్ర వేశారు. సంక్షేమ రాజ్య స్థాపన కోసం ఆయన చేసిన కృషి నేటికీ అనేక పథకాలకు దిక్సూచిగా నిలుస్తోంది. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా, తెలుగు వారు ఉన్నంత కాలం ఆయన కీర్తి అజరామరం. ఆదివారం ఆయన వర్ధంతి వేళ, ఆ మహనీయుని స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనలో సాగడమే మనం ఇచ్చే నిజమైన నివాళి. అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, దండే రవిశంకర్, తెలుగు యువత మండల అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్, దండోరా రెడ్డప్ప, రామిరెడ్డి, నరసింహారెడ్డి, రామానుజులు, మధు, గంగులప్ప, ప్రసాద్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ళ ఆవిర్భావ దినోత్సవం కి కదిలి వెళ్లిన కాకినాడ జిల్లా నాయకులు కార్యకర్తలు.

**ప్రజా భూమి ప్రతినిధి సామర్లకోట**




భారతదేశంలో సిపిఐ కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి నూరేళ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆ పార్టీ నిర్ణయించింది. దీనిలో భాగంగా సిపిఐ పార్టీ ఆవిర్భవ దినోత్సవ నూరేళ్ల పండుగని తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్నారు. సిపిఐ కమ్యూనిస్టు పార్టీ జరుపుకుంటున్న నూరేళ్ళ ఆవిర్భావ దినోత్సవానికి కాకినాడ జిల్లా నుండి అనేకమంది నాయకులు కార్యకర్తలు ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఆ మహా సభను విజయవంతం చేసేందుకు కాకినాడ జిల్లా సిపిఐ కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ ఆధ్వర్యంలో సామర్లకోట నుండి బయలుదేరుతున్న బస్సులను సిపిఐ జెండా ని ఊపి ఆయన ప్రారంభించారు అలాగే సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ది రెడ్ల సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### బిడ్డని సంకలో పెట్టుకుని భుజాన బ్యాగ్ వేసుకొని ట్రాఫిక్ క్లియర్ చేసిన...

## మహిళా కానిస్టేబుల్ న్ని అభినందించిన ప్రయాణికులు

**ప్రజా భూమి ప్రతినిధి సామర్లకోట**



సామర్లకోట లో భారీ ట్రాఫిక్ జామ్మావడం తో ప్రయాణికులు నాన్న అవసరంతో మహిళా కానిస్టేబుల్ బిడ్డను సంకలో పెట్టుకుని భుజాన బ్యాగ్ తగిలించుకొని ట్రాక్ క్లియర్ చేసిన మహిళా కానిస్టేబుల్ ని పలువురు ప్రసంగించారు. ఈ సంఘటన సంబంధించి వివరాలలో ఉన్నాయి. సామర్లకోటలో శనివారం భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర అగచోట్ల గురవుతున్నారు. ఇంతలో ఒక మహిళా కానిస్టేబుల్ బిడ్డను సంకలో పెట్టుకుని ట్రాఫిక్ క్లియర్ చేయటం ప్రయాణికులను ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్న మహిళా కానిస్టేబుల్ కి సామర్లకోట తో సంబంధం లేకపోవడం విశేషం. ఆమె రంగంపేట పోలీస్ స్టేషన్ కు చెందిన మహిళ కానిస్టేబుల్ అయినప్పటికీ, ట్రాఫిక్ పరిస్థితిని గుర్తించి వెంటనే బాధ్యతగా ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఒకపక్క బిడ్డను చంకలో పెట్టుకుని మరో పక్క ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న మహిళా కానిస్టేబుల్ సేవల పట్ల ప్రజలు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు

## ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ వైభోగల సుబ్బారావు

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఏలేశ్వరం మండలంలో పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మాల కొండయ్య ఆసుపత్రి వద్దగల నందమూరి తారక రామారావు విగ్రహానికి ఏలేశ్వరం కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ వైభోగుల సుబ్బారావు మాజీ ఎంపిటిసి సభ్యులు బూర్ల సత్తిబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లాన్ని శ్రీను వాకాడ కనకరాజు రేఖ గంగాధర్ వైబోగుల చిన్ని పెనుగొండ నాగేశ్వరరావు విసరపు శ్రీను వైభోగల సూర్యనారాయణ బాలిశెట్టి శ్రీను వీరబాబు తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వైభోగుల సుబ్బారావు మాట్లాడుతూ ఆనాడు కిలో రెండు రూపాయలు బియ్యం ఇచ్చి పేదల ఆకలిని తీర్చిన మహానుభావుడు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నాంది పలికిన మహా నాయకుడు అని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి గా రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు తెచ్చి ఎంతో మంది పేదవాళ్లలో వెలుగు నింపాలని రాజకీయం అంటే తెలియని పరిస్థితిలో రాజకీయం అంటే ఇలా ఉంటుందని వెల్లడి చేసిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ రాష్ట్ర చేసిన ఎన్నో ప్రయోజనాలను ఈ సందర్భంగా నెంబరు వేసుకున్నారు.

## ఎన్టీఆర్ పట్టుదలే తెదేపా విజయానికి తారకమంత్రం

**- సంక్షేమ పథకాలతో ప్రజాక్షేమం ఖాయం**

**- కిలో.రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టింది అన్న ఎన్టీఆర్..**

**- అన్న అడుగుజాడల్లో నడుద్దాం ఆశయాలను నెరవేరుద్దాం...**

**- ఎన్టీఆర్ వర్ధంతి సభలో మహమ్మద్ జమాల్ ఖాన్**




**- ప్రజా భూమి ప్రతినిధి చింతూరు**

తలపెట్టిన పనిని పూర్తి చేయడంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , అన్న నందమూరి తారకరామారావు పట్టుదల, స్ఫూర్తి తెదేపా పార్టీ విజయానికి తారక మంత్రంలా పని చేసిందని , దాన్ని పాటించడమే యుగపురుషుడికి అందరూ ఇచ్చే ఘననివాళి అని చింతూరు టిడిపి మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారశీ టిడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి సభ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భౌతికంగా ప్రజలకు దూరమై 30 ఏళ్ళు అయ్యిందని, అయినా జన హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. తెలుగు జాతి వారికి తెలుగు వారుగా గుర్తింపు లేక మద్రాసీలుగా ముద్రపడినప్పుడు ఎన్టీఆర్ ఆ ముద్రను తుడిచివేశారని, తెలుగు జాతి యశస్సును దశదిశలా చాటారని ఉద్ఘాటించారు. సినీ రంగంలో పౌరాణిక పాత్రలకు ఆయన జీవం పోశారని, ఒకప్రక్క శ్రీకృష్ణుడు , రాముడుగా, మరోవైపు సాంఘిక చిత్ర కథా నాయకుడుగా, ప్రజల మనస్సులపై ప్రగాఢ ముద్రవేశారని, దుర్యోధనుడు, రావణుడు లాంటి ప్రతినాయక పాత్రలకు ఔన్నత్యం చేకూర్చి మెప్పించారన్నారు. కిలో.రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టి పేదలకు కడుపునిండా అన్నం తినే అవకాశం కల్పించారని, నిరుపేదలకు తొలిసారిగా దేశంలో పక్కా ఇళ్లు నిర్మించి అందజేసింది అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అన్నగారి బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి , అంతేకాకుండా ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. సకాలంలో పేదలకు రేషన్ , ఫించన్లు అందజేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎండిజహంగీర్, సీనియర్ నాయకులు ఆకోజి నుకాచారి, ఎస్కే జానీ, తుర్రం చిన్న ముత్తయ్య, క్లస్టర్ ఇంచార్జ్ ఓబిళ్ళ నేని నరసింహారావు చౌదరి, ఆనికి చంద్రయ్య, మంగ వేణి,పొదిలి రామారావు, ముత్యాల శ్రీరామ్, మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాల్మన్ రాజు, ఎండి రియాజ్, జాఫర్, సర్పంచ్ సోడే శ్రీనివాసరావు. పార్టీ కార్యకర్తలు బిజెపి నాయకులు దాసరి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
సోమవారం, జనవరి 19, 2026


# విగ్రహాలు ఉండగలిగే స్థాయి అంబేద్కర్ ఎన్టీఆర్ లకు మాత్రమే ఉంది





**సమాజంలో మార్పులకు వారే నాంది పలికారు.. పరిటాల శ్రీరామ్**
**ధర్మవరంలో పెద్ద ఎత్తున ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం**
**పార్టీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు వందలాది మందితో ర్యాలీ**

ప్రజాభూమి, ధర్మవరం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విగ్రహాలు ఉండగలిగే స్థాయి ఉన్న వ్యక్తులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. పట్టణంలోని గాంధీ నగర్ లో ఉన్న టిడిపి కార్యాలయంలో శ్రీరామ్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంత రం పార్టీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు వందలాది మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. <
అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తపేటలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గతరాత్రి ధర్మవరం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నాటక ప్రదర్శన నిర్వహించారు. ఇది పట్టణ వాసులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక మార్పు చూపించిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చార న్నారు. ఎన్టీఆర్ ఆరోజు తీసుకొచ్చిన మార్పు ప్రతి ఒక్కరి జీవితంలో కనిపిస్తోందన్నారు. ఈ రాష్ట్రంలో ఎక్కడ ఎన్టీఆర్ విగ్రహం కనపడినా అక్కడ ఒక స్ఫూర్తిగా మనకు దిశా నిర్దేశం చేస్తున్నట్లు ఉంటుందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించారన్నారు. ఆయన కలలు కన్న విధంగా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన స్థానం ఉండాలని ఎన్టీఆర్ పరితపించార న్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఆయన్ని ఒక గొప్ప నాయకుడిగా చూస్తున్నా రన్నారు. ఏ పార్టీలో ఉన్న వారైనా సరే ఆయన్ని గౌరవించే పరిస్థితి ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చాలామంది నాయకులకు ఆయన రాజకీయ అవకాశాలు కల్పించారని, వారున్న స్థానానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్టీఆర్ కారణమని గర్వంగా చెప్పుకుంటార న్నారు. ఎన్టీఆర్ తీసుకొచ్చిన మార్పును సద్వినియోగం చేసుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం ముందుకు నడవాలని పిలుపుని చ్చారు. తెలుగు రాష్ట్రాలు ఉన్నంతవరకు ఎన్టీఆర్ అనే పేరు చిరస్మరణీయంగా ఉంటుందని శ్రీరామ్ అన్నారు.

# ఆత్మ గౌరవాన్ని నింపిన మహా నటుడు ఎన్టీఆర్




**-ఘనంగా నివాళులర్పించిన టిడిపి శ్రేణులు -తెలుగు తమ్ముళ్ల రక్తదానం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానటుడు నందమూరి తారక రామారావు అంటూ టిడిపి నేతలు పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులతో పాటు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ఇటు రాజకీయ రంగంలో అటు సినిమా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న విలక్ష ణమైన వ్యక్తి ఎన్టీఆర్ అంటూ కొరియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన గొప్ప రాజకీయ నాయకుడన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని భావించి అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించి, తెలుగు చలనచిత్ర, రాజకీయ రంగాలలో చెరగని ముద్ర వేశారని చెప్పారు. నటుడిగా, నాయకుడిగా తెలుగువారి జీవితాల్లో భాగమై, ఆయన వారసత్వం నేటికీ తెలుగు ప్రజలకు స్ఫూర్తిదాయకని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఒక యుగపురుషుడని, ఆయన తెలుగు వారికి ఒక గొప్ప ఆస్తి, ఆయన జీవితం, కళ, రాజకీయ ప్రస్థానం తెలుగు వారి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన అధ్యాయాలని తెలియజేశారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్టీ శ్రేణులు ప్రజాసేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో తెలుగు తమ్ముళ్లు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, టిడీపీ నాయకులు, కన్వీనర్లు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, ఎఫ్.పి. షాప్ డీలర్లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) చట్టాన్ని కొనసాగించాలి



**కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండలం లోని చిన్నకుడాలలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ,లింగాల మండలాద్యక్షులు మోయిల్ల.శివ శంకర్ రెడ్డి ల అధ్వర్యంలో ఆదివారం మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసా గించాలని ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వ హయంలో ఆచరణ లోకి వచ్చిన పథ కానికి ఇప్పుడు బిజెపి ప్రభుత్వం నీరు కారుస్తుం దని అన్నారు అంతేకాకుండా ఈ పథకాన్ని 2006 ఫిబ్రవరి 2 తేదీన బండ్లపల్లె గ్రామంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ , కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ , వైయస్ రాజశేఖర్ రెడ్డి లు ప్రారంభించారు పేద బడుగు బలహీనవర్గాలకు మేలు చేసే విధంగా ఈ పథకాన్ని రూపొందిస్తే ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం లేకుండా చేయాలని చూస్తుంది అన్నారు అంతేకాకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తా రన్నారు .ఈ కార్యక్రమంలో పులివెందుల మండలా ధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి,పులివెందుల నగర ఉపాధ్యక్షులు చంద్ర బాబు కాంగ్రెస్ నాయకులు సాయి,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లీ దేవాలయ అర్చక బాధ్యతలు స్వీకరణ

**చేల్లు గంగన్న కుటుంబం నుంచి ఆదిమూలం చిన్నప్ప కుటుంబం అర్చక బాధ్యతలు స్వీకరణ**



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా
లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం లో వెలసినటువంటి శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం నందు ఎన్నో సంవత్సరాలుగా అనాదిగా వస్తున్నటువంటి సాంప్రదాయ ప్రకారం యాదవ సోదరుల మూడు కుటుంబాల అర్చకుల మార్పు గంగమ్మ జాతరకు నెల ముందు జరిగే పార్వేట ఉత్సవం ముందు రోజు అర్చకుల మార్పు మూడు కుటుంబాల నుండి మారుతూ అర్చక బాధితులు స్వీకరిస్తారు గంగమ్మ జాతరకు 2025 వ సంవత్సరం అర్చకులుగా పనిచేసిన చెల్లు గంగన్న తండ్రి బసన్న నుండి ఆదిమూలం చిన్నప్ప తండ్రి గంగన్న కు శ్రీ శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కే శ్రీనివాసులు సమక్షంలో 2026 జాతరకు అర్చకత్వం బాధ్యతలు స్వీకరించారు 2026 సంవత్సరంలో ఫిబ్రవరి మాసంలో అత్యంత అంగరంగ వైభవంగా జరుగు గంగమ్మ జాతర మరియు సంవత్సరం కాలానికి ఆలయం నందు అర్చకులుగా ఆదిమూలం చిన్నప్ప కుటుంబం అర్చకులుగా సేవ చేయనున్నారు ఈ కార్యక్రమంలో సహాయక సంచాలకులు అనురాధ ఆలయ ఈవో శ్రీనివాసులు అర్చకులు ఆదిమూలం రామచంద్ర ,ఆదిమూలం సుబ్బయ్య ,ఆదిమూలం రెడ్డి శేఖర్, సోడి వెంకటేశ్వర యాదవ్ గురు స్వామి ,మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**-మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. ఇందులో భాగంగా వీధి కుక్కల నియంత్రణ, రేబీస్ నివారణ, ప్రజా భద్రత లక్ష్యంగా ఏబీసీ (అనిమల్ బర్త్ కంట్రోల్), ఏఆర్వీ (యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్) కార్యక్రమాలు గత శుక్రవారం నుండి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నెల 16వ తేదీన పురపాలక సంఘం పరిధిలో మొత్తం 30 వీధి కుక్కలను నిబంధనల ప్రకారం సురక్షితంగా పట్టుకుని ఆయా కుక్కలకు నిబంధనల మేరకు శస్త్ర చికిత్స (స్టెరిలైజేషన్) ఏఆర్వీ టీకాలు వేయించినట్లు తెలిపారు. ఈ కుక్కలను చికిత్స పూర్తైన అనంతరం వచ్చే శుక్రవారం తమ తమ ప్రాంతాల్లో తిరిగి విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. వీధి కుక్కల సంఖ్య నియంత్రణ, రేబీస్ వ్యాధి నివారణ, ప్రజా ఆరోగ్యం, పరిశుభ్రత పరిరక్షణ కోసం మానవీయంగా, ప్రణాళికా బద్ధంగా అమలు చేయడం జరుగుతోందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున వివరించారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో పురపాలక సంఘం సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు.




## బాల్య వివాహాలతో అనర్థాలు

**-ప్రోత్సహిస్తే చట్టరీత్యా చర్యలు-అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అభం,శుభం తెలియని వయసులో వివాహాలు చేయడం వల్ల ఎన్నో అనర్థాలు చోటుచేసుకుంటాయని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహించినా, చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుం దని తెలిపారు. ఆదివారం స్థానిక సిఅండ్ ఐజి మిషన్ చర్చిలో బాల్యవివాహాల నిర్మూలనపై చర్చి కార్యదర్శి ఐజక్ పాల్ నేతృత్వంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, తల్లిదండ్రుల తొందరపాటు చర్యలతో బాల్యవివాహాలు చేయడం వల్ల చిన్న వయసులోనే అమ్మాయిలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలను వివాహ వయసుగా నిర్ధారించడం జరిగిందన్నారు. ప్రధానంగా అమ్మాయిలు బాగా చదువుకున్న తర్వాత లేదా ఆర్థికంగా ఎదిగిన సమయంలో వివాహాలను చేస్తే ఆయా కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. వివాహాల సందర్భంగా జారీచేసి ధ్రువీకరణ పత్రాల విషయంపై అమ్మాయి, అబ్బాయిల వయస్సు పరిగణలోకి తీసుకోవాలని చర్చి పెద్దలకు న్యాయమూర్తి సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సైతం బాల్య వివాహాలు పెరిగిపోవడంతో ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు చర్చలు, మసీదులు, దేవాలయాల్లో అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు.

చిన్న వయసులోనే వివాహాలను చేయడం వల్ల అమ్మాయిలకు అనారోగ్య సమస్యలు కూడా ఎదురవుతాయని పేర్కొన్నారు. దీనికి తోడు చిన్న వయసులోని అనేక ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుందన్నారు. సరైన సమయంలో మాత్రమే తల్లిదండ్రులు తమ పిల్లలకు వివాహాలను చేయాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. ఎక్కడైనా ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, మండల న్యాయ సేవాధికారి సంస్థకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సమాజం పట్ల బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలను అరికట్టేందుకు తమ వంతు సహకారం అందించాలని న్యాయమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సురేష్, చర్చి ప్రతినిధులు విజయభాస్కర్, త్యాగరాజ్, శాంతపాల్, భాస్కర్, న్యాయవాదులు సుదర్శన్, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యోగివేమన జయంతి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజాకవి, విశ్వయెగి శ్రీ మహా యెగివేమా రెడ్డి 614వ జయంతి వేడుకల ఏర్పాట్లను ఆదివారం కొండూరు వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఇందులో భాగంగా బెంగళూరు రోడ్డు లో ఉన్న వేమన విగ్రహం వద్ద గతంలో మిగిలిన పనులను ప్రారంభించి సుమారు రూ.1.70 లక్షల సొంత నిధులు వె చ్చించి సుందరీకరణ చేయిస్తున్నారు. ఇందుకు సంబంధించి వేణుగోపాల్ రెడ్డి ఆయా పనులను పరిశీ లించి పలు సూచనలు చేశారు.
యోగి వేమారెడ్డి జయంతి వేడుకలకు రెడ్డి కులస్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు రెడ్డి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను విధ్వంసం చేస్తున్న ప్రభుత్వాలు

**-నేషనల్ పీపుల్స్ పార్లమెంట్ గోడ పత్రికల ఆవిష్కరణ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం (ఎన్.ఈ.పి), 2020 గత నాలుగేళ్లగా అమలవుతూ దేశంలోని విద్యా వ్యవస్థను మరింతగా విధ్వంసం చేసిందని ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ (ఎఐఎస్ఈసి) కమిటి జిల్లా కన్వీనర్ కె మల్లిక్ దత్ కుమార్ పేర్కొన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విద్యా విధానానికి ప్రత్యామ్నాయంగా ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటి ఆధ్వర్యంలో విద్యావేత్తలు, విద్యారంగ నిపుణులు, మేధావులతో కూడిన నిపుణుల బృందం పీపుల్స్ ఎడ్యుకేషన్ పాలసీ (పిఈపి) 2026 ముసాయిదాను రూపొందించిందని, దానికి తుది రూపం ఇవ్వడానికి ఈ నెల 24వ తేదీన బెంగళూరులో "నేషనల్ పీపుల్స్ పార్లమెంట్" కార్యక్రమం జరుగుతోందని తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంజిఎం పాఠశాల సమీపంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ నెల 24 న జరిగే పీపుల్స్ పార్లమెంట్ కార్యక్ర మంలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి 1000 మంది ప్రతినిధులు పాల్గొని, కూలంకషంగా చర్చించి, మన దేశానికి అవసరమైన విద్యా విధానాన్ని ప్రజాస్వామ్యయుతంగా ఆమోదిస్తారని తెలిపారు. ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం ఎన్ఈపి-2020 ని ప్రవేశపెట్టిన ప్పుడు విస్తృతంగా చర్చలు నిర్వహించలేదని, కనీసం పార్లమెంటు ఆమోదం పొందకుండా అత్యంత అప్రజాస్వామికంగా కేవలం క్యాబినెట్ ఆమోదంతోనే అమలు చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ శక్తుల ఆదేశాల మేరకు బ్యూరోక్రాట్లు ఎన్ఈపి 2020ను తయారు చేశారని, దీంతో ప్రభుత్వరంగం లోని విద్యా సంస్థలను దెబ్బతీసే చర్యలు ముమ్మరమై, విద్య పూర్తిస్థాయి ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ వైపుగా మళ్ళుతోందన్నారు. మన రాష్ట్రంలో ఈ విద్యా విధానం చాలా వేగంగా అమలు కావడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు వేల సంఖ్యలో మూతపడ్డాయని, 12 వేలకు పైగా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయని, డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలు కుప్పకూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ విద్యా విధానానికి పూర్తి భిన్నంగా, విద్య అనేది ప్రభుత్వం యొక్క తప్పనిసరి ముఖ్య బాధ్యతగా ఉండాలని, కేంద్ర బడ్జెట్లో కనీసం 10 శాతం, జీడీపీలో 6 శాతం, రాష్ట్రాల బడ్జెట్లో 30 శాతం విద్యకు కేటాయించాలని, విద్యలో వ్యాపారీకరణ, మతతత్వీకరణ, కేంద్రీకరణ మరియు వివక్షతల వంటి ధోరణులకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని, మాతృభాష లో విద్యా బోధన, ఇంగ్లీషును ప్రాథమిక స్థాయి నుండి బాగా నేర్పించే ద్విభాషా సూత్రం ఉండాలని, ధనిక, పేద వ్యత్యాసం లేకుండా ప్రతీ విద్యార్థికి సమానమైన, సార్వత్రిక విద్య లభించాలనే తదితర ముఖ్య లక్ష్యాలతో పీపుల్స్ ఎడ్యుకేషన్ పాలసీ (పిఈపి) 2026 ని రూపొందించినట్లు తెలిపారు. బెంగుళూరు లోని రామయ్య ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అపెక్స్ ఆడిటోరియంలో జరుగనున్న ఈ చారిత్రక పీపుల్స్ పార్లమెంట్ ను యూజీసీ పూర్వ చైర్మెన్ ప్రొఫెసర్ సుఖదేవ్ తోరట్ ప్రారంభిస్తారని, వివిధ యూనివర్శిటీల మాజీ వైస్ ఛాన్సలర్లు, సీనియర్ ప్రొఫెసర్స్ ప్రసంగిస్తారని తెలియజేశారు. పిఈపి 2026 ను ఆమోదించిన అనంతరం దాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించి, నిర్ణీత గడువులోగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మరో దశ ఉద్యమం ప్రారంభించే "బెంగళూరు డిక్లరేషన్" వెలువ డుతుందని కూడా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యను ప్రేమించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు రవికుమార్, సురేంద్రనాథ్ రెడ్డి, సుధీంద్ర, సిఎల్ రామకృష్ణారెడ్డి, సభ్యులు రామాంజనేయులు, త్రిశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధిపై అపోహలు విడనాడాలి

**-144 మందికి వైద్య పరీక్షలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
మూర్ఛ వ్యాధిపై ఉన్న అపోహలను విడనాడి క్రమం తప్పకుండా మందులను ఉపయోగిస్తే అదుపులో ఉంచుకోవచ్చని జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈటి రామ్మూర్తి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని అల్ హిలాల్ పాఠశాలలో ఉచిత మూర్ఛవ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 144 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రెండు నెలలకు అవసరమైన మందులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల్లో మూర్ఛ వ్యాధిపై ఎన్నో అపోహలు ఉన్నాయని వాటిని విడనా డాలన్నారు. ముఖ్యంగా ఉద్యోగానికి, సంసారానికి, పెళ్లికి పనికిరారని చెప్ప డం సమంజసం కాదన్నారు. అయితే ఎత్తైన ప్రదేశాలు, నీళ్లు, నిప్పు, యంత్రాల వద్దకు వెళ్లరాదన్నారు. వైద్యుల సూచన మేరకు మందులను ఉపయోగిస్తే వ్యాధిని అదుపులో ఉంచుకుని సాధారణ జీవితాన్ని అనుభవించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పి. రామకృష్ణ, అంజన రెడ్డి, జిఆర్ శ్రీనివాసులు, నాగరాజు గుప్తా, అతావుల్లా, నాగేంద్రాచారి, టికె లక్ష్మీపతి, రవీంద్రారెడ్డి, ఉగ్రప్ప, ప్రభాకర్, సుబ్రహ్మణ్య నాయక్, మంజునాథాచారి, విశ్వనాథాచారి తదితరులు పాల్గొన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677